నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

గురువారం 5 , అక్టోబర్ 2023 16 పేజీలు




# పనిచేసేవారికే పట్టం కట్టండి

- మునుగోడు ఉప ఎన్నికల హామీలు అమలు చేసిన సిఎం కెసిఆర్
- రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి జగదీశ్వర్‌రెడ్డి

16లో...

చండూరులో నూతన ఆర్డీవో కార్యాలయాన్ని ప్రారంభించిన మంత్రి



# కాంగ్రెస్ గ్యారంటీలపై సందేహం వద్దు



- అధికారంలోకి వస్తే అమలు చేస్తాం
- అధికార పార్టీ అసత్యపు ప్రచారం తిప్పికొట్టండి
- కొనసాగుతున్న కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం

వివరాలు 2 పేజీలో...

ప్రభాతవార్త సూర్యాపేట : కాంగ్రెస్ పార్టీకి 150 సంవత్సరాల సుదీర్ఘమైన చరిత్ర ఉంది. స్వాతంత్ర్య ఉద్యమంలో చురుకైన పాత్ర వహించి స్వాతంత్ర్యం సాధించేందుకు కృషి చేసింది. సుదీర్ఘకాలం దేశాన్ని పరిపాలించి అభివృద్ధి పథంలో నడిపించిన పార్టీ. నేటికీ దేశంలోని పలు రాష్ట్రాల్లో అధికారంలో ఉంది. ఆయా రాష్ట్రాల ప్రజల సంక్షేమానికి, అభివృద్ధికి పాటు పడుతున్న పార్టీ కాంగ్రెస్. నేటికీ కాంగ్రెస్ పార్టీ అంటే పడిచచ్చే వాళ్లు ఎంతో మంది ఉన్నారు. ఎన్ని అవాంతరాలు ఎదురైనా, నష్టం జరిగినా తెలంగాణ రాష్ట్రం ఇచ్చింది కూడా కాంగ్రెస్ పార్టీ. ఈ నేపథ్యంలో డిక్లరేషన్‌లో భాగంగా కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారంటీ కార్డులను అధికారంలోకి రాగానే అమలు చేస్తామంటున్నారు.

# జిల్లాలో 9,63,777 మంది ఓటర్లు

- అత్యధికంగా తుంగతుర్తి నియోజకవర్గంలో
- అత్యల్పంగా సూర్యాపేట నియోజకవర్గంలో
- ఓటర్ల తుది జాబితా విడుదల



సూర్యాపేట ప్రభాతవార్త : ఓటర్ల తుది జాబితాను బుధవారం విడుదల చేశారు. సూర్యాపేట జిల్లాలోని 4 నియోజకవర్గాలలో 9,63,777 మంది ఓటర్లుగా నమోదయ్యారు. అత్యధికంగా తుంగతుర్తి నియోజకవర్గంలో 2,48,556 మంది ఓటర్లు ఉన్నారు. అత్యల్పంగా సూర్యాపేట నియోజకవర్గంలో 2,35,221 మంది ఓటర్లు నమోదయ్యారు. రాష్ట్ర వ్యాప్తంగా ఓటర్ల తుది జాబితాను విడుదల చేశారు. 16పేజీలో...

# నేరేడుచర్ల మున్సిపల్ వైస్ చైర్మన్ చల్లా శ్రీలతారెడ్డి రాజీనామా



వివరాలు 16 పేజీలో...

# అభివృద్ధి చూసి ఓటు వేయండి

- గుడిపల్లి మండల అభివృద్ధి కోరకు అన్నివిధాలుగా సహకరిస్తా
- 1.56 కోట్లతో ప్రాథమిక ఆరోగ్యకేంద్రం,
- తహశీల్దార్ కార్యలయం ప్రారంభం
- విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్వర్‌రెడ్డి

16పేజీలో...



# కాంగ్రెస్ గ్యారంటీలపై సందేహం వద్దు

మొదటి పేజీ తరువాయి

కాంగ్రెస్ సీనియర్ అగ్రనేత ఎంపి సోనియాగాంధీ ఆరు గ్యారంటీ కార్డులను ప్రకటించి తెలంగాణలో అధికారంలోకి రాగానే ప్రజలకిచ్చిన హామీలన్ని అమలు చేస్తామని ప్రకటించిన నేపథ్యంలో కాంగ్రెస్ నాయకులు ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని పలు నియోజకవర్గాల్లో ప్రచారం ముమ్మరంగా సాగుతుంది. ఇంటింటికి వెళ్లి ప్రజలను కలిసి కాంగ్రెస్ గ్యారంటీలపై అవగాహన కల్పిస్తూ ఎన్నికల్లో ఓట్లు వేయాలని కోరుతున్నారు. రెండు రోజులుగా కోదాడ, హుజూర్‌నగర్ నియోజకవర్గాల్లో నల్లగొండ ఎంపి నల్లమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోదాడ మాజీ ఎమ్మెల్యే టిపిసిసి ఉపాధ్యక్షురాలు నల్లమాద పద్మావతిరెడ్డి ఇంటింటి ప్రచారం చేస్తున్నారు. వీరిరువురికి ఎన్నికల్లో పోటీ చేసేందుకు దాదాపు టికెట్లు ఖరారైనట్లే. అధికారికంగా పార్టీ అధిష్టానం ప్రకటించాల్సి వుంది. ఈ క్రమంలోనే వారు రెండు నియోజకవర్గాల్లో ప్రచారం ఉధృతం చేశారు. హుజూర్‌నగర్ నియోజకవర్గంలోని మేళ్లచెర్వు, చింతలపాలెం, తదితర మండలాల్లో ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఇంటింటికికాంగ్రెస్ గ్యారంటీ కార్డులను పంపిణీ చేయగా బుధవారం నల్లమాద పద్మావతిరెడ్డి చిలుకూరు మండలంలోని పలు గ్రామాల్లో ఇంటింటి ప్రచారం చేశారు. గ్రామాల్లో ర్యాలీ చేపట్టారు. కాంగ్రెస్‌పార్టీ త్యాగాలు దేశానికి చేసిన అభివృద్ధిని మర్చిపోవద్దని తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్‌ను జరగబోయే ఎన్నికల్లో ఆశీర్వదించాలని వారు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ గ్యారంటీలు తప్పనిసరిగా అమలవుతాయని ఎలాంటి సందేహాలు వద్దని స్పష్టం చేశారు. గ్యారంటీల విషయంలో అధికార పార్టీ మంత్రులు, ఎమ్మెల్యేలు చేస్తున్న అసత్యప్రచారాలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. అధికారంలోకి వస్తే అమలు చేస్తామా లేదా అనేది ప్రతి ఒక్కరికి అర్థమవుతుందన్నారు. అనవసరపు మాటలు మాట్లాడడడం అధికార పార్టీ నాయకులకు తగదన్నారు. కాంగ్రెస్ గ్యారంటీలకు ప్రజల నుంచి మంచి ఆదరణ లభించడంతో బిఆర్ఎస్, బిజెపి పార్టీల్లో వణుకు మొదలై ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. ప్రజలను ఏ పార్టీలు మభ్యపెడుతున్నాయో అంతా గమనిస్తున్నారని అదును చూసి గుణపాఠం చెప్పేందుకు తెలంగాణ ప్రజలు సిద్ధంగా ఉన్నారని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పేర్కొంటున్నారు. ప్రజల నుంచి వస్తున్న స్పందన చూస్తే రెండు నియోజకవర్గాల్లో కాంగ్రెస్ జెండా ఎగురడం ఖాయమన్నారు. 50 వేల మెజార్టీతో కాంగ్రెస్ అభ్యర్థులు గెలవబోతున్నారని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి జోస్యం చెప్పిన సంగతి తెలిసిందే. ఇదిలా ఉండగా సూర్యాపేట నియోజకవర్గంలో మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి, టిపిసిసి కార్యదర్శి పటేల్ రమేష్‌రెడ్డి, పార్టీ శ్రేణులు కాంగ్రెస్ గ్యారంటీలను ఇంటింటికి ప్రచారం చేస్తూ ప్రజలను చైతన్యపరుస్తున్నారు. సూర్యాపేట నుంచి వీరిరువురు టికెట్ కోసం తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. పార్టీ అధిష్టానం అభ్యర్థి ఖరారు అధికారికంగా ప్రకటించాల్సి వుంది. తుంగతుర్తి నియోజకవర్గంలో టికెట్ కోసం 23 మంది దరఖాస్తులు చేసుకున్నారు. పోటీ తీవ్రంగా ఉండడంతో



టికెట్ ఎవరిని వరిస్తుందో వేచి చూడాలి. ఈ క్రమంలోనే ఇంటింటి ప్రచారం తుంగతుర్తి నియోజకవర్గంలో అంతగా ముందుకు సాగడం లేదు. నకిరేకల్ నియోజకవర్గంలో కూడా కాంగ్రెస్‌నేతలు గ్యారంటీలను ఇంటింటికి ప్రచారం చేస్తున్నారు. భువనగిరి ఎంపి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి కూడా ప్రచారంలో దూసుకుపోతున్నారు. నల్లగొండ, భువనగిరి నియోజకవర్గాల్లో ఆయన ప్రచారం కొనసాగుతుంది. మునుగోడు, దేవరకొండ, నాగార్జునసాగర్, మిర్యాలగూడ తదితర నియోజకవర్గాల్లో కూడా ప్రచారం ఊపందుకుంది. టికెట్లు ఆశించే ఆశావాహులు, పార్టీశ్రేణులు గ్యారంటీలపై విస్తృృత ప్రచారం చేస్తూ పలు రాజకీయ పక్షాలు చేస్తున్న అసత్యప్రచారాలను ఖండిస్తున్నారు. కాగా కాంగ్రెస్ ఎన్నికల స్క్రీనింగ్ కమిటీ అభ్యర్థులకు టికెట్లు ఖరారుకు కసరత్తు చేసి కొలిక్కి తెస్తుంది. వడబోత కార్యక్రమం పూర్తయింది. రెండు మూడు రోజుల్లో అభ్యర్థులను ప్రకటించి ప్రచారం మరింత ముమ్మరం చేయనున్నారు. ఈ నెల 11న పార్టీ సెంట్రల్ ఎన్నికల కమిటీ మరోసారి సమావేశమై అభ్యర్థులను ప్రకటించ వచ్చని భావిస్తున్నారు. ఈలోపు కూడా ప్రకటించే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తుంది. టికెట్లు ఆశిస్తున్న ఆశావాహులు కొందరు సందిగ్ధంలో ఉన్నారు. కాంగ్రెస్ గ్యారంటీలను ఇంటింటి ప్రచారంలో కొంత వెనుకడుగు వేస్తున్నారు. టికెట్లు వస్తాయా రావా అనే సందేహంతో ఆశావాహులు డైలామాలో ఉన్నారు. రాష్ట్రంలోకేంద్ర ఎన్నికల కమిషన్ సభ్యులు పర్యటిస్తూ వరుస సమావేశాలు నిర్వహిస్తున్నారు. నేటితో సమావేశాలు ముగియనున్నాయి. అనంతరం నివేదికను కేంద్ర ఎన్నికల కమిషన్‌కు సమర్పించనున్నారు. ఆ తరువాత ఎన్నికల నోటిఫికేషన్‌జారీ అవుతుందని భావిస్తున్నారు. బుధవారం ఓటర్ల తుదిజాబితాలను విడుదల చేశారు. పోలింగ్ కేంద్రాల ఏర్పాటు ఓట్ల చెకింగ్ ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ల నిర్వహణ తదితర కార్యక్రమాలపై అధికారులు పూర్తి చేశారు. ఇక నోటిఫికేషన్ వెలువడడమే ఆలస్యం. అయిన వెంటనే రాజకీయ పక్షాలు ఎన్నికల ప్రచారం జోరు పెంచనున్నారు. అధికార పార్టీ మంత్రులు, ఎమ్మెల్యేలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలతో గ్రామాల్లో పర్యటిస్తుండగా కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్యారంటీ కార్డుల పంపిణీ పేరుతో ఇంటింటి ప్రచారంలో నిమగ్నమయ్యారు.

# బ్రిడ్జీల నిర్మాణంతో మారనున్న కట్టంగూర్ రూపురేఖలు



రూ.4కోట్లతో నిర్మించనున్న బ్రిడ్జీ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన

## అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తా : ఎమ్మెల్యే చిరుమర్తి

**కట్టంగూర్, అక్టోబర్ 4 ప్రభాతవార్త :** మండలకేంద్రంలోని ప్రజలు ఎన్నో ఏండ్లుగా ఎదురుచూస్తున్న పెద్దవాగుపై బ్రిడ్జీల నిర్మాణానికి ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య చొరవతో రూ.4కోట్లు మంజూరు కాగా బుధవారం నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య శంకుస్థాపన చేశారు. హైస్కూల్ రోడ్డు నుంచి నల్లగొండ రోడ్డు వరకు ఒక బ్రిడ్జిని నిర్మించనుండగా, సంతలో నుంచి అంబేద్కర్‌నగర్ వెళ్లే దారిలో మరో బ్రిడ్జిని నిర్మించనున్నారు. ఈ మేరకు ఎమ్మెల్యే చిరుమర్తి శంకుస్థాపన చేసి మాట్లాడుతూ కట్టంగూర్‌ను అన్నిరంగాల్లో అభివృద్ధి పర్చడమే లక్ష్యమని, ప్రజలు వర్షాలు వచ్చినప్పుడు అంబేద్కర్‌నగర్, రాంనగర్, అంబటివాగు ప్రజలు అవస్థలను చూసి చలించిపోయి ఈ బ్రిడ్జిల సాధించినట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల ప్రజలు ఎమ్మెల్యే చిరుమర్తిని అభినందించారు. ఈసందర్భంగా పట్టణంలో రూ.పదిలలక్షలతో నిర్మించనున్న సిసి రోడ్లకు శంకుస్థాపన చేశారు. అనంతరం దాదాపు 100 కుటుంబాలు వివిధ పార్టీలకు రాజీనామా చేసి బిఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిరుమర్తి పార్టీ కండువాను కప్పి ఆహ్వానించారు. ఈకార్యక్రమంలో ఎంపిపి జెల్లా ముత్తిలింగయ్య, జడ్పీటిసి తరాల బలరామ్, మండల పార్టీ అధ్యక్షులు ఊట్కూరి ఏడుకొండలు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పోగుల నర్సింహ, పిఎసిఎస్ చైర్మన్ నూక సైదులు, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు గుర్రం సైదులు, బిఆర్ఎస్ నాయకులు పెద్ది బాలనర్సింహగౌడ్, చౌగోని జనార్ధన్‌గౌడ్, అంతటి శ్రీను, నోముల వెంకటేశ్వర్లు, కానుగు లింగయ్య, జిల్లా యాదయ్య, రెడ్డిపల్లి మనోహర్ పాల్గొన్నారు.

# రోడ్ల దుస్థితిపై సర్వసభ్య సమావేశంలో ఆగ్రహం

-గొంతు కలిపిన అధికార పార్టీ ప్రతినిధులు

-ఔట్ సోర్సింగ్, కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేయాలంటూ ఏకగ్రీవ తీర్మానం

-విద్యుత్ బిల్లులు చెల్లించమంటూ సర్పంచుల నిర్ణయం

-పలు అంశాలపై వాడి వేడిగా చర్చ

-ఆర్టీసీ అంశాన్ని జనరల్ బాడీలో చేర్చాలని నిర్ణయం

-అంగన్వాడీ కేంద్రాలను సూపర్వైజర్లు తెరిస్తే నిర్భంధిస్తామని హెచ్చరిక

-చర్చలు తీర్మానాలన్నీ కలెక్టర్‌కు పంపిస్తానన్న ఎంపీడీఓ



**రాజాపేట ప్రభాతవార్త :** రాజాపేట మండల పరిషత్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో బుధవారం జరిగిన సర్వసభ్య సమావేశం పలు అంశాలపై వాడివేడిగా చర్చ జరగగా అధికార పార్టీ ప్రతినిధులు సైతం మద్దతు పలికారు. రోడ్ల దుస్థితి బ్రిడ్జిల నిర్మాణం, అంగన్వాడీ టీచర్ల హెల్పర్ల సమ్మె కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ ఉద్యోగుల రెగ్యులరైజేషన్, సర్పంచ్‌ల విద్యుత్ బిల్లులు కట్టబోమని, సదరన్ కోసం రిజిస్ట్రేషన్‌ల సంఖ్య పెంచడం, విషయాలపై సర్వసభ్య సమావేశం ఏకగ్రీవ తీర్మానం చేసింది. ముగింపు సందర్భంగా ఎంపీపీ గోపగాని బాలమని యాదగిరి గౌడ్ మాట్లాడుతూ.. తన అసహనాన్ని వ్యక్తం చేశారు. తీర్మానాలపై అధికారులు స్పందించడం లేదని దీంతో సమస్యలు పరిష్కారం కావడం లేదని, రోడ్ల పరిస్థితి బాగాలేదని ఈ విషయాలన్నీ ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లినట్లు చెప్పారు. ప్రజాస్వామ్య బద్ధంగా తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం ముఖ్యమంత్రి గతంలో ఇచ్చిన హామీ మేరకు సమ్మె చేస్తున్న అంగన్వాడీ టీచర్ల, హెల్పర్ల సమ్మెను విచ్చిన్నం చేసే రెచ్చగొట్టే విధానాలను సూపర్వైజర్లు చేయొద్దని, కేంద్రాల తాళాలు పగలగొట్టి సరుకులను పంపిణీ చేసేందుకు ప్రయత్నిస్తే వారిని నిర్బంధించనున్నట్లు రేణిగుంట సర్పంచి బూర్గు భాగ్యమ్మ నర్సిరెడ్డి, ఎంపీటీసీ బొద్దుల మౌనిక నగేష్, రాజాపేట ఎంపీటీసీ దాచేపల్లి రాజు, రఘునాథపురం ఎంపీటీసీ బుడిగే రేణుక పెంటయ్య గౌడ్‌లు తెలుపగా వారికి ఎంపీపీ గోపగాని బాలమని యాదగిరి గౌడ్ మద్దతు పలికారు. యాదగిరిగుట్ట - రాజాపేట రోడ్డు పొట్టిమర్రి, పారుపల్లి, బేగంపేట బ్రిడ్జిల నిర్మాణం ఇతర వాటిపై సమావేశంలోని సభ్యులందరూ తమ తమ బావిలో అసహనం వ్యక్తం చేశారు. ప్రతినెల సదరన్ క్యాంప్ కోసం మీసేవ ద్వారా చేస్తున్న దరఖాస్తుల సంఖ్యను పెంచాలని కూడా సమావేశం కోరింది. గ్రామపంచాయతీలకు వచ్చే విద్యుత్ బిల్లులు తలకు మించిన భారం అవుతున్నాయని చెల్లించబోమని సర్పంచులందరూ మూకుమ్మడిగా తెలిపారు. రఘునాథపురం మండలాన్ని ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు జారీ చేయాలని సమావేశం ఏకగ్రీవంగా తీర్మాణం చేసింది. రాజాపేట మండల కేంద్రంలోని రోడ్డు పరిస్థితి అధ్వానంగా ప్రమాదకరంగా ఉందని, మురికి కాల్వలు కూడా ఇబ్బందికరంగా ఉన్నాయని, ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ మోత్కుపల్లి జ్యోతి ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఈ విషయంపై వెంటనే స్పందించాలన్నారు. అంగన్వాడీల సమ్మె కారణంగా సెక్రెటరీలు ప్రజాప్రతినిధులు సహకరించాలని, మెటీరియల్ పంపిణీ చేయాలని, సంబంధిత సూపర్వైజర్లు కోరగా సమావేశ సభ్యులు ఆక్షేపన చేసి ఆగ్రహించారు. వ్యవసాయ అధికారిని మాధవి మాట్లాడుతూ.. గత సంవత్సరం కంటే ఈ ఏడాది 2500 ఎకరాలు సాగు విస్తీర్ణం తగ్గిందన్నారు. ఉద్యానవనాధికారి సైదులు మాట్లాడుతూ.. వివిధ రకాల పండ్ల తోటలకు ప్రభుత్వం చేయూత నిస్తుందని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వైద్యాధికారి డాక్టర్ సుప్రియ మాట్లాడుతూ.. ఫీవర్ సర్వే జరుగుతుందని, ప్రభుత్వ ఆసుపత్రిలో పలు రకాల టెస్టులను కూడా చేస్తున్నట్లు సద్వినియోగం చేసుకోవాలన్నారు. గతంలో కంటే ఓపీ సంఖ్య పెరిగిందని వివరించారు. ఈ విషయంపై సర్వసభ్య సమావేశ సభ్యులు డాక్టర్ సుప్రియ సిబ్బందిని అభినందిస్తూ ఆనందం వ్యక్తం చేశారు. విద్యుత్ శాఖ ఏఈ చంద్రశేఖర్ మాట్లాడుతూ.. దూది వెంకటాపురం వద్ద కొత్త సబ్ స్టేషన్ ఏర్పాటు కోసం ప్రతిపాదనలను పంపినట్లు చెప్పారు. ఉపాధి హామీ ఈసీ కరుణాకర్ మాట్లాడుతూ.. ఈనెల 6వ తేదీన క్రీడాకాట్లను ఎమ్మెల్యే గొంగిడి సునీత చేతుల మీదుగా పంపిణీ చేయనున్నట్లు, రూ.10కోట్ల పనులకు ప్రతిపాదనలను పంపినట్లు చెప్పారు. తోటలను నాశనం చేస్తూ ప్రజలను రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్న కోతుల బెడద నివారణకు అధికారులు చర్యలు చేపట్టాలని రేణిగుంట ఎంపీటీసీ బొద్దుల మౌనిక కోరారు. ఎంపీపీ గోపగాని బాలమణి యాదగిరి గౌడ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ మోత్కుపల్లి జ్యోతి ప్రవీణ్, ఎంపీడీఓ జ్ఞాన ప్రకాష్ రావు, సూపర్డెంట్ హరితాదేవి, పశువైద్యాధికారి చంద్రారెడ్డి, పంచాయతీ రాజ్ ఏఈ పూర్ణచందర్, భగీరథ ఏఈ సుమిత్, ఏపీఎం నర్సింలు, సర్పంచులు గుంటి మధుసూదన్ రెడ్డి, వస్పరి ధనలక్ష్మి, మేకల మమత, కరుణాకర్ రెడ్డి, గాడిపల్లి శ్రవణ్, ఎర్ర స్వరూప, మెండు వెంకట్ రెడ్డి, ఇంజ నరసయ్య, ధర్మేందర్ సింగ్, ఎంపీటీసీలు బుడిగే రేణుక, బొద్దుల మౌనిక, లేగల శ్రీలత, రాపోలు కవిత, దాచేపల్లి రాజు, మేక సోమిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు. అనంతరం మొదటిసారిగా సమావేశానికి వచ్చిన నూతనంగా నియమితులైన ఆలేరు మార్కెట్ కమీటీ చైర్మన్ మోత్కుపల్లి జ్యోతి ప్రవీణ్‌ను శాలువాతో సత్కరించి, అభినందించారు.



# బిఆర్ఎస్‌తో గ్రామాల అభివృద్ధి

## – పొనుగోడులో బతుకమ్మ చీరలను పంపిణి చేసిన సర్పంచు

*గరిడేపల్లి, అక్టోబర్ 4 ప్రభాతవార్త*

తెలంగాణలో బిఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన అనంతరం గ్రామాలన్నీ అభివృద్ధి చెందాయని పొనుగోడు గ్రామ సర్పంచు జోగు సరోజనిపిచ్చిరెడ్డి అన్నారు. ప్రతి ఏడాది రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా దసరా పండుగకు బతుకమ్మ చీరలు పంపిణి చేపడుతుందని దీనిలో భాగంగా బుధవారం పొనుగోడులో మహిళలకు బతుకమ్మ చీరలు, క్రీడాకారులకు క్రీడాసామాగ్రిని ఆమె అందచేసినట్లు తెలిపారు. శాసనసభ్యులు శానంపూడి సైదిరెడ్డి సహకారంతో పొనుగోడు గ్రామం ఎంతో అభివృద్ధి చెందిందని తెలిపారు. ఇంకా అభివృద్ధి పనులు చేపట్టాల్సి వుందని గ్రామస్తుల సహకారంతో వాటిని కూడా పూర్తిచేస్తామని తెలిపారు. దేశంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 18సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు కులమత బేధాలు లేకుండా బతుకమ్మ చీరలను పంపిణి చేసిన



ఘనత కెసిఆర్‌కే దక్కిందన్నారు. బతుకమ్మ, దసరా పండుగను ప్రజలందరు సంతోషంగా జరుపుకోవాలని కోరారు. కార్యక్రమంలో కార్యదర్శి సైదులు, గ్రామ ఉపసర్పంచు గంగ్ర సైదిరెడ్డి, వార్డు సభ్యులు సైదిరెడ్డి, పకీరా, నేలపట్ల రవి, జడ్‌పిఎచ్ఎస్ ప్రిన్స్‌పాల్ వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు క్రీడాకారులు, వార్డు సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కల్మల్‌చెర్వులో కరెంటుకోసం రైతుల ధర్నా

*గరిడేపల్లి, అక్టోబర్ 4 ప్రభాతవార్త*



మండలంలోని కల్మల్‌చెర్వు గ్రామంలోని విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద పంటలకు 24గంటలు కరెంటు సరఫరా చేయాలంటు బుధవారం రైతులు ధరా న్న చేశారు. పంటలకు కరెంటు బాగా అవసరం ఉన్న ప్రస్తుత సమయంలో కరెంటు కోతలు విధించడంతో పొలాలు ఎండి పోతున్నాయన్నారు. ప్రస్తుతం పొట్ట దశకు చేరుకున్న పొ లాలకు నీరందించేందుకు నానా తంటాలు పడుతున్నామని రైతులు తెలిపారు. కరెంటుపై ఉన్న నమ్మకంతో వేసిన పొలాలను కరెంటు సక్రమంగా రాకపోవడంతో పంటలు చేతికొస్తాయో లేదోనని ఆందోళన చెందాల్సివస్తుందన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి పంటల పరిస్థితిని గమనించి రైతాంగానికి 24గంటల కరెంట్‌ను నిరంతరాయంగా అందించాలని వారు డిమాండ్ చేశారు.

# నెట్ బాల్ క్రీడాకారులను అభినందించిన ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్

*నాగార్జునసాగర్, అక్టోబర్ 4, ప్రభాతవార్త:*

నాగార్జునసాగర్ నందికొండ మున్సిపాలిటీ సెయింట్ జోసెఫ్ పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి నెట్‌బాల్ క్రీడలో పథకాలు సాధించారు. పథకాలు సాధించిన క్రీడాకారులను బుధవారం స్థానిక ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్ అభినందనలు తెలిపారు. నెట్‌బాల్ అసోసియేషనన ఆఫ్ తెలంగాణ సెయింట్ జోసెఫ్ స్కూల్ ఆధ్వర్యంలో 6వ తెలంగాణరాష్ట్ర స్థాయి నెట్‌బాల్ జూనియర్స్ బాల బాలికలు నెట్‌బాల్ పోటీలకు స్థానిక సెయింట్ జోసెఫ్ స్కూల్ క్రీడాకారులు షీల్డ్‌లను అభినందించారు. ఈ కార్యక్రమంలో ట్రైకార్ చైర్మన్ రామచందర్ నాయక్, జెడ్పిటిసి అబ్బిడి కృష్ణరెడ్డి, నందికొండ మున్సిపల్‌చైర్మన్ కర్ణ అనూష శరత్‌రెడ్డి, రాష్ట్ర నాయకులు కర్ణ బ్రహ్మారెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ మంద రఘువీర్ (బిన్నీ) పాక్స్ చైర్మన్ గుంటుక వెంకట్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు రవినాయక్, ఏఐబిఎస్ నియోజకవర్గ అధ్యక్షులు కేతావత్ బిక్షనాయక్, మండల ఆర్ఎస్ఎస్ అధ్యక్షులు గజ్జల లింగారెడ్డి, మండల బిఆర్ఎస్ యూత్ నాయకులు మెండే సైదులు, మండల



నాయకుడు బోయ నరేందర్‌రెడ్డి, మండల ఆర్గనైజేషన్ సెక్రటరీ శ్రీకర్ నాయక్, మున్ని, త్రిపురారం పట్టణ అధ్యక్షులు జంగిలి శ్రీనివాస్, సుధాకర్, సెయింట్ జోసెఫ్ హై స్కూల్ ప్రిన్సిపాల్ అన్నమ్మ, బాల త్రిజా, హర్షవాసు, మహేష్, రాఖీ తదితరులు ఉన్నారు.

# తిప్పర్తిలో పత్తి సాగులో క్షేత్రస్థాయి ప్రదర్శన

*తిప్పర్తి, అక్టోబర్ 04, ప్రభాతవార్త:*



తిప్పర్తి మండలం తిప్పలమ్మగూడెం గ్రామంలో కృషి విజ్ఞాన కేంద్రం కంపసాగారు ఆధ్వర్యంలో అధిక సాంద్రత విధానంలో పత్తి సాగుపై క్షేత్రస్థాయి ప్రదర్శన నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా జాతీయ పత్తి పరిశోధన సంస్థ కోయంబత్తూర్ ప్రధాన శాస్త్రవేత్త డా. అమృత కృషి విజ్ఞానకేంద్రం శాస్త్రవేత్త డా. చంద్రశేఖర్, నూజివీడు కంపెనీ జిల్లా అధినేత సైదులు పాల్గొని అధిక సాంద్రత విధానంలో సాగు వల్ల కలిగేటటువంటి లాభాలను మరియు చీడ పీడల నివారణ గురించి రైతులకు తెలియజేయడం జరిగింది. అధిక సాంద్రత విధానంలో వలసల మధ్య మరియు మొక్కల మధ్య దూరాన్ని తగ్గించి విత్తడం వలన ప్రత్యేకించి తేలికపాటి ఎర్రనేలల్లో మంచి దిగుబడులు సాధించవచ్చు అని రైతులకి తెలియజేయడం జరిగింది. ఈకార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

# గ్రామీణుల చెంతకు వైద్యసేవలు : ఎమ్మెల్యే చిరుమర్తి

## రూ.20లక్షలతో హెల్త్‌సబ్‌సెంటర్ నిర్మాణానికి శంకుస్థాపన

*కట్టంగూర్, అక్టోబర్ 4 ప్రభాతవార్త*

తెలంగాణలో సిఎం కెసిఆర్ అధికారంలోకి వచ్చాక గ్రామీణ ప్రజలకు వైద్య సేవలు మరింత అందుబాటులోకి వచ్చాయని నకిరేకల్ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్యలు పేర్కొన్నారు. బుధవారం మండలంలోని పామన్‌గుండ్లలో రూ.20లక్షల వ్యయంతో నిర్మించనున్న హెల్త్ సబ్‌సెంటర్ నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే చిరుమర్తి మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్‌గారి ఆధ్వర్యంలో వైద్యారోగ్య శాఖ మంత్రి హరీష్‌రావు నేతృత్వంలో వైద్య సేవలు గ్రామీణ ప్రజలకు మరింత మెరుగ్గా అందుబాటులోకి వచ్చాయన్నారు. దేశంలోనే ఉత్తమ వైద్యసేవలు అందిస్తున్న 3వ రాష్ట్రంగా మన తెలంగాణను నీతి ఆయోగే గుర్తించడం మనందరికీ గర్వకారణని పేర్కొన్నారు. 2018లో ప్రారంభమైన కంటి వెలుగు పథకం ద్వారా 1 కోటి 54 లక్షల మందికి పరీక్షలు నిర్వహించి, 40లక్షలకు పైగా కళ్ళద్దాలను పంపిణీ చేసి కేసిఆర్ ప్రభుత్వం రికార్డు సృష్టించిందని, రాష్ట్రం ఏర్పడిన తరువాత జిల్లాకో మెడికల్ కాలేజి ఏర్పాటు చేసిన ఘనత కేసీఆర్‌దేనని స్పష్టం చేశారు. అదేవిధంగా కట్టంగూర్ మండలకేంద్రంలో రూ.1.56కోట్లతో నిర్మించనున్న ప్రాథమిక వైద్య ఆరోగ్యకేంద్ర భవన నిర్మాణ పనులు పూర్తి కావచ్చాయని, త్వరలో సేవలు ప్రజలకు అందుతాయని ఎమ్మెల్యే చిరుమర్తి వెల్లడించారు. ప్రజలు మరోమారు బిఆర్ఎస్‌కు అవకాశం కల్పించాలని విజ్ఞప్తి



చేశారు. పామన్‌గుండ్ల సర్పంచి వడ్డె సైదిరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈకార్యక్రమంలో ఎంపిపి జెల్లా ముత్తిలింగయ్య, జడ్పీటిసి తరాల బలరామ్, మండలపార్టీ అధ్యక్ష,కార్యదర్శులు ఊట్కూరి ఏడుకొండలు, వడ్డె సైదిరెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ నూక సైదులు,ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షులు పాలడుగు హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# పిట్టలగూడెం సర్పంచ్‌పై విచారణ

*గుర్రంపోడ్, అక్టోబర్ 4, ప్రభాతవార్త:*



గుర్రంపోడ్ మండలంలోని పిట్టలగూడెం గ్రామపంచాయతీ సర్పంచ్ అభియోగంపై జిల్లా కలెక్టర్ ఆదేశాల అనుసారం బుధవారం నాగార్జునసాగర్ నియోజకవర్గ క్వాలిటీ అధికారి రవికుమార్ ఆధ్వర్యంలో విచారణ చేపట్టడం జరిగింది. ఈసందర్భంగా గ్రామస్తుడు ఉప్పర్ కిరణ్ మాట్లాడుతూ గ్రామ సర్పంచి పూల రామచంద్రం ఎలాంటి పనులు చేయకుండా ఎంబి రికార్డు చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా విచారణ అధికారులు గ్రామ పంచాయతీ కార్యదర్శిని వివరణ అడగగా గ్రామపంచాయతీ సెక్రటరీ నక్క స్వామి మాట్లాడుతూ ఎంబి ఇల్లు రికార్డు చేసేటప్పుడు రికార్డును తప్పుగా నమోదు చేయడం జరిగిందని వారు విచారణ అధికారులు తెలిపారు. అధికారులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

*కట్టంగూర్, అక్టోబర్ 4 ప్రభాతవార్త*

కట్టంగూర్ మండల కేంద్రంలోని స్థానిక యంఆర్‌వో ఆఫీస్ దగ్గర మధ్యాహ్నం భోజన కార్మికులు 7వ రోజు నిరవధిక సమ్మెలో భాగంగా సీఐటీయూ మండల నాయకులు గుడుగుంట్ల రామక్రిష్ణ హాజరై మాట్లాడుతూ అసెంబ్లీలో ప్రకటించిన కాలం నుంచి రూ.2వేలు చెల్లించాలని డిమాండ్ చేశారు. కొత్త మెనూ, గుడ్డుకు బడ్జెట్ను పెంచాలన్నారు. మధ్యాహ్న భోజన కార్మికులకు ప్రమాద బీమా, పీఎఫ్,ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించాలనీ,గుర్తింపు కార్డులివ్వాలనీ, కాటన్ బట్టలివ్వాలనీ, వంట షెడ్లు, పాత్రలు,ఇతర మౌలిక వసతులు కల్పించాలనీ,అక్రమ తొలగింపులు అరికట్టాలనీ,రాజకీయ వేధింపుల్లేకుండా చూడాలని కోరారు. కార్యక్రమంలో మమధ్యాహ్న భోజన కార్మికుల మండల అధ్యక్షులు కంకణాల శోభ,ఉపాధ్యక్షులు మాదగోని నాగమ్మ, కార్యదర్శి మాదగోని యాదమ్మ, పుట్ట ప్రమీల, కొప్పు మంగమ్మ, మాతంగి లక్ష్మి, చిత్రం కళమ్మ, గద్ద పాటి లక్ష్మమ్మ, ఇంద్రకాంటి లక్ష్మి, నాగులపాటి పార్వతమ్మ, మాదగోని విజ్జమ్మ తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ అభివృద్ధే కెసిఆర్ లక్ష్యం : మంత్రి జగదీష్‌రెడ్డి

## రెండు వరసల రహదారికి మంత్రి శంకుస్థాపన



*నాంపల్లి ,4అక్టోబర్,ప్రభాతవార్త:*

తెలంగాణ అభివృద్ధే కెసిఆర్ లక్ష్యం అని తెలంగాణ రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. నాంపల్లిలో డబల్ రోడ్డు నిర్మాణ పనులకు బుధవారం మంత్రి శంకుస్థాపన చేశారు. అనంతరం మాట్లాడుతూ వెనుకబడిన ప్రాంతాలను అభివృద్ధి చేయడానికి ముఖ్యమంత్రి నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. చండూరు మండలంలోని బంగారి గడ్డనుండి నాంపల్లి మండలంలోని రాజ్యతండా వరకు డబుల్ రోడ్డు నిర్మాణానికి ప్రభుత్వం 56కోట్ల ం ా ా య ం ల ం మంజూరు చేసిందని, త్వరలో పనులు ప్రారంభం అవుతాయని అన్నారు. నిరుపేదల కోసం ముఖ్యమంత్రి కెసిఆర్ పలు సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని అన్నారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్, ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, జెడ్‌పి చైర్మన్ బండ నరేందర్‌రెడ్డి, కల్లుగీత సహకార కార్పోరేషన్ చైర్మన్ పల్లె రవికుమార్, ఆర్‌అండ్‌బి ఎస్సీ నరసింహ, ఏఈ మహమ్మూద్, ఎంపిపిలు నాంపల్లిమర్రిగూడ, మునుగోడు ఏడుదొడ్ల శ్వేతరవీందర్‌రెడ్డి, మెండుమోహన్‌రెడ్డి, కర్నాటి స్వామి, పలు గ్రామాల సర్పంచులు, ఎంపి టిసిలు, కార్యకర్తలు , తదితరులు పాల్గొన్నారు.

**మంత్రికి వినతుల వెల్లువ:**

నాంపల్లి పాత తాలుకా కేంద్రంను రెవెన్యూ డివిజన్‌గా చేయాలని డిమాండ్ చేస్తూ గత 21రోజులుగా అఖిల పక్షాలు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో రిలే దీక్షలు చేస్తున్నారు. శంకుస్థాపన కార్యక్రమానికి నాంపల్లికి విచ్చేసిన మంత్రికి నాంపల్లిని రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయాలని వారు వినతి పత్రం అందజేశారు. అదేవిదంగా మండలంలో డిగ్రీ కళాశాల ,బస్టాండ్, 100పడకల ఆసుపత్రి ఏర్పాటు చేయాలని మండల ప్రజలు మంత్రికి వినతి పత్రం అందజేశారు. గ్రామీణ ప్రాంతాలలో పలు సేవలు అందిస్తున్న తమకు కనీస వేతనం అమలు చేయాలని మండల కేంద్రంలో గత 10రోజులుగా సమ్మె చేస్తున్న ఆశావర్కర్లు నాంపల్లికి విచ్చేసిన మంత్రికి వారు తమ సమస్యలు పరిష్కరించాలని వినతి పత్రం అందించారు.

# క్రీడా పరికరాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

*నడిగూడెం, అక్టోబర్ 4 ప్రభాతవార్త*



స్థానిక మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో బుధవారం కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ క్రీడాపరికరాలను పంపిణీ చేశారు. అదే విధంగా మహిళలకు బతుకమ్మ చీరెలను అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం క్రీడలకు అధిక ప్రాధాన్యత కల్పిస్తుందన్నారు. ఈ గ్రామాల్లో క్రీడా ప్రాంగణాలను ఏర్పాటు చేసి క్రీడాకారుల్లో నైపుణ్యాలను పెంచేందుకు కృషి చేస్తుందన్నారు. క్రీడా ప్రాంగాణాలను, పరికరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రతి సంవత్సరం ప్రభుత్వం బతుకమ్మ చీరలను పంపిణీ చేస్తుందన్నారు. తెలంగాణ ప్రభుత్వం పండుగలకు అధిక ప్రాధాన్యతనిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి యాతాకుల జ్యోతి మధుబాబు, సర్పంచ్ బెక్కం నాగలక్ష్మిమల్లేష్‌యాదవ్, స్పెషల్ ఆఫీసర్ సతీష్, ఎంపిడిఒ ఎర్రయ్య, ఎంపిఒ లింగారెడ్డి, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, పంచాయతీకార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# ఆశా వర్కర్ల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలి

*మునగాల, అక్టోబర్ 4, ప్రభాతవార్త:*



మన తెలంగాణ మునగాల ఆశా వర్కర్ల న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మండల కేంద్రంలో చేపట్టిన నిరవదిక సమ్మె 10 రోజుకు చేరింది సమ్మెలో బాగంగా బుధవారం ఆశ వర్కర్లు గ్రామంలో బిక్షాటన కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలో ఉన్న దుకాణాల వద్దకు వెల్లి బిక్షాటన చేసి నిరసన వ్యక్తం తెలియపరిచారు. తమ డిమాండ్లను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్ల యూనియన్ మండల నాయకులు యస్. వాణిపై లక్ష్మి, అనిత, మార్తమ్మ, నాగలక్ష్మి, లక్ష్మి, గోవిందమ్మ, లక్ష్మి, ప్రమీల, సైదమమ్మ, సునీత తదితరులు పాల్గొన్నారు.

# నేడు మండలంలో ఎమ్మెల్యే చిరుమర్తి పర్యటన

*చిట్యాలరూరల్, అక్టోబర్ 4, ప్రభాతవార్త*

చిట్యాల మండలంలోని వనిపాకల, తాళ్లవెల్లంల, చిన్నకాపర్తి, పేరేపల్లి, గుండ్రాంపల్లి గ్రామాలలో గురువారం నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పర్యటించనున్నట్లు ఎంపీపీ కొలను సునీతవెంకటేశం గౌడ్, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఆవుల అయిలయ్య యాదవ్ వేర్వేరు ప్రకటనలో తెలిపారు. ఉదయం 8గంటలకు వనిపాకల, 10:30 గంటలకు తాళ్లవెల్లంల, 11గంటలకు చిన్నకాపర్తి, 12 గంటలకు పేరేపల్లి, 12:30 గంటలకు గుండ్రాంపల్లి గ్రామాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేస్తారని, బతుకమ్మ చీరలు పంపిణీ చేస్తారని పేర్కొన్నారు. మండలంలోని ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

**గుండ్రాంపల్లిలో...**మండలంలోని గుండ్రాంపల్లిలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు గురువారం నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య శంకుస్థాపనలు చేయనున్నట్లు ఆగ్రామ సర్పంచి రత్నం పుష్పమ్మనర్సింహా ఒక ప్రకటనలో తెలిపారు. ఆరోగ్య ఉపకేంద్రం భవనం, ట్రాక్టర్స్ ఓనర్స్ అండ్ డ్రైవర్స్ అసోసియేషన్ భవనం, పాల ఉత్పత్తిదారుల పరస్పర సహాయక సహకార యూనియన్ మదర్ డెయిరీ ప్రహరీగోడ నిర్మాణం పనులు, పలు సీసీ రోడ్ల పనులకు శంకుస్థాపనలు, ముదిరాజ్ సంఘం భవనం ప్రారంభోత్సవం, బతుకమ్మ చీరలను పంపిణీ చేస్తారని ఆమె వెల్లడించారు.

# అంగన్‌వాడి టీచర్ల అరెస్టు

*నడిగూడెం, అక్టోబర్ 4 ప్రభాతవార్త*



సమస్యల పరిష్కారంలో భాగంగా అంగన్‌వాడి టీచర్లు ధర్నాలో పాలొనేందుకు హైద్రాబాద్ వెళ్లే క్రమంలో ముందస్తుగా బుధవారం నడిగూడెం పోలీసులు అరెస్టు చేశారు. గత కొద్ది రోజులుగా అంగన్‌వాడి టీచర్లు సమస్యల పరిష్కారానికై నిరవధిక సమ్మె చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో హైద్రాబాద్ ధర్నాలో పాల్గొనేందుకు వెళ్తుండగా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు అరెస్టు చేసి వ్యక్తిగత పూచికత్తుపై విడుదల చేశారు. ప్రజాస్వామ్య పద్దతిలో ఆందోళన చేస్తున్న అంగన్‌వాడి టీచర్లను అరెస్టు చేయడం అప్రజాస్వామికమని బిఎస్‌పి రాష్ట్ర కమిటీ సభ్యుడు కొండ బీమయ్యగైఔడ్, రవికుమార్, మండల కాంగ్రెస్ పార్టీ ప్రధానకార్యదర్శి ఏపూరి సుదీర్, సిపిఎం మండల కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ అన్నారు. అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరన్నారు. ప్రభుత్వం వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలన్నారు.

# బతుకమ్మ చీరల పంపిణీ

*యాదగిరిగుట్ట ప్రభాతవార్త:*



మండలంలోని మల్లాపురం గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ కర్రె వెంకటయ్య ముఖ్యఅతిధిగా విచ్చేసి చీరల పంపిణీ కార్యక్రమం నిర్వమించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ప్రతి పేద మహిళలకు కేసీఆర్ రాష్ట్ర వ్యాప్తంగా బతుకమ్మ పండుగ చీరలు పంపిణీ నిర్వహించడం ప్రతి పేద మహిళలకు సంతోషకరంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పల్లెపాటి మాధవులు, పంచాయతీ కార్యదర్శి ఉపేష్, వార్డు సభ్యులు జిన్న బాలరాజు, కృష్ణస్వామి, కో ఆప్షన్ సభ్యులు కర్రె మల్లేష్, దాసరి మమత, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు కర్రె సత్తయ్య, గ్రామ పెద్దలు కర్రె బీరు మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# మల్లారంలో రూ.3కోట్లతో బిటి రోడ్డు

*కట్టంగూర్, అక్టోబర్ 5 ప్రభాతవార్త*



మండలంలోని మల్లారం గ్రామంలో రూ.3 కోట్లతో చేపట్టనున్న బీటీ రోడ్ నిర్మాణ పనులకు బుధవారం నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య శంకుస్థాపన చేశారు. అనంతరం బొల్లేపల్లి గ్రామంలో రూ.10 లక్షలతో చేపట్టనున్న పలు సీసీ రోడ్ నిర్మాణ పనులకు శంకుస్థాన చేసి, కంతమహేశ్వర స్వామి దేవాలయంలో రూ.5 లక్షలతో పలు అభివృద్ధి పనులకు కొబ్బరికాయ కొట్టారు. అదేవిధంగా నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై దాదాపు 50 కుటుంబాలు వివిధ పార్టీల రాజీనామా చేసి ఎమ్మెల్యే చిరుమర్తి సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరారు. వారికి ఎమ్మెల్యే చిరుమర్తి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి జెల్లా ముత్తిలింగయ్య, జడ్పీటిసి తరాల బలరామ్, జడ్పీటీసీ తరాల బలరాం, మండల పార్టీ అధ్యక్షుడు ఉట్కూరి ఏడుకొండలు, పిఏసిస్ చైర్మన్ నూక సైదులు, మార్కెట్ వైస్ చైర్మన్ పోగుల నర్సింహా, సర్పంచ్ దాసరి సంజయ్, బొల్లేపల్లి గ్రామా శాఖ అధ్యక్షుడు నాతి ప్రవీణ్, మాజీ ఎంపీటీసీ ఉట్కూరి శంకర్, ఎర్ర ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# చెక్కుల పంపిణీ

*నడిగూడెం, అక్టోబర్ 4 ప్రభాతవార్త*



మండలంలోని కాగితారామచంద్రాపురం ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘంలో రైతులకు బుధవారం సింగిల్‌విండో చైర్మన్ బోసుల రాజేష్ చెక్కులను పంపిణీ చేశారు. కోళ్లఫారం ఏర్పాటులో భాగంగా రూ.10 లక్షల రుణం మంజూరు కాగా వీరయ్య అనే రైతుకు అందచేశారు. 359 మంది సభ్యులకు రుణమాఫీ కింద పైకాన్ని రైతుల ఖాతాల్లో జమ చేసినట్లు ఆయన పేర్కొన్నారు. నూతన సభ్యులకు 15 లక్షల 11 వేల రూపాయలు అందచేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఇఒ శ్రీనివాసరావు, సిబ్బంది పాల్గొన్నారు.

# పేదల సొంతింటి కలను నిజం చేసిన చరిత్ర బిఆర్ఎస్ ప్రభుత్వానిది

**వచ్చే ఎన్నికలలో 12స్థానాలను మళ్లీ బిఆర్ఎస్ గెల్చుకుంటుంది.**

*దేవరకొండ ప్రభాతవార్త:*

దేవరకొండలో 544 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను లబ్ధిదారులకు అందజేసి, అనంతరం ఇండోర్ స్టేడియాన్ని స్థానిక ఎమ్మెల్యే రామావత్ రవీంద్ర కుమార్‌తో కలిసి విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్ రెడ్డి, ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్ ప్రారంభించారు. పేదల సొంత ఇంటి కలను నిజం చేసిన ఘన చరిత్ర బిఆర్ఎస్ ప్రభుత్వానిదని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్ రెడ్డి, ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్, ఎమ్మెల్యే రామావత్ రవీంద్ర కుమార్ అన్నారు. బుధవారం దేవరకొండ పట్టణంలో 544 డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీని ప్రారంభించి లబ్ధిదారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. ముఖ్యమంత్రి కెసిఆర్ ఆలోచనల నుంచి పురడు పోసుకుందే డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణ కార్యక్రమం అన్నారు. అన్ని సౌకర్యాలతో కూడిన డబుల్ రూమ్ ఇండ్లను నిర్మించి పేదలకు ఉచితంగా అందిస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ అని స్పష్టం చేశారు. దేశంలో ఏ రాష్ట్రంలో కూడా చేపట్టని విధంగా అనేక సంక్షేమ పథకాలు ప్రేవేశపెట్టి అమలు చేసిన ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ అని స్పష్టం చేశారు. దేశంలో ఏ రాష్ట్రంలో కూడా చేపట్టని విధంగా అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేసిన ఘనత బిఇర్ఎస్ ప్రభుత్వానిది అన్నారు. సబ్బండ వర్గాల సంక్షేమ లక్ష్యంగా ముఖ్యమంత్రి కేసిఆర్ సుపరి పాలన అందిస్తూ. బిడ్డ పుట్టినప్పట్టినుంచి పెళ్లి చేసే వరకు ప్రతి బిడ్డను సంరక్షిస్తున్న ఏకైక ప్రభుత్వం బిఆర్ఎస్ అన్నారు. తెలంగాణ రాష్ట్రం కెసిఆర్ నాయకత్వంలోనే అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. కాంగ్రెస్, బిజెపి పార్టీలు 60 ఏళ్ళు దేశాన్ని పాలించి సర్వ నాశనం చేశాయని మండిపడ్డారు. దేవరకొండ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ గెలుపు ఎప్పుడో ఖాయం అయిందని,



నల్లగొండలో ఇంచు భుమి కాళీ లేకుండా సస్యశ్యామలం చేయడం జరిగిందన్నారు. వచ్చే ఎన్నికలలో 12 స్థానాలను మళ్లీ బిఆర్ఎస్ గెలుచుకుంటుందనీ ధీమా వ్యక్తం చేశారు. అనంతరం తాటీ కోల్ రోడ్డు పెంచికల్ పహాడ్ వద్ద రూ.265 కోట్ల వ్యయంతో నిర్మించిన ఇండోర్ స్టేడియంను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మాధవరం సునీత జనార్ధన్ రావు, జడ్పిటిసి మార్పాకుల అరుణ సురేష్ గౌడ్, వైస్ చైర్మన్ రహత్ అలీ, వైస్ ఎంపీపీ చింతపల్లి సుభాష్, పిఎసిఎస్ చైర్మన్ పల్లా ప్రవీణ్ రెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు టివిఎన్ రెడ్డి, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు హనుమంతు వెంకటేష్ గౌడ్, స్థానిక సర్పంచ్ మునుకుంట్ల విద్యావతి వెంకటరెడ్డి, కౌన్సిలర్లు వీరమని అంజి గౌడ్, పొన్నబొయిన భూదేవి సైదులు, మహమ్మద్ రైస్, మూడవత్ జయప్రకాష్ నారాయణ, రాజియా సుల్తానా, వేములు రాజు, చిత్రం ప్రదీప్, ఇలియాన్, బొడ్డుపల్లి కృష్ణ, పొట్ట మధు, అధికారులు, వివిధ మండలాల ప్రజాప్రతినిధులు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# చలో హైదరాబాద్‌కు తరలిన అంగన్వాడీలు

*దేవరకొండ ప్రభాతవార్త:*



అంగన్వాడీలు సమస్యలు పరిష్కరించాలని 24 రోజులుగా చేస్తున్న సమ్మెలో భాగంగా ప్రభుత్వం స్పందించనందుకు నిరసనగా బుధవారం చలో హైదరాబాద్ పిలుపు ఇవ్వడం జరిగింది. దేవరకొండ నుంచి వందలాది మంది టీచర్లు ఆయాలు హైదరాబాద్ ధర్నాకు తరలి వెళ్లడం జరిగింద 24రోజులుగా చేస్తున్న సమ్మె ఫలితంగా రాష్ట్ర మంత్రులు హరీష్‌రావు సత్యవతి రాథోడ్ జాయింట్ యాక్షన్ కమిటీతో బుధవారం చర్చలు జరిపి కొన్ని పరష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగిందని ఎఐటీయూసి రాష్ట్ర కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ జిల్లా నాయకులు తిప్పర్తి మమత, శాంతబాయి అరుణ, నాగమణి స్వప్న, ప్రభావతి, జయలక్ష్మి, లావణ్య, పద్మ గోవిందమ్మ, రెడ్డి బాయి, మంగ, సువార్త, విజయలక్ష్మి, కవిత పద్మ, సుజాత, జ్యోతి, అనిత, నిర్మల, చిట్టి తదితరులు పాల్గొన్నారు.

# ఆయిల్ ఫామ్ సాగుపై రైతు వేదికల్లో అవగాహన సదస్సు

*సూర్యపేట రూరల్ ప్రభాతవార్త:*

ఆయిల్ ఫామ్ సాగుపై రైతు వేదికల్లో వారం రోజులపాటు అవగాహన సదస్సులు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు ఒక ప్రకటన తెలిపారు. జిల్లాలోని 82 రైతు వేదికల్లో షెడ్యూల్ ప్రకారం అవగాహన సదస్సులు నిర్వహిస్తామని కలెక్టర్ పేర్కొన్నారు. ఈనెల 5-10-2023 నుండి 11-10-2023 వారం రోజులును ఆయిల్ ఫామ్ వారాలుగా ప్రకటించి స్పెషల్ డ్రైవ్ నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ఆయిల్ ఫామ్ సాగు లక్ష్యం 2023-2024గాను 10,500 ఎకరాలని ఇప్పటివరకు 1,410 ఎకరాల్లో ప్లాంటేషన్ పూర్తయిందని మిగిలిన 9100 ఎకరాలను సాగు చేసే విధంగా ప్రతి ఏఈఓ కృషి చేయాలన్నారు. స్థిరమైన, నమ్మకమైన ప్రతినెల ఆదాయము ఇచ్చేది ఆయిల్ ఫామ్ మాత్రమే అని రైతులకు వివరించాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఆయిల్ ఫామ్‌లో అంతర పంటలుగా పాడిపశువులు, గొర్రెలు, మేకల పెంపకం, నాటు కోళ్ల పెంపకం, ద్వారా అధిక అదనపు ఆదాయం లభిస్తుందని రైతులందరికీ తెలపాలని కలెక్టర్ అన్నారు. ప్రభుత్వం అందించే రాయితీలను రైతులందరూ సద్వినియోగం చేసుకొనేలా అవగాహన కల్పించాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఒక ఎకరం సాగుకు మొక్కలపై, బింధు సేద్యంపై, అంతర్పంటల సాగు కొరకు ఎరువుల యాజమాన్యం కొరకు రూ.50వేలు రాయితీ కల్పించబడిందని ఇట్టి అవకాశాన్ని రైతుల సద్వినియోగ పరుచుకునేలా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని కలెక్టర్ పేర్కొన్నారు.

ఒక ఎకరంలో 57 మొక్కలు 9మీటర్లు దూరంలో నాటుకోవాలి. ఒక్కోక్క మొక్క విలువ రూ.200 కానీ రైతు వాటాగా కేవలం రూ.20 చెల్లిస్తే సరిపోతుంది..ఒక ఎకరానికి రూ.1140 చెల్లించాలి. ఒక ఎకరానికి పురుగు మందుల కొనుగోలుకు, ఎరువుల కొనుగోలుకు, అంతర పంటలు సాగు చేసినందుకుగాను మొదటి నాలుగు సంవత్సరాల వరకు, ప్రతి సంవత్సరం ఎకరానికి 4200 చొప్పున రైతుల బ్యాంకు ఖాతాలో జమ చేయబడుతుంది. బిందు సేద్యం పై ఎస్సీ రైతులకు 100శాతం రాయితీ, సన్న కారు చిన్న కారు మరియు బీసీ రైతులకు 90 శాతం రాయితీ, ఇతర రైతులకు 80శాతం రాయితీ కలదు..ఒక రైతు కుటుంబానికి 12.50 ఎకరాల వరకు బిందు సేద్యంపై రాయితీ కలదు.

# బీఆర్ఎస్ ప్రభంజనం స్పష్టించడం ఖాయం

*చింతపల్లి ప్రభాతవార్త:*



వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ ప్రభంజనం సృష్టించిన మరోసారి కేసిఆర్ సీఎం కావడం ఖాయమని విద్యుత్తు శాఖ మంత్రి గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డి అన్నారు. బుధవారం దేవరకొండ నియోజకవర్గంలో డబుల్ బెడ్ రూమ్‌ల పంపిణీకి విచ్చేస్తూ మార్గ మధ్యలో చింతపల్లి మండల మాల్ గోడకొండ్ల గ్రామ పరిధిలో సాగర్ హైవే టీ టైంలో హోటల్‌ను మంత్రి జగదీశ్వర్ రెడ్డి ప్రారంభించారు. అదేవిధంగా మండల కేంద్రంలోని సాయి సన్నిధి దేవాలయ ట్రస్ట్ చైర్మన్ మంచికంటి ధనుంజయ గుప్త ఇంట్లో ఏర్పాటు చేసిన అల్పాఆహారాన్ని హాజరై వెళ్లారు. వారి వెంట దేవరకొండ శాసనసభ్యులు రవీంద్ర కుమార్, రాష్ట్ర నాయకులు కంకణాల వెంకటరెడ్డ, సర్పంచులు, ఎంపీటీసీలు బిఆర్ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# 15కు చేరుకున్న మధ్యాహ్న భోజన కార్మికుల సమ్మె

*చింతపల్లి ప్రభాతవార్త:*

చింతపల్లి మండల కేంద్రంలో నిర్వహిస్తున్న మధ్యాహ్న భోజన పథక కార్మికుల సమ్మె బుధవారం నాటికి 15వ రోజు చేరింది...సమ్మె మద్దతు తెలుపుతూ సమ్మెను ఉద్దేశించి ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి నూనె వెంకటేశ్వర్లు మాట్లాడుతూ..గత 23 సంవత్సరాల నుండి మధ్యాహ్న భోజన పథకం కార్మికులు పాఠశాలల్లో సేవలు చేస్తా ఉంటే ప్రభుత్వం వారి సమస్యలు పరిష్కరించకుండా వెట్టి చాకిరి జీవిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. నాడు ఒక 1.25 రూపాయి పైసలు ఒక పిల్లవాడికి వస్తున్న రోజులలో మొక్కవోని ధైర్యంతో కార్మికులు సేవలు చేస్తే నేటికీ కూడా వస్తున్న రోజులలో మొక్కవోని ధైర్యంతో కార్మికులు సేవలు చేస్తే ఉంటే ప్రభుత్వం జేఏసి ని పిలిచి వీరి న్యాయపరమైన డిమాండ్లను పరిష్కరించాలని, పరిష్కరించి ఎడల చలో హైదరాబాద్ కార్యక్రమం నిర్వహిస్తామని హెచ్చరించారు. వారికి ఉద్యోగ భద్రత కల్పిస్తూ, కనీస వేతనం కేరళ ప్రభుత్వం ఇస్తున్నటువంటి రూ.18వేల ఇవ్వాలని, వారిపై




ప్రభుత్వం నిర్లక్ష్యం వైఖరిని వీడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ డివిజన్ నాయకులు శ్రీకాంత్, ఆ సంఘం నాయకులు సిద్ధి సైదమ్మ, బాధపెల్లి వెంకటయ్య, మామిడి సాలమ్మ, ఎర్రమళ్ల వెంకటమ్మ, కాటమోని పద్మ, కురుమేటి లక్ష్మమ్మ, పులి కంటి యాదమ్మ, పుష్ప, భారతమ్మ, కళమ్మ, పూజా లక్ష్మమ్మలు పాల్గొన్నారు.

# ప్రారంభమైన బతుకమ్మ చీరల పంపిణీ

*సూర్యాపేట రూరల్ ప్రభాతవార్త:*



సూర్యాపేట పట్టణంలోని స్థానిక తొమ్మిదో వార్డులో బుధవారం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ఆడపడుచులకు బతుకమ్మ పండుగ కానుకగా అందించిన చీరలను తొమ్మిదివ వార్డులో చీరలను మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ కమిషనర్ రామంజుల రెడ్డి, మెప్మా పీడీ రమేష్ నాయక్, వార్డ్ ఆపీసర్ టీపి ప్రసాద్, బిక్షం. సి ఓ సువర్ణ, బిఆర్ఎస్ పార్టీ వార్డ్ ప్రధాన కార్యదర్శి దంతాల సాయి ప్రణయ్, డీలర్ శైలజ, ఆర్‌పిలు విజయరాణి, కోతి పద్మ, వార్డు మహిళా మణులు తదితరులు పాల్గొన్నారు.

## ఓటు హక్కు పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి

*సూర్యపేట రూరల్ ప్రభాతవార్త:*

జిల్లాలో అర్హులైన యువత ఓటు హక్కుపై అవగాహన కలిగి ఉండాలని అదనపు కలెక్టర్ సి.హెచ్. ప్రియాంక అన్నారు. బుధవారం ప్రత్యేక బస్‌లో హైదరాబాద్ వెళ్తున్న విదార్థులకు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..విద్యార్థులకు జిల్లాలో ఎన్నికల సందర్భంగా స్వీప్ కార్యక్రమంలో ఓటు అవశ్యకతపై చేపట్టిన పాటలు, పద్యాలు, నాటకాలపై ప్రధమ బహుమతి పొందిన వివిధ పాఠశాలలు, కళాశాల విద్యార్థులకు ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు హైదరాబాద్‌లో ప్రదర్శలు చేపట్టేందుకు స్వీప్ నోడల్ అధికారి జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్, ప.డి. డిఆర్‌డిఎ కిరణ్ కుమార్, డిపిఆర్ఓ రమేష్ కుమార్‌లతో కలిసి పాఠశాల విద్యార్థులు వైశాలి, వైష్ణవి,




స్పందన, శృతి, ఆదర్శ, దీప్తి, అలాగే కళాశాల విద్యార్థులు సంధ్యారాణి, తేజశ్విని, రేణుక, ప్రియలను గైడ్‌ల సమక్షంలో ప్రత్యేక బస్ ద్వారా పంపించడం జరిగిందని అదనపు కలెక్టర్ సి.హెచ్. ప్రియాంక తెలిపారు.

# ఆశా వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని బిక్ష యాటన :సిఐటియు

*తిప్పర్తి, అక్టోబర్ 04, ప్రభాతవార్త:*

ఆశా వర్కర్లు సమస్యలను పరిష్కరించాలని ఫిక్స్‌డ్ వేతనం రూ.18వేలు నిర్ణయించాలని సిఐటియు తిప్పర్తి మండల కన్వీనర్ భీమగాని గణేష్, నాయకురాలు మంత్రాల మంగమ్మ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం తిప్పర్తిలో ఆశా వర్కర్ల 10వ రోజు సమ్మె సందర్భంగా తిప్పర్తి మండల కేంద్రంలో ఆశవర్కర్లు బిక్ష యాటన చేయడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆశావర్కర్లు న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ప్రజల్లో ఆరోగ్యం పట్ల అవగాహన కల్పిస్తూ అనేక ప్రభుత్వ స్కీములలో సర్వే నిర్వహిస్తూ అనేక ఒత్తిడిలకు గురైతున్న ఆశావర్కర్లకు ఫిక్స్‌డ్ వేతనం నిర్ణయించాలని ఉద్యోగ భద్రత కల్పించాలని పిఎఫ్, ఈఎస్ఐ ప్రమాదబీమా సౌకర్యం కల్పించాలని వెంటనే ప్రభుత్వం స్పందించి ఆశావర్కర్స్ యూనియన్‌తో చర్చలు జరిపి వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఆశా వర్కర్స్ సమ్మెకు తెలంగాణ అంగన్వాడీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకురాలు జాకటి జనమ్మ మమత మద్దతు తెలిపి మాట్లాడుతూ ఆశా వర్కర్లు న్యాయమైన సమస్యలు వెంటనే పరిష్కరించాలని వారికి ఉద్యోగ



భదత్ర కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్స్ యూనియన్‌మండల అధ్యక్ష కార్యదర్శులు టి.పార్వతమ్మ, పూలమ్మ, పుల్లెంల పుష్ప, యాదమ్మ, రాజేశ్వరి, ధనమ్మ, స్వప్న, మల్లేశ్వరి,జ్యోతి, నాగమ్మ, సునిత, శైలజ, అరుణ, గిరిజ, రమణ, పద్మ, విజయ,చంద్రకళ, రుద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

# నూకలవారిగూడెం గ్రామానికి చెందిన ఇద్దరికి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఆర్థిక సహాయం

*తిప్పర్తి, అక్టోబర్ 04, ప్రభాతవార్త:*


తిప్పర్తి మండలం కేంద్రంలోని నూకలవారిగూడెం గ్రామానికి చెందిన ఇద్దరికి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఆర్థిక సహాయం చేశారు. నూకల చంద్రకళ అనే మహిళ గత కొద్ది కాలంగా అనారోగ్యంగా బాధపడుతూ రెండు రోజుల క్రితం ఐసియులో జాయిన్ అయిన విషయం తెలుసుకొని నూ. 30వేలు అదే గ్రామానికి చెందిన నూకల నాగరాజు అనారోగ్యంతో ఉన్నాడని తెలుసుకొని రూ. 10వేలు ఆర్థిక సహాయాన్ని కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బద్దం సుధీర్ ద్వారా అందజేశారు. ఈ కార్యక్రమంలో



ఎంపిటిసి ఎల్లయ్య, నూకల విజయ్,శ్రీను, వెంకన్న, శంకరయ్య, గంగాధర్, నాగరాజు, శివకృష్ణ, సందీప్, సత్యనారాయణ, విజయ్, బిక్షం, అశోక్, సంతోష్, నరేష్, నాగరాజు, సురేష్,అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దుతా ఎమ్మెల్యే కూసుకుంట్ల

*చౌటుప్పల్, అక్టోబర్ 4 పభాతవార్త*



గ్రామాల్లో మౌళిక సదుపాయాలను కల్పించేందుకు నిరంతరం పాటుపడుతన్నామని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. ఎల్లగిరి, ధర్మోజిగూడెం గ్రామాల్లో హెచ్ఎండిఎ నిధులతో చేపట్టిన సిసి రోడ్డు పనులను బుధవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయనకు సర్పంచు రిక్కల ఇందిరా సత్తిరెడ్డి, ఉప సర్పంచు సాయిరెడ్డి బుచ్చిరెడ్డిలు ఘన స్వాగతం పలికి సత్కరించారు. గ్రామంలో మౌళిక సదుపాయాలను కల్పించేందుకు రాజకీయాలకు అతీతంగా పాటుపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ అధ్యక్షులు నిరంజన్, కొత్త పర్వతాలు, పంచాయతీ కార్యదర్శి భవాని, కొత్త యాదయ్య, కందగట్ల యాదిరెడ్డి, సంతోష, పద్మ, పద్మారెడ్డి, లక్ష్మీబాయి, రిక్కల బాలక్రిష్ణారెడ్డి, భాస్కర్‌రెడ్డి, వెంకటరాంరెడ్డి, మేకల పద్మ, యాదిరెడ్డి, లక్ష్మయ్య, గాలయ్య, లాలయ్య, సాలేయ్య, నాగరాజు, శ్రీనివాస్‌రెడ్డి, మధు, శ్రీకాంత్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి తదితరులున్నారు

# ఎయిమ్స్‌లో భద్రతపై విద్యార్థులకు అవగాహన సదస్సు

*బీబీనగర్, అక్టోబర్ 4 పభాతవార్త*



యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండల కేంద్రంలోని ఎయిమ్స్ ఆస్పత్రిలో ఆరోగ్య కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ ఆదేశాల మేరకు విజిలెన్స్ అవగాహన వారంలో భాగంగా రాచకొండ కమిషనరేట్ సైబర్ క్రైమ్ విభాగం సహాకారంతో బుధవారం విద్యార్థులకు సైబర్ పరిశుభ్రత భద్రతపై అవగాహన సదస్సు నిర్వహించారు. రాచకొండ కమిషనరేట్ సైబర్ క్రైమ్ ఎసిపి వెంకటేశం సమక్షంలో ఎయిమ్స్ డైరెక్టర్ ప్రొ।।డా।।వికాస్ బాటియా సదస్సును ప్రారంభించారు. ఈ సదస్సులో కొంత మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మిషన్ చంద్రయాన్ పత్రికను విడుదల చేశారు. ఈ కార్యరకమంలో సైబర్ యోధ సాయికేతన్ సెక్యూరిటీ కౌన్సిల్ సావిత్రి ఇన్స్పక్టర్ కిరణ్, సిఓఓ డా।।శశాంక శేఖర్, పాండా, విఆర్వో డా।।ప్రశాంత్ మాడ, పిఆర్ఓ డా।।శ్యామల తదితరులున్నారు.

# గిరిజనులకు నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం నిరంతర కృషి

*సంస్థాన్‌నారాయణపురం, అక్టోబర్ 4 పభాతవార్త*

గిరిజనులకు ఉన్నత విద్యను అందించాలన్న లక్ష్యంతో సిఎం కేసిఆర్ నిరంతరం పాటుపడుతున్నారని మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. నారాయణపురంకు ప్రభుత్వం మంజూరు చేసిన గిరిజన సంక్షేమ గురుకుల బాలుర పాఠశాలను ఆయన బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉప ఎన్నికల్లో గిరిజనులకు ఇచ్చిన హామీల్లో భాగంగా గిరిజన గురుకుల పాఠశాలను మంజూరు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ జక్కిడి జంగారెడ్డి, సర్పంచు శికిలమెట్ల శ్రీహరి, జెడ్పీటిసి వీరమల్ల భానుమతి వెంకటేశం, సర్పంచులు, ఎంఇపటిసిలు, అధికారులు, ప్రజా ప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులున్నారు.








# పింగల్ అన్న సేవాదళ్ ఆద్వర్యంలో నిత్యావసర వస్తువుల వితరణ

*బీబీనగర్, అక్టోబర్ 4 పభాతవార్త*



బీబీనగర్ మండలం జైనపల్లి గ్రామానికి చెందిన మొరిగాడి శివగౌడ్ ఇటీవల గుండెపోటుకు గురై మృతి చెందాడు. నిరుపేద కుటుంబానికి తనవంతు సహాయంగా పింగల్ అన్న సేవాదళ్ ఆద్వర్యంలో సమకూర్చిన నిత్యవసర వస్తువులను సేవాదల్ అధ్యక్షులు ఎండి.మోయిన్ బుధవారం అందజేశారు. పింగల్ అన్న సేవాదల్ గౌరవ అధ్యక్షులు కాసుల రఘునందన్‌గౌడ్, ఉపాధ్యక్షులు తుమ్మల నర్సింహారెడ్డి, ఓవల్దాస్ మహేష్, మాజీ సర్పంచు తంతరపల్లి అంజయ్య, బాల పోచయ్య, గణేష్, చంద్రమౌళి తదితరులున్నారు.

# సిఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

*చౌటుప్పల్, అక్టోబర్ 4 పభాతవార్త*

చౌటుప్పల్ మున్సిపాలిటీలోని 6వ వార్డుకు చెందిన కేతరాజు వెంకటమ్మకు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి సిఫార్సుతో సిఎంఆర్ఎఫ్ నుంచి మంజూరు అయిన రూ.52 వేల చెక్కును మాజీ సర్పంచు దయాకరాచారి చేతుల మీదుగా బుధవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు రావుల ముత్యాలు, బొడ్డు ముత్యం, రావుల లింగస్వామి, కొండమడుగు శ్రావణ్‌కుమార్, ఎండి.అస్లాంఖాన్, కొయ్యడ లింగస్వామి, పందుల నరసింహా, కేతరాజు హరీష్ తదితరులున్నారు. అదే విధంగా మున్సిపాలిటీలోని 11వ వార్డుకు చెందిన వీరమల్ల గోపమ్మకు మంజూరు అయిన రూ.25 వేల చెక్కును మాజీ మార్కెట్ చైర్మన్ బొడ్డు శ్రీనివాస్‌రెడ్డి, కౌన్సిలర్ బొడిగె అరుణ బాలక్రిష్ణ, రామాలయ కమిటీ మాజీ అధ్యక్షులు దేవరపల్లి గోవర్ధన్‌రెడ్డి, పస్తం గంగరాములు, మునుకుంట్ల సత్యనారాయణ, భువనగిరి శ్రీనివాస్ తదితరులు పాల్గొని అందజేశారు.

# ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతా : ఎమ్మెల్యే

*చౌటుప్పల్, అక్టోబర్ 4 పభాతవార్త*



చౌటుప్పల్‌ను ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతానని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. మున్సిపాలిటీలోని రెండో వార్డులోని కొత్తపేట కాలనీలో చేపట్టిన అంతర్గదత సిసి రోడ్లు, డ్రైనేజి కాలువల నిర్మాణ పనులను మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజుతో కలిసి ఆయన బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సిందిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, కౌన్సిలర్ బత్తుల రాజ్యలక్ష్మి స్వామి, కొరగోని లింగస్వామి, బండమీది మల్లేవం, బొడిగె అరుణ బాలక్రిష్ణ, తాడూరి పరమేష్, నిరంజన్, ముత్యాల ప్రభాకర్‌రెడ్డి, ఢిల్లీ మాధవరెడ్డి, ఊడుగు మల్లేశం, ఊదరి నర్సింహా, బొంగు నాగేష్, వల్లందాస్ సతీష్, రామనగోని రఘు తదితరులున్నారు.

# స్వామినాధన్‌కు ఘన నివాళి

<u>*నార్కట్‌పల్లి, అక్టోబర్ 4,ప్రభాతవార్త*</u>

వ్యవసాయ రంగం రైతు అభ్యున్నతి కోసం జీవితాన్ని అంకితం చేసిన వారు హరిత విప్లవ పితామహుడు డా॥ఎంఎస్.స్వామినాధన్‌కి రైతు సంఘాల ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వైస్ ఎంపిపి కల్లూరి యాదగిరి రైతు సంఘం రాష్ట్ర కమిటి సభ్యులు ఐతరాజు నరసింహ మాట్లాడుతూ దేశంలో స్వామినాధన్ కమిటి నివేదిక ద్వారా వ్యవసాయ రైతు సమస్యలకు శాస్త్రీయ పరిష్కారాలు అభించాయని అన్నారు.ఆహార ఉత్పత్తులే పెరుతుండడంతో పాటు కరువు, ఆకలి చావును నియంత్రణ చర్యలు తీసుకోబడ్డాయని అన్నారు.దేశంలో స్వామి నాధన్ సిఫారసులు అమలు చేయడమే ప్రభుత్వం వారికి ఇచ్చే నిజమైన నివాళి అని అన్నారు.కార్యక్రమంలో రైతు సంఘం అధ్యక్షుడు లాడె రాములు, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి చింతపల్లి బయ్యన్న, సిపిఎం



పార్టీ మండల కమిటీ సభ్యులు కొప్పు శ్రవణ్, దండు రవి, బోయపల్లి శ్రీను, శివ, మల్లేష్, నరసింహ, కొండల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




# మండలంలో నేడు ఎమ్మెల్యే పర్యటన

<u>*చిట్యాల, అక్టోబర్ 04, ప్రభాతవార్త:*</u>



చిట్యాల మున్సిపాలిటీ మరియు మండలంలో ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పర్యటించనున్నారు. పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన ప్రారంభోత్సవం చేయనున్నారు. బతుకమ్మ చీరల పంపిణీ, ఆటసామాగ్రిని అందచేయనున్నట్లు ఎంపిడివో లాజరస్ తెలిపారు. వనిపాకల, చిట్యాల మున్సిపాలిటీ, తాళ్ళవెల్లంల, చిన్నకాపర్తి, పేరేపల్లి, గుండ్రాంపల్లి, గ్రామాలలో ఎమ్మెల్యే పర్యటించనున్నారు.

# స్వచ్ఛందంగా తరగతులను బహిష్కరించిన విద్యార్థి సంఘాలు

<u>*నార్కట్‌పల్లి, అక్టోబర్ 4,ప్రభాతవార్త*</u>



కాంట్రాక్టు అధ్యాపకుల నిరసనకు మద్దతుగా విద్యార్థిసంఘాలు స్వచ్ఛందంగా తరగతులను బహిష్కరించారు.బుధవారం విద్యార్థి సంఘాల ప్రతినిధులు మాట్లాడుతూ న్యాయమైన ఉపాధ్యాయుల డిమాండ్లను ప్రభుత్వం మన్నించి క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేశారు.తెలంగాణ సాధన తర్వాత విశ్వవిద్యాలయాల్లో నియామకాలు చేపట్టకపోవడం, నాణ్యతను దెబ్బతీయడమేనని, తద్వారా ప్రైవేటు సంస్థలను ప్రోత్సహించడమేనని విమర్శించారు.ఉన్నత విద్యలో ప్రమాణాలు, నాణ్యమైన పరాశోధనలకు సత్వర సహేతుకమైన నిర్ణయం క్రమబద్ధీకరణ అఇ సూచించారు.రాబోవు రోజుల్లో అధ్యాపకులకు మద్దతుగా మరిన్ని కార్యక్రమాలను చేపట్టనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏబివిపి సంఘం బాధ్యులు అభినవ్, స్వేరో సంఘం బాధ్యులు, ఆదర్శ్ తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

# శాస్త్రోక్తంగా సుదర్శన హోమం

<u>*నార్కట్‌పల్లి, అక్టోబర్ 4,ప్రభాతవార్త*</u>



ప్రసిద్ధ హరిహర క్షేత్రం స్వయంభువుగా వెలిసిన మండలంలోని గోపలాయిపల్లి శ్రీశ్రీ వారిజాల వేణుగోపాలస్వామి దేవాలయంలో బుధవారం రోహిణీ నక్షత్రంను పురస్కరించుకుని దేవాలయ ప్రాంగణంలో సుదర్శన హోమంను దేవాలయ అర్చకుల ఆధ్వర్యంలో నిర్వహించారు.ఉదయం 10.30 గంటలకు హోమ కార్యక్రమాన్ని వేదమంత్రాలతో నిర్వహించిన అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ ఏర్పాటు చేశారు.కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త కోమటిరెడ్డి మోహన్ రెడ్డి, మేనేజర్ అంబటి నాగిరెడ్డి, ఆలయ సిబ్బంది, అర్చకులు, వివిధ ప్రాంతాలనుండి వచ్చిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు

<u>*చిట్యాల, అక్టోబర్ 04, ప్రభాతవార్త:*</u>



చిట్యాల ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు రాష్ట్రీయ బాల్ స్వాస్థ్య కార్యక్రమంలో బాగంగా ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రీయ బాల్ స్వాస్థ్య మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ గాయత్రి, ఎఎన్‌యం కవిత, పర్మసీస్ట్, రజిత, ప్రధానోపాధ్యయురాలు గోలి స్లీవమ్మ, ఎస్‌ఎంఎసి చైర్మన్ గోలి భాస్కర్, ఉపాధ్యాయులు శ్రీదేవి, వనజ, మాధవి, విద్యార్థులు ఉన్నారు.

# అఖిలపక్ష నేతల అరెస్ట్



<u>*నాంపల్లి ,4అక్టోబర్,ప్రభాతవార్త:*</u>

నాంపల్లి మండలాన్ని రెవెన్యూ డివిజన్ చేయాలని 21రోజులుగా దీక్షలు చేస్తున్న నేతలను బుధవారం మంత్రి డబుల్‌రోడ్ పనుల శంకుస్థాపనకు వస్తున్న సందర్భంలో ముందస్తుగా వారిని ఉదయం అరెస్టు మర్రిగూడ పోలీస్ స్టేషన్‌కు తరలించారు అరెస్టు అయినవారిలో అఖిలపక్ష నేతలు బిజెపి మండల పార్టీ అధ్యక్షులు పూల వెంకటయ్య, తెలంగాణ అమరవీరుల ఆశయాల సాధన సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కోరె సాయిరాం, సిపిఎం పార్టీ మండల కార్యదర్శి నాంపల్లి చంద్రమౌళి, బిఎస్పీ మండల అధ్యక్షుడు పల్లెటి వినోద్‌కుమార్, ఎదుళ్ల పృధ్వీరాజ్; బిజెవైఎం జిల్లా కోశాధికారి పానగంటి మహేష్, మండల అధ్యక్షుడు నాంపల్లి సతీష్, డిఎస్పీ నాయకులు ఉన్నారు.

# నేడు ఓపెన్ జిమ్ ప్రారంభం

<u>*చిట్యాల, అక్టోబర్ 04, ప్రభాతవార్త:*</u>

మున్సిపాలిటీలో 6వ వార్డులో గల పెన్షనర్ భవన్‌లో నిర్మించిన ఓపెన్ జిమ్‌ను ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య నేడు ప్రారంభించనున్నారని మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకట్‌రెడ్డి 6వ వార్డు కౌన్సిలర్ పందిరి గీత రమేష్‌లు తెలిపారు. అనంతరం వెంకటాపురంలో పిహెచ్‌సి సబ్ సెంటర్ శంకుస్థాపన చెనున్నారు. ఈ కార్యక్రమానికి బిఆర్‌ఎస్ పార్టీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# ప్రీరిపబ్లిక్ పరేడ్‌కు వాలంటీర్ల ఎంపిక

<u>*నార్కట్‌పల్లి, అక్టోబర్ 4,ప్రభాతవార్త*</u>



ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్లును నైపుణ్యాలు పెంచే దిశగా భారత ప్రభుత్వం క్రీడలు మరియు యువజన సర్వీసుల శాఖ ఆధ్వర్యంలో వెస్ట్ జోన్ ప్రీరిపబ్లిక్ పరేడ్‌కు వాలంటీర్ల ఎంపిక బుధవార ం ఎంజియు పరిధిలోని ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్ల నుండి నల్లగొండ కార్యాలయంలో నిర్వహించినట్లు ఎన్‌ఎస్‌ఎస్ కోఆర్డినేటర్ పసుపుల మద్దిలేటి ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లా వ్యాప్తంగా వివిధ కళాశాలల నుండి హాజరైన వాలంటీర్లలో వారి యొక్క ప్రతిభ ఆధారంగా డా॥మద్దిలేటి, డా॥గీత, సైదా నాయక్‌లతో కూడిన టీం ఎంపిక చేశారు.ఎంజియు నుండి ముగ్గురు బాలికలను ఎంపిక చేసినట్లు ఆయన తెలిపారు.ఎంపికైన వాలంటీర్ల జాబితాను రాష్ట్ర కార్యాలయం వారు తదుపరి ప్రకటించనున్నారు.కార్యక్రమంలో పిఓలు మాధవి, మీనమ్మ, భావన, డా॥మురళి, డా॥శ్రీనివాస్ రెడ్డి,వాలంటీర్లు పాల్గొన్నారు.

# అర్హులైన తపాల ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి

**చిట్యాల, అక్టోబర్ 04, ప్రభాతవార్త:** అఖిల భారత గ్రామీణ తపాల ఉద్యోగుల సంఘాల జెఎసి పిలుపుమేరకు చిట్యాల మండలంలోని స్థానిక సబ్ పోస్టాఫీస్ ముందు తపాల ఉద్యోగులు ఒకరోజు సమ్మె కార్యక్రమం నిర్వహించారు. 8గంటల పని మరియు పెన్షన్‌తో సహా అన్ని ప్రయోజనాలను మంజూరు చేయాలని సీనియర్లకు సర్వీస్ ప్రకారంగా అధనపు ఇంక్రిమెంట్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎన్నో ఏళ్ళుగా గ్రామాలలో అనేక సేవలు చేస్తున్నటువంటి తపాల ఉద్యోగులను వెంటనే రెగ్యులర్ చేసి తమ సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈకార్యక్రమంలో ఆల్ ఇండియా గ్రామీణ డాక్‌సేవక్ యూనియన్ నల్లగొండ డివిజన్ సహాయ కార్యదర్శి హరీష్ కుమార్, అంతటి నరసింహ, జానీఫాషా, నాగేశ్వర్‌రావు, రవీందర్,బార్గవ్‌రామ్, యాదగిరి, రవి, శివ, స్వామి, మహేష్, వహీద్,చందన, స్వప్న, దివ్య, వాణి తదితరులు ఉన్నారు.



# మైనార్టీల సంక్షేమమే ధ్యేయం : ఎమ్మెల్యే

<u>*నకిరేకల్, అక్టోబర్ 4 ప్రభాతవార్త*</u>

తెలంగాణలో మైనార్టీల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పేర్కొన్నారు. బుధవారం నకిరేకల్ మున్సిపాలిటీలో రూ.1కోటితో షాదీఖానా నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం రూ.30లక్షలతో తాటికల్ రోడ్ సీసీ రోడ్ నిర్మాణానికి శంకుస్థాన చేసి,అనంతరం క్రీడాకారులకు స్పోర్ట్స్ కిట్ ను అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్‌గౌడ్, జడ్పీటిసి మాద ధనలక్ష్మినగేష్‌గౌడ్, పలువురు అధికారులు, ముస్లింలు, కౌన్సిలర్లు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# కేసీఆర్ తోనే తెలంగాణ అభివృద్ధి: ఎమ్మెల్యే

**మోతె, అక్టోబర్ 4, ప్రభాతవార్త :** కేసీఆర్ తోనే తెలంగాణ అభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో క్రీడా సామాగ్రి, చీరల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ వచ్చిన తర్వాత అభివృద్ధిలో తెలంగాణ ప్రభుత్వం దూసుకుపోతుందని, తెలంగాణలో ప్రతి ఇంటికి సంక్షేమ పథకం అందుతుందని, వరి పంటలో దేశంలో రెండో స్థానానికి చేసుకున్నామని, రాష్ట్రంలో క్రీడలను అభివృద్ధి చేసేందుకు ప్రతి గ్రామంలో క్రీడా ప్రాంగణాలను ఏర్పాటు చేసి క్రీడా సామాగ్రిని తెలంగాణ ప్రభుత్వం అందిస్తుందన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా మహిళలకు బతుకమ్మ చీరలు ఇస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అద్యక్షులు శీలం సైదులు, తాసిల్దార్ ప్రకాష్‌రావు, ఎంపీడీఓ వెంకటాచారి, ఎంపీఈఓ హరిసింగ్ నాయక్, ఏపీఎం నరసింహా తదితరులు పాల్గొన్నారు.



## ఇండ్ల కేటాయింపులో
# అక్రమాలను అరికట్టాలి



**ప్రభాతవార్త సూర్యాపేట**

గృహలక్ష్మి డబుల్ బెడ్‌రూం కేటాయింపులలో చోటు చేసుకున్నఅక్రమాలను అరికట్టాలని కోరుతూ తెలంగాణ జనసమితి ఆధ్వర్యంలో స్థానిక కలెక్టర్ కార్యాలయం ముందు బుధవారం నాయకులు ధర్నా నిర్వహించారు. అనంతరం అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్‌కు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఆ పార్టీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి సూర్యాపేట నియోజకవర్గ ఇన్‌చార్జి ధర్మార్జున్ మాట్లాడుతూ అర్హులైన పేదలకు డబుల్‌బెడ్‌రూం ఇండ్లు అందడం లేదని ఆరోపించారు. అధికార పార్టీ నాయకులు సూచించిన వారికి మాత్రమే ఇండ్లు కేటాయించారని ఆరోపించారు. అర్హులైన పేదలందరికీ గృహలక్ష్మి పథకం వర్తింపచేయాలన్నారు. లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా జరగలేదన్నారు. తిరిగి డ్రా నిర్వహించి అర్హులకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు రమాశంకర్, ఛందన్‌నాయక్, గోపి, రఫి, వినయ్‌గౌడ్, ఈశ్వర్‌సింగ్, పలు మండల ల నాయకులు పాల్గొన్నారు.

# అభివృద్ధే ప్రభుత్వ ఎజెండా : శానంపూడి



**గరిడేపల్లి, అక్టోబర్ 4 ప్రభాతవార్త**

గ్రామాల అభివృద్ధే ఎజెండాగా ప్రభుత్వం ముందుకెళ్తుందని హుజుర్‌నగర్ శాసనసభ్యులు శానంపూడి సైదిరెడ్డి అన్నారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన బతుకమ్మ చీరల పంపిణి కార్యక్రమాన్ని బుధవారం ఆయన మండలంలోని కీతవారిగూడెం గ్రామంలో లాంఛనంగా ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో అభివృద్ధి బాటలో నిలిపేందుకు తన వంతు బాధ్యతగా కృషి చేస్తున్నట్లు తెలిపారు. కెసిఆర్ ఆండదండల తో నియోజకవర్గ ప్రజల సహకారంతో మూడేండ్లుగా నిరంతరాయంగా గ్రామాల్లో ప్రజలకు అవసరమైన పనులను గుర్తించి వాటిని పూర్తిచేస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఏట దసరా సందర్భంగా బతుకమ్మ చీరల పంపిణి దేశంలో ఎక్కడలేనివిధంగా సంప్రదాయంగా మహిళలకు అందచేస్తున్నట్లు తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందేవిధంగా కృషి చేస్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలో బతుకమ్మ సంబురాలను సంప్రదాయబద్దంగా ఘనంగా నిర్వహించుకోవాలన్నారు. బతుకమ్మ చీరలతో పాటు క్రీడాకారులకు క్రీడాసామాగ్రి, క్రీడాదుస్తులను మండలంలోని అన్ని గ్రామపంచాయతీలకు ఆయన అందించారు. అన్ని గ్రామాల్లో ప్రజాప్ర తినిధులు అధికారులు బతుకమ్మ చీరలు, క్రీడా సామాగ్రిని అందించే కార్యక్రమాని ౖ చేపట్టాలని కోరారు. కీతవారిగూడెం గ్రామ సర్పంచు కీత జ్యోతి రామారావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎంపిపి పెండెం సుజాత శ్రీనివాస్‌గౌడ్, జడ్‌పిటిసి పోరెడ్డి శైలజరవీందర్‌రెడ్డి, ఎంపిడివో వనజ, తహసిల్దార్ కవితారెడ్డి,గరిడేపల్లి ఎస్ఐ వెంకటరెడ్డితో పాటు పలువురు మహిళలు, క్రీడాకారులు, విద్యార్థులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# ఇండ్ల పట్టాల పంపిణీ



**నాగార్జునసాగర్, అక్టోబర్ 4, ప్రభాతవార్త:** నందికొండ మున్సిపాలిటీ రెడ్డి ఫంక్షన్ హాల్ పెద్దవూర మండలం, పోతునూరు గ్రామ పేద ప్రజలకు నివాసిత గృహాలకు 58 పట్టాలు మరియు సాగర్ నందికొండ మున్సిపాలిటీలో గృహాలకు 58జీవో ప్రకారం క్రమబద్ధీకరించిన 258 ఇండ్ల పట్టాలు పంపిణీకార్యక్రమంలో ముఖ్య అతిధిగా నాగార్జునసాగర్ శాసనసభ్యులు నోముల భగత్‌కుమార్ పాల్గొని ఇండ్ల పట్టాలు పంపిణీ చేశారు. అనంతరం సాగర్ నందికొండ మున్సిపాలిటీ పెద్దవూర మండలంలోని తుంగతుర్తి పోతునూరు, నిమ్మనాయక్ తండా గ్రామాలకు బతుకమ్మ చీరల పంపిణీ చేసి సిఎం కెసిఆర్ స్పోర్ట్స్ కిట్స్ మరియు టీషర్ట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ట్రైకార్ చైర్మన్ రామచందర్ నాయక్, జెడ్పిటిసి అబ్బిడి కృష్ణరెడ్డి, నందికొండ మున్సిపల్‌చైర్మన్ కర్ణ అనూష శరత్‌రెడ్డి, హాలియా, నిడమనూరు మార్కెట్ చైర్మన్‌లు జవ్వాజి వెంకటేశ్వర్లు, మర్ల చంద్రారెడ్డి, రాష్ట్ర నాయకులు కర్ణ బ్రహ్మారెడ్డి, సాదం సంపత్ కుమార్, మున్సిపల్ వైస్ చైర్మన్ మంద రఘువీర్ (బిన్నీ) పాక్స్ చైర్మన్ గుంటుక వెంకట్‌రెడ్డి, కౌన్సిలర్ మంగ్తానాయక్, పాక్స్ వైస్ చైర్మన్ గజ్జల శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా డైరక్టర్ అనుముల శ్రీనివాస్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు రవినాయక్, నియోజకవర్గ అధ్యక్షులు కేతావత్ బిక్షనాయక్, గజ్జల లింగారెడ్డి, ఎంపిటిసి లక్ష్మమ్మ వెంకటేశ్వర్లు, సర్పంచ్‌లు రావులశ్రీను, తుమ్మ దుర్గమ్మ, బానోత్ నజీ శంకర్, మార్కెట్ డైరక్టర్‌లు పొదిలాశ్రీనివాస్, హరికృష్ణ, నందికొండ పట్టణ యూత్ అధ్యక్షులు ఆవులదొడ్డి రాహుల్ దళితనాయకులు పెద్దులు, మండల యూత్ నాయకుడు మెండె సైదులు, మంల నాయకులు బోయ నరేందర్‌రెడ్డి, గుండెబోయిన వెంకటేశ్వర్లు, మండల ఆర్గనైజేషన్ సెక్రటరీ శ్రీకర్ నాయక్, నందికొండ పట్టణ ప్రధాన కార్యదర్శి కృష్ణ నాయకులు గుజ్జల కొండల్ మున్ని తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దుతా : ఎమ్మెల్యే



**చౌటుప్పల్, అక్టోబర్ 4 పభాతవార్త**

జుగ్రామాల్లో మౌళిక సదుపాయాలను కల్పించేందుకు నిరంతరం పాటుపడుతన్నామని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. ఎల్లగిరి, ధర్మోజిగూడెం గ్రామాల్లో హెచ్‌ఎండిఎ నిధులతో చేపట్టిన సిసి రోడ్డు పనులను బుధవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయనకు సర్పంచు రిక్కల ఇందిరా సత్తిరెడ్డి, ఉప సర్పంచు సాయిరెడ్డి బుచ్చిరెడ్డిలు ఘన స్వాగతం పలికి సత్కరించారు. గ్రామంలో మౌళిక సదుపాయాలను కల్పించేందుకు రాజకీయాలకు అతీతంగా పాటుపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ అధ్యక్షులు నిరంజన్, కొత్త పర్వతాలు, పంచాయతీ కార్యదర్శి భవాని, కొత్త యాదయ్య, కందగట్ల యాదిరెడ్డి, సంతోష, పద్మ, పద్మారెడ్డి, లక్ష్మీబాయి, రిక్కల బాలక్రిష్ణారెడ్డి, భాస్కర్‌రెడ్డి, వెంకటరాంరెడ్డి, మేకల పద్మ, యాదిరెడ్డి, లక్ష్మయ్య, గాలయ్య, లాలయ్య, సాలేయ్య, నాగరాజు, శ్రీనివాస్‌రెడ్డి, మధు, శ్రీకాంత్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి తదితరులున్నారు.



## ఛలో హైదరాబాదుకు తరలివెళ్లిన అంగనివాడీలు

**కొండమల్లేపల్లి 04 ప్రభాతవార్త :** అంగనివాడీల సమస్యలు పరిష్కరించాలని 24 రోజులుగా చేస్తున్న సమ్మెలో భాగంగా ప్రభుత్వం స్పందించనందుకు నిరసనగా బుధవారం ఛలో హైదరాబాదు పిలుపు ఇవ్వడం జరిగింది. కొండమల్లేపల్లి నుంచి వందలాది మంది టీచర్లు, ఆయాలు హైదరాబాద్ ధర్నాకు తరలివెళ్లారు. 24 రోజులుగా చేస్తున్న సమ్మె ఫలితంగా రాష్ట్ర మంత్రులు హరీష్‌రావు, సత్యవతి రాథోడ్, జాయింట్ యాక్షన్ కమిటీతో చర్చలు జరిపి కొన్ని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగనివాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ అసోషియేషన్ జిల్లా నాయకులు మమత, శాంతబాయి, అరుణ, నాగమణి, స్వప్న, ప్రభావతి, జయలక్ష్మి, లావణ్య, పద్మ, గోవిందమ్మ, రెడ్డి బాయి, మంగ, సువార్త, విజయలక్ష్మి, కవిత, పద్మ, సుజాత, జ్యోతి, అనిత, నిర్మల, సుశీల, చిట్టి తదితరులు పాల్గొన్నారు.



# సొంతింటి కల సాకారం : ఎమ్మెల్యే పైళ్ల



**బీబీనగర్, అక్టోబర్ 4 పభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇల్లు లేని నిరుపేదల కోసం ప్రవేశపెట్టిన గృహ లక్ష్మీ పథకం ద్వారా సొంతింటి కళ సాకారం అవుతుందని ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో బుధవారం 600 మంది లబ్దిదారులకు దృవ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సొంత స్థలం ఉండి ఇల్లు కట్టుకోలేని నిరుపేదల కోసం ప్రభుత్వం గృహ లక్ష్మీ పథకం ద్వారా ఆర్థిక సహాయాన్ని అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ పథకం నిరంతరం కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి యర్కల సుధాకర్‌గౌడ్, జెడ్పీటిసి గోళి ప్రణిత పింగల్‌రెడ్డి, రైతు సమన్వయ కో-ఆర్డినేటర్ బొక్క జైపాల్‌రెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ మెట్టు శ్రీనివాస్‌రెడ్డి, ఎంపిడిఓ శ్రీవాణి, సర్పంచు మల్లగారి భాగ్యలక్ష్మి శ్రీనివాస్‌గుప్తా, బిఆర్ఎస్ మండల అధ్యక్ష, కార్యదర్శులు రాచమల్ల శ్రీనివాస్, చింతల సుదర్శన్‌రెడ్డి, రాష్ట్ర నాయకులు గోళి పింగల్‌రెడ్డి, కొంతం లింగయ్య, నారగోని మహేస్, సర్పంచులు, ఎంపిటిసిలు, ప్రజలు తదితరులున్నారు.

### బతుకమ్మ చీరెల పంపిణీ..

బీబీనగర్ మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ వద్ద ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి మహిళలకు బతుకమ్మ చీరెలను,యువకులకు స్పోర్ట్స్ కిట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి యర్కల సుధాకర్‌గౌడ్, జెడ్పీటిసి గోళి ప్రణిత పింగల్‌రెడ్డి, బొక్క జైపాల్‌రెడ్డి, మెట్టు శ్రీనివాస్‌రెడ్డి, మల్లగారి భాగ్యలక్ష్మి శ్రీనివాస్‌గుప్తా, ఎంపిడిఓ శ్రావణి, తహశీల్దార్ శ్రీధర్ తదితరులున్నారు.

### నియోజవకర్గంను అన్ని రంగాల్లో అభివృద్ధి..

భువనగిరి నియోజవర్గంను అన్ని రంగాల్లో అభివృద్ధిలో ముందుకు దూసుకెళ్తుందని, మరింత అభివృద్ధి చేసేందుకు నిరంతరం పాటుపడుతున్నట్లు ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి అన్నారు. రానున్న ఎన్నికల్లో తనను మరోసారి ఆశీర్వదించి భువనగిరి అభివృద్ధిని ముందుకు తీసుకెళ్లాలన్నారు. మండల కేంద్రంలో 1567 మంది లైసెన్స్ లేని వారికి లైసెన్స్ కార్డులను అందజేశారు. ఈ సందర భంగా ఆయన మాట్లాడుతూ గతంలో హెల్మెంట్లను పంపిణీ చేయడం జరిగిందన్నారు. కేసిఆర్ ఉద్యమ నాయకుడిగా తెలంగాణను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు నిరంతరం పాటుపడుతున్నాడన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి యర్కల సుధాకర్‌గౌడ్, జెడ్పీటిసి గోళి ప్రణిత పింగల్‌రెడ్డి, బొక్క జైపాల్‌రెడ్డి, మెట్టు శ్రీనివాస్‌రెడ్డి, మల్లగారి భాగ్యలక్ష్మి శ్రీనివాస్‌గుప్తా, ఎంపిడిఓ శ్రావణి, తహశీల్దార్ శ్రీధర్ తదితరులున్నారు.



# నిరుద్యోగులకు ఉద్యోగావకాశాలు కల్పించడంలో ఎస్‌బిఆర్ ఫౌండేషస్ పాత్ర కీలకం

ఎన్‌బిఅర్ ఫౌండేషన్ అధ్వర్యంలో

25 ప్రముఖ కంపెనీలతో మెగా జాబ్‌మేళా

భారీగా తరలివచ్చిన నిరుద్యోగులు..అపూర్వ స్పందన

తెలంగాణ శాసనమండలి చైర్మన్

గుత్తా సుఖేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే భాస్కర్‌రావు



**మిర్యాలగూడ క్రైం,అక్టోబర్ 4 ప్రభాతవార్త :** నిరుద్యోగులకు మేగాజాబ్ మేళా ద్వారా ఉద్యోగావకాశాలు కల్పించేందుకు ఎన్‌బిఅర్ ఫౌండేషన్ చైర్మన్ నల్లమోతు సిద్ధార్థ చేస్తున్న కృషి అభినందనీయమని తెలంగాణ రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి అన్నారు. మిర్యాలగూడ పట్టణంలోని నందిపహాడ్‌లో బుధవారం టిఎన్‌అర్‌గార్డెన్స్‌లో తెలంగాణ అకాడమీ ఫర్‌స్కిల్ అండ్ నాలెడ్జ్, ఎన్‌బిఅర్ ఫౌండేషన్ సంయుక్తంగా నిర్వహిస్తున్న మెగా జాబ్‌మేళాను మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావుతో కలిసి తెలంగాణ రాష్ట్ర శాసనమండలి చైర్మన్ సుఖేందర్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ నిరుద్యోగులు ఉద్యోగం సాధించేంత వరకు ప్రయత్నించాలన్నారు. సంకల్ప శక్తితో ముందుకెళ్లాలని, గ్రూప్స్, పోలీస్ తదితర పోటీల పరీక్షలకు ఉచిత శిక్షణ తరగతులు, మేటిరియల్‌ను అందజేయడంతో పాటు వారికి ఉద్యోగాకాశాలు కల్పించడంలో ఎన్‌బిఅర్ ఫౌండేషన్ కీలక పాత్ర పోషిస్తుందన్నారు. మిర్యాలగూడ ఎమ్మెల్యే భాస్కర్‌రావు మాట్లాడుతూ మిర్యాలగూడ నియోజకవర్గంలో నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ఎన్‌బిఅర్ ఫౌండేషన్ విశేష కృషి చేస్తుందన్నారు. దేశంలోని ప్రముఖ కంపెనీలచే జామ్‌మేళాను మరోసారి నిర్వహిస్తున్నామన్నారు. నిరుద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఉద్యోగాలు పొందాలన్నారు. ఎన్‌బిఅర్ ఫౌండేషన్ చైర్మన్, బిఅర్ఎస్ యువనేత సిద్ధార్థ మాట్లాడుతూ మిర్యాలగూడ నియోజకవర్గంలో జాబ్‌మేళాలు నిర్వహిస్తూ యువత భవిష్యత్‌కు బాటులు వేస్తూ భరోసా కల్పిస్తున్నామని పేర్కొన్నారు. నియోజకవర్గంలో నిరుద్యోగుల కుటుంబాల్లో వెలుగులు నింపాలనే దృడ సంకల్పంతో బహుళ జాతీయ సంస్థల ప్రతినిధులను మిర్యాలగూడ పట్టణ కేంద్రానికి రప్పించి జాబ్‌మేళాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జాబ్‌మేళాలలో ఇంజనీరింగ్, ఐటి, ఫార్మసి, బ్యాంకింగ్, ఇన్‌ఫ్రాస్ట్రక్షన్, టెలికాం, మార్కెటింగ్, హోటల్‌మేనేజ్‌మెట్, ఫైనాన్స్, సెక్యూరిటీగార్డ్స్, డ్రైవర్స్ మొదలగు ఉద్యోగాల భర్తీకి 25 కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారని తెలిపారు. వివిధ ప్రాంతాల నుండి పెద్ద సంఖ్యలో నిరుద్యోగులు తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర అగ్రోస్‌చైర్మన్ తిప్పన విజయసింహారెడ్డి, మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్, డిసిఎంఎస్ వైస్‌చైర్మన్ దుర్గంపూడి నారాయణరెడ్డి, రైతుబంధుసమితి జిల్లా అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, మిర్యాలగూడ డిఎస్‌పి వెంకటగిరి, టాస్క్ ప్లేస్మెంట్ డైరెక్టర్ ప్రదీప్‌రెడ్డి, ఎంపిపి నూకల సరళహన్మంతరెడ్డి,టిఅర్ఎస్ యువనేత నల్లమోతు చైతన్య, ఎఎంసి చైర్మన్ బైరం బుచ్చయ్య, వైస్‌చైర్మన్ వీరకోటిరెడ్డి, మున్సిపల్ వైస్‌చైర్మన్ కుర్రా కోటేశ్వర్‌రావు(విష్ణు), నాయకులు అంగోతు హతిరామ్, పట్టణ ప్రధానకార్యదర్శి శ్రీనివాస్‌గౌడ్, పట్టణ అధికారప్రతినిధి పిన్నబోయిన శ్రీనివాస్‌యాదవ్, సాధినేని శ్రీనివాస్‌రావు, మాజీ ఎఎంసి డైరెక్టర్లు పోల నాగార్జున, పులి జగదీష్,బిఅర్ఎస్ మండల అధ్యక్షులు మట్టపల్లి సైదులుయాదవ్, టిఅర్ఎస్‌వి రాష్ట్ర నాయకులు ఎండి షోయబ్, మండల రైతుబంధు సమితి అధ్యక్షులు ఏడుకొండలు, పాలుట్ల బాబయ్య, సర్పంచ్ చౌగాని బిక్షంగౌడ్, పట్టణ కౌన్సిలర్లు, అయా గ్రామాల సర్పంచులు,ఎంపిటిసిలు, బిఅర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.





# అల్పాహార పథకం ఏర్పాట్లను పరిశీలించిన అదనపు కలెక్టర్

**భువనగిరి ప్రభాతవార్త:** పాఠశాలల విద్యార్థులకు ఉదయమే అల్పాహారం అందించేందుకు గాను ప్రవేశపెట్టిన ముఖ్యమంత్రి అల్పాహార పథకం రాష్ట్రమంతటా ఈనెల 6న ప్రారంభిస్తున్నందున ఆలేరు నియోజకవర్గానికి సంబంధించి బొమ్మలరామారం మండల మార్యల జిల్లా పరిషత్ హైస్కూల్‌లో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టరు జి.వీరారెడ్డి ఏర్పాట్లను పరిశీలించారు. వారి వెంట జిల్లా విద్యాశాఖ అధికారి నారాయణరెడ్డి, గ్రామ సర్పంచ్ దామోదర్ గౌడ్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నిర్మల జ్యోతి, మండల విద్యాధికారి కృష్ణ, సెక్టోరియల్ అధికారులు పాల్గొన్నారు. భువనగిరి నియోజకవర్గానికి సంబంధించి వలిగొండ మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో ముఖ్యమంత్రి అల్పాహార పథకం ఏర్పాట్లను జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ ఏ.భాస్కరరావు పరిశీలించారు. వెంట మండల విద్యాశాఖ అధికారి శ్రీధర్, ప్రధానోపాధ్యాయులు భాస్కర్ ఉన్నారు. ముఖ్యమంత్రి అల్పాహార పథకం ప్రారంభ కార్యక్రమానికి కావలసిన ఏర్పాట్లను పకడ్బందీగా చేయాలని వారు ఈ సందర్భంగా అధికారులను ఆదేశించారు.

# అల్పహార పతకం ప్రారంభ ఎర్పాట్లను పరిశీలించిన అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు

**వలిగొండ ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన అల్పహారం అందించే కార్యక్రమా ఎర్పాట్లను బుధవారం అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు శ్రీ వెంకటేశ్వర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో క్షేత్రస్థాయి పరిశీలన చెయడం జరిగింది. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుచున్న విద్యార్థిని, విద్యార్థులకు ఉదయం అందించే అల్పహార కార్యక్రమం ఈనెల 6న స్థానిక జెడ్పీహెచ్ఎస్‌లో విద్యుత్ శాఖ మంత్రి గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డి, శాసనసభ్యులు పైళ్ల శేఖర్‌రెడ్డి, కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి ప్రారంభించనున్నరని తెలిపారు. అనంతరం మధ్యాహ్న భోజన నిర్వాహకులతో చర్చించి తగు సూచనలు, సలహాలు చేశారు. ఈ కార్యక్రమంలో డీఈఓ నారాయణరెడ్డి, ఎంఈఓ శ్రీధర్, స్థానిక హెచ్ఎం భాస్కర్, ఎంపీఓ కేధార్‌నాథ్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# అన్ని రంగాల్లో అభివృద్ధి చెందడమే లక్ష్యంగా పని చేస్తున్నాం



**నార్కట్‌పల్లి, అక్టోబర్ 4,ప్రభాతవార్త**

నియోజకవర్గంలోని అన్ని గ్రామాలు ప్రతి రంగంలో కూడా అభివృద్ధి చెందడమే లక్ష్యంగా పని చేస్తున్నామని నకిరేకల్ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య అన్నారు.బుధవారం మండలంలోని పలు గ్రామాలలో సుడిగాలి పర్యటన చేసి పలు అభివృద్ధి పనులకు శంకుస్తాపనలు ప్రారంభోత్సవాలు నిర్వహించి ఆయా గ్రామాల ప్రజలతో మమేకమై వారి కష్ట సుఖాలను అడిగి తెలుసుకుని అవసరమైన చోట సమస్యల పరిస్కారం కోస ం అధికారులకు పలు సూచనలు చేశారు. చిన్నతుమ్మలగూడెం గ్రామంలో రూ.10లక్షల వ్యయంతో నిర్మించనున్నపలు సిసి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన , అదే విధంగా రూ.10 లక్షలతో నిర్మించిన గ్రంధాలయాన్ని ఆయన ప్రారంభించారు.అనంతరం తొండల్‌వాయి గ్రామంలో రూ.15 లక్షల వ్యయంతో నిర్మించనున్న పలు సిసి రోడ్డు పనులకు, నెమ్మాని గ్రామంలో రూ.15 లక్షల వ్యయంతో నిర్మించనున్న సిసి రోడ్డు పనులకు, రూ.25 లక్షల వ్యయంతో నిర్మించనున్న గ్రామ పంచాయితీ భవనానికి ఆయన స్థానిక ఎంపిపి సూదిరెడ్డి నరేందర్ రెడ్డి తో కలిసి శంకుస్థాపన చేశారు.అనంతరం గ్రామాల్లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ ప్రజల సంక్షేమమే ధ్యేయంగా నిరంతరం కృషి చేస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్ అడుగుజాడల్లోనే తాను నడుస్తూ నియోజకవర్గ అభివృద్ధికి కట్టుబడి ఉన్నానని, ఇప్పటివరకు ఎలాంటి మచ్చలేకుండా రెండుసార్లు నియోజకవర్గ శాసనసభ్యునిగా ఎన్నికై అభివృద్ధి పరుస్తున్నానని దనిని ప్రజలు గమనిస్తున్నారని ఆయన అన్నారు.అన్ని రంగాలలో సంపూర్ణ అభివృద్ధి సాధించేందుకు ముఖ్యమంత్రిగా కేసీఆర్‌కు పట్టం కట్టాలని ఆయన ప్రజలను కోరారు.కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ తపాలా ఉద్యోగుల సమ్మెతో స్తంభించిన తపాల సేవలు

పెన్‌పహాడ్, అక్టోబర్ 4, ప్రభాతవార్త:



గ్రామీణ తపాల ఉద్యోగులు తమ సమస్యల పరిష్కారానికి చేపట్టిన ఒకరోజు సమ్మెలో భాగంగా బుధవారం గ్రామాల్లో తపాల సేవలు స్తంభించాయి సమ్మెలో భాగంగా పట్టణంలోని సూపరిడెంట్ కార్యాలయం ఎదుట గ్రామీణ తపాల ఉద్యోగులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఏజీడీఎస్‌యు డివిజన్ కార్యదర్శి, పీజెఎస్‌సీ డివిజన్ కన్వీనర్ నాగరాజు మాట్లాడుతూ గ్రామీణ తపాలా ఉద్యోగుల సమస్యల పట్ల కేంద్ర ప్రభుత్వం పోస్టల్ డిపార్మెంట్ ఉద్యోగ వ్యతిరేక విధనాలను అవలంబించి గ్రామీణ తపాల ఉద్యోగుల చేత వెట్టివాకిరి చేయించుకుంటుందని తెలిపారు. అందుకే దశలవారీగా ఎన్‌యుజీడీఎస్, ఏఐ జీడీఎస్‌యు పీజేసీ ఆద్వర్యంలో దశలవారీగా నిరసన తెలిపి ఒక రోజు సమ్మెను కేంద్ర సంఘం పిలుపుమేరకు నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఓ. లింగయ్య, సత్యం, గోపి, మంగ్త, పుల్లయ్య, మల్లయ్య, సందీప్, సోనియా, రమ్యశ్రీ, నౌసిన్, స్వాతి, సౌమ్య, దివ్య, సికిత, పాల్గొన్నారు.

# మహిళను దూషించిన ఎమ్మెల్యే భేషరతుగా క్షమాపణ చెప్పాలి

మిర్యాలగూడ రూరల్, అక్టోబర్ 4 ప్రభాతవార్త



వేములపల్లి మండలం శెట్టిపాలెం గ్రామానికి చెందిన గౌడ మహిళను అసభ్య పదజాలతో దూషించిన మిర్యాలగూడ ఎమ్మెల్యే భాస్కర్‌రావు భేషరత్తుగా క్షమాపణ చెప్పాల్సని మిర్యాలగూడ యువజన కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు షేక్ అజారుద్దీన్ డిమాండ్ చేశారు. అనంతరం అయన మాట్లాడుతూ 9 ఏళ్ల పరిపాలనలో ఏ ఒక్క సంక్షేమ పథకం అమలు చేయకుండా ప్రజలను మభ్యపెట్టి ఓట్ల కోసం చేస్తున్నటువంటి ఎమ్మెల్యే మానవత్వం లేకుండా ప్రజల ఓట్లతో గెలిచి సామాన్య ప్రజలను ఎస్‌సి,ఎస్‌టి, బిసి, మైనార్టీ వర్గాలను ప్రతిసారి కించపరుస్తున్నాడన్నారు. రాబోయే ఎన్నికల్లో ఎమ్మెల్యేకు తగిన గుణపాఠం చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ పట్టణ ఉపాధ్యక్షులు షేక్ సికిందర్, సురేష్, అబ్దుల్లా, విష్ణు, చంటి, అరవింద్‌రెడ్డి, నవీన్, జమీర్, నవీన్, రవినాయక్, సైదులు, భాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులను ప్రారంభించిన మండలి చైర్మన్ గుత్తా, ఎమ్మెల్యే భాస్కర్‌రావు

మిర్యాలగూడ రూరల్, అక్టోబర్ 4 ప్రభాతవార్త



మిర్యాలగూడ మండలం నూతన గ్రామపంచాయతీ ఏర్పడిన తదుపరి బుధవారం పలు అభివృద్ధి పనులకు తెలంగాణ రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే భాస్కర్‌రావులు ప్రారంభించారు. అనంతరం రూ.21లక్షల నిధులతో సుబ్బారెడ్డిగూడెంలో ఏర్పాటు చేసిన నూతన గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించారు. రూ.30లక్షల నిధులతో నిర్మించిన యాద్గార్‌పల్లి, సుబ్బారెడ్డిగూడెం బిటి రోడ్డును ప్రారంభించారు. సుబ్బారెడ్డిగూడెం-సైదులుగుడి వరకు రూ.30లక్షల నిధులతో నిర్మించిన బిటిరోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. సుబ్బారెడ్డిగూడెం నుండి సోమప్ప గుడి వరకు రూ.20లక్షల వ్యయంతో నిర్మించనున్న రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పల్లెలను అభివృద్ధి పథకంలోకి తీసుకొచ్చేందుకు, బంగారు తెలంగాణ నిర్మాణం కోసం ప్రభుత్వం విశేష కృషి చేస్తుందన్నారు. కోట్ల రూపాయల నిధులతో గ్రామాలను అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తున్న ఘన బిఆర్‌ఎస్ ప్రభుత్వాన్నిదేనన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆగ్రోస్ చైర్మన్ తిప్పన విజయసింహారెడ్డి, జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, ఎంపిపి నూకల సరళహన్మంతరెడ్డి, ఎంపిడిఒ గార్లపాటి జ్యోతిలక్ష్మి, ఎఎంసి చైర్మన్ బుచ్చయ్య, బిఆర్‌ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మట్టపల్లి సైదులుయాదవ్, సర్పంచ్ గజ్జెల జయమ్మకోటిరెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ వెలిశెట్టి రామకృష్ణ, ఎంపిటిసి వెలిశెట్టి వీరవేణి,గడగోజు ఏడుకొండలు, ఎంపిఒ వీరారెడ్డి, పిఆర్ ఎఇ చిల్లంచర్ల ఆదినారాయణ, సర్పంచ్ బీసం వెంకన్న, పంచాయతీ కార్యదర్శి జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

# ఇద్దరు వ్యక్తులు బైండోవర్

మోటకొండూర్ ప్రభాతవార్త:

మండల కేంద్రంలో భూతగాదాల కారణంగా మండల కేంద్రానికి చెందిన ఇద్దరి వ్యక్తుల మధ్య తరచూ భారీ ఘర్షణ జరుగుతుండడంతో ఎలక్షన్ దృష్టిలో పెట్టుకొని శాంతి భద్రతలకు విఘాతం కలుగుతుందని భావిస్తూ ముందస్తు చర్యల్లో భాగంగా బుధవారం పోలీసులు ఇద్దరిని అదుపులోకి తీసుకుని సబ్ రిజిస్టర్ తహసిల్దార్ శాంతి లాల్ ఎదుట బైండోవర్ చేశారు.

## ఎమ్మెల్యే భాస్కర్‌రావు వైఖరి గర్హనీయం

మిర్యాలగూడ క్రైం, అక్టోబర్ 4 ప్రభాతవార్త



బాధ్యతాయుతమైన ప్రజాప్రతినిధిగా వ్యవహరిస్తున్న మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అహంకారంతో మతిసింతం కోల్పోయి మహిళలనే విచక్షణ లేకుండా బూతులు తిట్టడం గర్హనీయమని మిర్యాలగూడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తలకొప్పుల సైదులు అన్నారు. బుధవారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అయన మాట్లాడుతూ వేములపల్లి మండలం శెట్టిపాలెం గ్రామలంలో బలహీనవర్గాలకు చెందిన మహిళా ప్రభుత్వ పథకాల లబ్ధిపై అడిగినందుకు నాఅన దుర్భాషలాడడం అయన విజ్ఞతకే తగునన్నారు. మహిళా సమాజానికి బహిరంగ క్షమాపణ చెప్పి ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలన్నారు. లేకుంటే కాంగ్రెస్ అధ్వర్యంలో దిష్టిబొమ్మలు దగ్ధం చేయడంతో పాటు గ్రామాల్లో అయన పర్యటనలు అడ్డుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలోన పట్టణ కాంగ్రెస్ వర్కింగ్ కమిటి అధ్యక్షులు పొదిల వెంకన్నయాదవ్, ఎస్‌సిసెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నర్సింగ్ వెంకటేశ్వర్లు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు బసవయ్యగౌడ్, సీనియర్ నాయకులు అవుల బక్కారెడ్డి, నీరుకంటి నారాయణ, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు షేక్ ఇమ్రాన్, ఎఐఎన్‌టియుసి పట్టణ అధ్యక్షుడు చాంద్‌పాషా, కొండా జోష్‌గౌడ్, నూకపంగ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ హాయంలోనే గ్రామాల అభివృద్ధి

భూదాన్ పోచంపల్లి ప్రభాతవార్త:

బీఆర్ఎస్ హాయంలోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమవుతుందని భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి అన్నారు. బుధవారం భూదాన్ పోచంపల్లి మండల పరిధిలోని సాయి నగర్, పెద్ద రావులపల్లి, జగత్ పల్లి, పిల్లాయిపల్లి, దేశ్ముఖి గ్రామాలలో గ్రామపంచాయతీ భవనాల ప్రారంభం, సిసి రోడ్లు, కమ్యూనిటీ భవనాలకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు చేస్తున్న అభివృద్ధి పనులు దేశంలోనే ఆదర్శంగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. అనంతరం గ్రామీణ ప్రాంత యువతకు క్రీడా సామాగ్రి కిట్లను పంపిణీ చేశారు.ఎంపీపీ ప్రభాకర్ రెడ్డి, జడ్పిటిసి కోట పుష్పలత మల్లారెడ్డి, వైస్ ఎంపీపీ పాక వెంకటేష్ యాదవ్, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు సామ రవీందర్ రెడ్డి, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షురాలు బత్తుల మాధవి శ్రీశైలం గౌడ్, పిఏసిఎస్ చైర్మన్ భూపాల్ రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పాటి సుధాకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి చిలువేరు బాల నరసింహ, -రావుల శేఖర్ రెడ్డి, సర్పంచులు శోభ దాను గౌడ్,బాలమణి సుదర్శన్, నోముల హరీష్ యాదవ్, దుర్గం స్వప్న నరేష్ పాల్గొన్నారు.





## ఆలేరు బంద్‌ను విజయవంతం చేయండి

ఆలేరు, అక్టోబర్ 4, ప్రభాతవార్త:



ఆలేరును రెవెన్యూ డివిజన్‌గా ప్రకటించాలని డిమాండ్ చేస్తూ గురువారం నాడు నిర్వహిస్తున్న ఆలేరు బంద్‌ను విజయవంతం చేయాలని ఆలేరు రెవెన్యూ డివిజన్ పోరాట కమిటీ కన్వీనర్ వసుపునూరి వీరేశం కోరారు. బుధవారం సాయంత్రం బందును పాటించాలని కోరుతూ బైక్ ర్యాలీ నిర్వహించారు. విద్య, వాణిజ్య, వ్యాపార సంస్థలు, బ్యాంకులు స్వచ్ఛందంగా బంద్‌ను పాటించి మద్దతు తెలిపాలని కోరారు. ఈ కార్యక్రమంలో మొరిగాడి చంద్రశేఖర్, రాచకొండ జనార్దన్, చెక్క వెంకటేష్, తుంగ కుమార్, కల్లేపు అద్వయ్య, సలీం, కామిటికారి అశోక్, మొరిగాడి శ్రీశైలం, పేరపు రాములు బాండే, రవి, దువటి వెంకటేష్, కట్టా సింహారెడ్డి, ఖుర్షీద్ పాషా, చింతకింది కృష్ణ, పద్మ సుదర్శన్, భోగ సంతోష్, అంజిబాబు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ సహాయ న్యాయవాదిగా పెద్దబోయిన శ్రీనివాస్ నియామకం

నిడమనూరు, అక్టోబర్ 4 ప్రభాతవార్త



నిడమనూరు సివిల్ కోర్టులో త్రిపురారం మండల పరిధిలోని బొర్రాయపాలెం గ్రామానికి చెందిన న్యాయవాది పెద్దబోయిన శ్రీనివాస్‌ను ప్రభుత్వ సహాయ న్యాయవాదిగా రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి తిరుపతి నియామక పత్రాన్ని బుధవారం శ్రీనివాస్‌కు అందజేశారు. పెద్దబోయిన శ్రీనివాస్ నియామకం పట్ల బార్ అసోసియేషన్ కార్యదర్శి ఉన్నం చిన్నవీరయ్య, బొల్లం శ్రీను, రాజు, అరుణ్‌కుమార్, రాజు, పొందిల్ల శ్రీను, మట్టయ్య, కోటేశ్వర్‌రెడ్డి, రఘురాంరావు, సత్యనారాయణ, ఐవిఆర్, కోర్టు సిబ్బంది, న్యాయవాదులు తదితరులు అభినందనలు తెలిపారు.

## బిసి సంక్షేమ సంఘం అధ్వర్యంలో ఎమ్మెల్యే దిష్టిబొమ్మ దగ్ధం

మిర్యాలగూడ క్రైం, అక్టోబర్ 4 ప్రభాతవార్త

మిర్యాలగూడ నియోజకవర్గంలోని వేములపల్లి మండలం శెట్టిపాలెం గ్రామంలో జరిగినటువంటి ఒక కార్యక్రమంలో మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు బిసి మహిళపై చేసినటువంటి అనుచిత వ్యాఖ్యలకు, అసభ్య పదజానికి నిరసనగా బుధవారం బిసి సంఘాల అధ్వర్యంలో పట్టణంలోని మహాత్మజ్యోతిరావుపూలే విగ్రహం నుండి ఎమ్మెల్యే దిష్టిబొమ్మతో శవయాత్రగా బస్టాండ్ వరకు వెళ్లి అక్కడ ఎమ్మెల్యే దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు పోగుల సైదులుగౌడ్, సరికొండ రుషికేశ్వర్‌రాజు, రాష్ట్ర వర్కింగ్‌ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్, శివరామకృష్ణ, జానపాటి రవి, బంటు వెంకటేశ్వర్లు, మండల అధ్యక్షుడు కొండా జోష్‌గౌడ్, నర్సింహ్మ తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

**పెన్‌పహాడ్, అక్టోబర్ 4, (ప్రభాతవార్త):**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ నెమ్మాది బిక్షం, జెడ్పీటీసీ మామిడి అనిత అంజయ్య అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలకు క్రీడా సామాగ్రిని అందించి మాట్లాడారు. ముఖ్యమంత్రి కేసీఆర్ సారధ్యంలో రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి ప్రోద్బలంతో మండలాన్ని అభివృద్ధి చేస్తున్నామని అందులో బాగంగానే ప్రతి గ్రామానికి క్రీడ సామాగ్రిని అందిస్తున్నామని తెలిపారు. అనంతరం బతకమ్మ పండుగ సందర్భంగా ప్రభుత్వం విడుదల చేసిన చీరలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి రాపంతి, ఇంచార్జి ఎంపీటీసీ బాణాల శ్రీనివాస్, పీఏసీఎస్ చైర్మన్ వెన్న సీతారాంరెడ్డి, ఎంపీఓ నరేస్, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు పంచాయియతీ కార్యదర్శులు పాల్గొన్నారు.






# ఉచిత వైద్య శిబిరానికి స్పందన

**పెన్‌పహాడ్, అక్టోబర్ 4, (ప్రభాతవార్త):**
మండల పరిధిలోని సింగారెడ్డిపాలెం గ్రామంలో గ్రామపంచాయితీ కార్యాలయం వద్ద బుధవారం తెలంగాణ స్టేట్ ఆల్ సీనియర్ సిటీజన్స్ అసోసియేసన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. కాగా ఈ వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. కామినేని వైద్య విజ్ఞాన సంస్థ నార్కెట్‌పల్లి వైద్య కళాశాల డాక్టర్లు కళ్ల పరీక్షలు, గుండె, కిడ్నీ, షుగరు బీపీ ఇతర సమస్యలన్నిటిపై పరీక్ష నిర్వహించారు. ఈ శిబిరానికి 130 మందికిపైగా రోగులు హాజరు కావడం జరిగింది. ఎలాంటి డబ్బులు వసూలు చేయబడవని ఇతర ఆపరేషన్లు కూడా అవసరమైన వారికి హాస్పిటల్‌కు తీసుకెళ్లి ఉచితంగా ఎలాంటి రుసుము లేకుండా ఆపరేషన్ చేయించడబుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు ఇద్దరు సిస్టర్స్ రావడం జరిగింది. ఈ కార్యక్రమంలో టాస్కా జిల్లా అధ్యక్షులు నారాయణ రామచంద్రారెడ్డి, ప్రధాన కార్యదర్శి గుడుగుంట్ల విద్యాసాగర్, పట్టణ ప్రధాన కార్యదర్శి మహంకాళి సోమయ్య, ఉపాధ్యక్షులు కందిబండ సూరయ్య, గ్రామశాఖ అధ్యక్షులు రౌతులింగారావు, డాక్టర్లు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



# పెండింగ్ బిల్లులను వెంటనే అందించాలి

**పెన్‌పహాడ్, అక్టోబర్ 4, (ప్రభాతవార్త):**



మధ్యాహ్నం బోజన కార్మికులకు పెండింగ్‌లో ఉన్న బిల్లులను వెంటనే చెల్లించాలని ఆ సంఘం మండల అధ్యక్షురాలు షేక్ అమ్మాని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలో నిర్వహిస్తున్న నిరవదిక సమ్మె 7వ రోజుకు చేరుకోగా సమ్మెలో పాల్గొని మాట్లాడారు. విద్యార్థులకు మెనును నిత్యవసర సరుకుల ధరల ప్రకారం అందించాలని కోరారు. గుర్తింపు కార్డులను అందించాలని వంటకు కావలసిన గ్యాసును సరఫరా చేయాలని యూనిఫామ్ అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నీలకంఠం, సరస్వతి, శ్రావణి, మానస, నాగలక్ష్మీ, ఎల్లమ్మ, దనలక్ష్మీ, గోవిందమ్మ, లీలమ్మ, సీతమ్మ, స్వాతి, భద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

# బతుకమ్మ చీరల పంపిణీ చేసిన బిఆర్ ఎస్ నాయకులు

**సూర్యాపేట అక్టోబర్ 04 (ప్రభాతవార్త):**
మహిళా సంక్షేమం కోసం పనిచేస్తున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంసూర్యాపేట జిల్లాలో కనీవినీ ఎరుగని రీతిలో అభివృద్ధి. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గత తొమ్మిదేళ్ళ నుండి దసరా పండుగ సందర్భంగా మహిళలకు బతుకమ్మ చీరలను అందజేస్తుందని బిఆర్ ఎస్ పార్టీ జిల్లా నాయకులు గండూరి క్రపాకర్ అన్నారు. స్థానిక 45 వ వార్డు నందు గండూరి జానకమ్మ వాటర్ ప్లాంట్ వద్ద జరిగిన బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని వార్డు మహిళలకు బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ సూర్యాపేట జిల్లా లో మంత్రి జగదీష్ రెడ్డి నాయకత్వంలో కనీవినీ ఎరుగని రీతిలో అభివృద్ధి జరుగుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళల కోసం కళ్యాణ లక్ష్మి పథకం, ఆసరా పెన్షన్ లు, కెసిఆర్ కిట్ వంటి పథకాలు అమలు చేస్తుందని అన్నారు. మహిళల సంరక్షణ కోసం షీటీమ్ లు, భరోసా కేంద్రాలను ఏర్పాటు చేసిందని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు అధికారి ఉపేంద్రా చారి, ఆర్ పి విజయ, వార్డు అధ్యక్షులు కుక్కడపు సాలయ్య, భిక్షం, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.



# ఆశ కార్యకర్తల సమస్యలు పరిష్కరించాలని మోకాళ్లపై నిరసన



**పెన్‌పహాడ్, అక్టోబర్ 4, (ప్రభాతవార్త):**
ఆశా కార్యకర్తల సమస్యలు పరిష్కరించాలని నిర్వహిస్తున్న నిరవధిక సమ్మె బుధవారం పదవ రోజుకు చేరుకోగా సమ్మెలో బాగంగా మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఎదుట ఆశా కార్యకర్తలు మోకాళ్లపై నిలబడి వినూత్నంగా నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అద్యక్షురాలు గోవర్ధనమ్మ, ఇందిరా సుజాత నాగలక్ష్మీ, రాణి, రజిత, భద్రమ్మ, సైదమ్మ, లక్ష్మీలలిత తదితరులు పాల్గొన్నారు.

# సమన్వయంతో పనిచేయాలి

**మోతె, అక్టోబర్ 4, (ప్రభాతవార్త):**



అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని ఎంపీపీ ఎం. ఆశా తెలిపారు. బుధవారం మండల కేంద్రంలోని శ్రీ శక్తి భవన్‌లో జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో మాట్లాడారు. అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు. మండలంలో మూడు నెలల కాలంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలపై అధికారులు నివేదికలు చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ పి. పుల్లారావు, తాసిల్దార్ ప్రకాస్‌రావు, ఎంపీడీఓ వెంకటాచారి, ఎంపీఈఓ హరిసింగ్‌నాయక్, వివిధ శాఖల అధికారులు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, కార్యదర్శులు పాల్గొన్నారు.

# ఇంటింటికి మంచినీటి క్యాన్లు పంపిణీ

**ఆలేరు, అక్టోబర్ 4, (ప్రభాతవార్త):**



ఆలేరు మున్సిపల్ పరిధిలో పలు వార్డులలో బీర్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆలేరు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం ఇంచార్జి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల ఐలయ్య సహకారంతో బుధవారం రోజున పట్టణ అధ్యక్షులు ఎంఎ ఏజాజ్ అధ్యక్షతన ఇంటింటి మంచినీటి క్యాన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎగ్గిడి శ్రీశైలం, మల్లయ్య, బీదని బాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయిలో ఎంపికైన విద్యార్థికి సన్మానం

**ఆలేరు, అక్టోబర్ 4, (ప్రభాతవార్త):**
యాదాద్రి బువనగిరి ఉమ్మడి నల్గొండ జిల్లా స్థాయిలో ఎస్‌జీఎఫ్ అండర్ 17 బాలికల ఖోఖో విభాగం సెలక్షన్‌లో ఆలేరు మండల కేంద్రం శారజీపేట గ్రామం నుండి స్థానిక జెడ్‌పిహెచ్‌ఎస్ చదువుతున్న విద్యార్థినికే స్పందన రాష్ట్రస్థాయిలో ఎంపిక ఇవ్వడంతో హర్షం వ్యక్తం చేస్తూ బుధవారం రోజున గ్రామసర్పంచ్ బండ పద్మ పర్వతాలు శాలువాతో మెమోతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో విద్యా కమిటీ చైర్మన్ ఆడెపు రామనర్సయ్య, ప్రధానోపాధ్యాయులు టి. జ్యోతి, రాజు, ఉపాధ్యయ బృందం పీఈటీ జోసెఫ్‌ను, విద్యార్థిని స్పందనను తదితరులు అభినందించారు.



# మదర్‌డైయిరీ సొసైటీపై అసత్య ప్రచారం మానుకోవాలి

**ఆలేరు, అక్టోబర్ 4, (ప్రభాతవార్త):**
ఆలేరు నార్మల్ మదర్‌డైయిరీ సంస్థపై కాంగ్రెస్ నాయకులు చేసిన అసత్య ప్రచారాలు మానుకోవాలని పాల సంఘం చైర్మన్లు మైదం, రంగమ్మ, పసుల సతీష్‌రెడ్డి విమర్శించారు. పట్టణ కేంద్రంలోని ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మదర్‌డైయిరీని శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్న మంత్రి జగదీష్‌రెడ్డి, ఎమ్మెల్యే గొంగిడి సునీత, మదర్‌డైయిరీ చైర్మన్ లింగాల శ్రీకర్‌రెడ్డిలపై విమర్శలు చేయడం సిగ్గు చేట న్నారు. దానా కంటె నీలు ఎవరి హాయంలో మూత పడ్డా యో తెలుసుకొని మాట్లా డాలన్నారు. రైతులకు సకాలంలో పాల బిల్లు లు చెల్లిస్తున్నారన్నారు. మదర్‌డైయిరీపై అర్థరహిత ఆరోపనలు చేస్తే చూస్తూ ఊరు కోమనా న్నారు.పాల సంఘంచై ర్మన్‌లుసురేస్, సురేస్, మదు, బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన పేదలకు అందాలి



**ఆత్మకూరు(ఎం) ప్రభాతవార్త:**

మండల కేంద్రంలో తహసిల్దార్ ఆఫీస్ ముందు జరిగిన ధర్నా కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఉప్పల ముత్యాలు ముఖ్యఅతిధిగా హాజరై మాట్లాడుతూ.. నీళ్లు, నిధులు, నీయామకాలతో ఏర్పడిన తెలంగాణ ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు గృహలక్ష్మి, బీసీ బందు, పెన్షన్లు, రేషన్ కార్డులు, అర్హులైన పేదలందరికీ అందాలని, దళిత బంధు ఆత్మకూరు మండలంలో ఉన్న దళితులందరికీ ఇవ్వాలని, రైతులకు రుణమాఫీ రైతులందరికీ వర్తింపజేయాలని, లావణ్య పట్టా ఉన్న రైతులకు రెన్యువల్ చేయకుండా ఆపుతున్నారు. అది సరైనది కాదని, వారికి కూడా రెన్యువల్ చేయాలని, తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన కానుండి 2018 నవంబర్ వరకు రుణం తీసుకున్న రైతులందరికీ కేసీఆర్ ప్రభుత్వం మాఫీ చేస్తారని హామీ ఇచ్చిందని, కానీ అందరి రైతులకు రుణమాఫీ కాలేదు. వారికి కూడా రుణమాఫీ పూర్తిగా చేయాలని సిపిఐ పార్టీ పక్షాన డిమాండ్ చేశారు. యాదాద్రి భువనగిరి జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి సరిగంజి వీరస్వామి మాట్లాడుతూ.. ప్రభుత్వం నుండి ఇచ్చే సంక్షేమ పథకాలు బిఆర్ఎస్ పార్టీ కార్యక్రమం లాగా, పార్టీ ఇచ్చే సంక్షేమ పథకాలు బీఆర్ఎస్ పార్టీ కార్యక్రమం లాగా, పార్టీ కార్యకర్తలకే కాకుండా అర్హులైన వారికి ప్రమేయం లేకుండా అధికారుల ద్వారా అర్హులైన పేదలందరికీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి జల్ది రాములు, సహాయ కార్యదర్శి మారుపాక వెంకటేష్, సుల్తాన్ పురుషోత్తం, సోలిపురం లింగారెడ్డి, కలవల నరసయ్య, సిపిఐ మండల నాయకులు పంజాల వెంకటేష్, అంబోజ రాములు, తాళ్లపెల్లి నరసయ్య, సంఘపాక కృష్ణయ్య, కొమ్ము కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

# 20వేల ఉద్యోగాలతో మెగా డీఎస్సీ నిర్వహించాలిని కెసిఆర్ దిష్టి బొమ్మ దగ్ధం



**సూర్యాపేట అక్టోబర్ 04 ప్రభాతవార్త:**

సూర్యాపేట జిల్లా కేంద్రంలోని పాత బస్ స్టాండ్ ఆవరణలోని కోర్టు వద్ద 20వేల ఉద్యోగాలతో మెగా డీఎస్సీ నిర్వహించాలిని పి. డి. ఎస్. యు సూర్యాపేట సూర్యాపేట జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సీఎం కెసిఆర్ దిష్టి బొమ్మ దగ్ధం చేయడం జరిగింది. ఈ సందర్భంగా పి. డి.ఎస్.యు సూర్యాపేట జిల్లా అధ్యక్షులు పోలెబోయిన కిరణ్ మాటలాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ 9 ఏళ్ల పాలనలో విద్యార్థులు, నిరుద్యోగులు అడుగడుగునా దగ, మోసానికి గురయ్యారు. అసెంబ్లీ సాక్షిగా ముఖ్యమంత్రి కేసీఆర్ 13వేల ఉపాధ్యాయ ఉద్యోగాలతో నోటిఫికేషన్ ఇస్తానని ప్రకటించి, నేడు ఆ మాట కూడా నిలుపుకోకుండా కేవలం 5వేల ఉద్యోగాలతో నోటిఫికేషన్ ఇచ్చారు. అనేక జిల్లాల్లో ఉద్యోగాలు లేవని నోటిఫికేషన్ లో చూపించారు. దీంతో అనేకమంది నిరుద్యోగులు తీవ్రమైన నిరాశ నిస్పృహాలకు గురైనారు. పరీక్ష రాసి ఉపాధ్యాయ వృత్తిని చేపట్టాలని కలలుగన్న అనేకమంది నోటిలో మట్టి కొట్టినట్లు రాష్ట్ర ప్రభుత్వ చర్యలు ఉన్నాయి. అనేక పాఠశాలలో ఉపాధ్యాయ కొరత ఉంది. ఒక్క ఉపాధ్యాయుడితో నడిచే పాఠశాలను కూడా నేడు రాష్ట్రంలో ఉంది.తెలంగాణ రాష్ట్రంలో కనీసం 20వేల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని ఉపాధ్యాయ సంఘాలు, విద్యార్థి సంఘాలు లెక్కలతో సహా వివరిస్తున్నాయి. ఉపాధ్యాయ పోస్టుల సంఖ్యను పెంచడం అంటే కేవలం ఉద్యోగాలు ఇవ్వడం మాత్రమే కాదని అవి ప్రభుత్వ పాఠశాలల బలోపేతం కోసం కూడా ఉపయోగపడతాయని అభిప్రాయపడుతున్నాము. కావున తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన డిస్కి డి.ఎస్.సి నోటిఫికేషన్ ను వెంటనే సవరించి, కనీసం 20వేల ఉద్యోగాలతో నోటిఫికేషన్ ను ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాము. డీఎస్సీ అభ్యర్థులు చేస్తున్న న్యాయమైన పోరాటానికి ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పి. డి. ఎస్. యు)సంపూర్ణమైన మద్దతు తెలియజేస్తుంది.9 సంవత్సరాల కాలంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ప్రతి నోటిఫికేషన్ లో డొల్లతనం స్పష్టంగా కన్పిస్తుంది.ప్రకటించిన ప్రతి నోటిఫికేషన్ కోర్టులో పెండింగ్ లో ఉండడం, లేకుంటే తక్కువ ఉద్యోగాలతో నోటిఫికేషన్లు ఇవ్వడం పరిపాటిగా కొనసాగింది. దీంతో ఈ రాష్ట్ర ప్రభుత్వానికి ఉద్యోగాలు ఇవ్వాలనే చిత్తశుద్ధి లేదని అర్థమవుతుంది. అందుకే కెసిఆర్ ప్రభుత్వ నిరుద్యోగ వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా నిరుద్యోగ యువత పెద్ద ఎత్తున పోరాడాలని పిలుపునిస్తున్నాము అని అన్నారు. ఈ కార్యక్రమంలో పి. డి. ఎస్. యు జిల్లా నాయకులు పుల్లూరి సింహాద్రి, పిడమర్తి భరత్, ఎస్. కే రహీం, వేణు, ప్రశాంత్, సాయి, సన్నీ, చందు, గోపీచంద్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

# గృహలక్ష్మి పథకంలో డబుల్ బెడ్ రూమ్ కేటాయింపులలో అక్రమాలను అరికట్టాలి



**సూర్యాపేట అక్టోబర్ 04 ప్రభాతవార్త:**

గృహలక్ష్మి డబుల్ బెడ్ రూమ్ కేటాయింపులలో అధికార పార్టీ నాయకులు జరిపిన అక్రమాలను అరికట్టాలని తెలంగాణ జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సూర్యాపేట నియోజకవర్గ ఇన్చార్జి ధర్మార్జున్ డిమాండ్ చేశారు డబుల్ బెడ్ రూమ్ అక్రమాలను అరికట్టాలని అర్హులైన పేదలందరికీ గురు లక్ష్మి పథకం వర్తింప చేయాలని డిమాండ్ చేస్తూ ఈరోజు తెలంగాణ జన సమితి ఆధ్వర్యంలో స్థానిక జిల్లా కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహించి అనంతరం జిల్లా కలెక్టరేట్ అడ్మినిస్ట్రేషన్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ కు వినతి పత్రం సమర్పించడం జరిగింది. అనంతరం ధర్మార్జును మాట్లాడుతూరాష్ట్ర ప్రభుత్వం ఎంతో గొప్పగా ప్రచారం చేసుకున్న డబుల్ బెడ్ రూమ్ పథకం ఇల్లు లేని నిరుపేదలకు ఎంతో ఆశని కల్పించింది కానీ ఆ పేరుతో ఓట్లు వేయించుకొని చేతులెత్తే సి మళ్లీ ఎన్నికల్లో లబ్ధి పొందుట కొరకు గృహలక్ష్మి పేరుతో సరికొత్త నాటకానికి తెరలేపింది అని దర్మార్జున్ విమర్శించారు. అర్హులైన పేదలకు ఇల్లు ఇవ్వకుండా అధికార పార్టీ నాయకులు అనుచర గణానికి ఇల్లు కేటాయిస్తూ గ్రామాలలో తమ ఆధిపత్యాన్ని నిలబెట్టుకోవడానికి ప్రయత్నం చేస్తున్నారు ఫలితంగా అసలైన అర్హులు నష్టపోతున్నారు కావున అర్హులైన పేదలందరికీ గృహలక్ష్మి పథకం వర్తింపజేయాలని ఆయన కోరారు.డబల్ బెడ్ రూం ఎంపిక పారదర్శకంగా జరగలేదని దర్మార్జున్ ఆరోపినీ చారు. డ్రా తీసే సమయంలో స్టేజి మీద ఆయా వార్డుల కౌన్సిలర్ లను అధికారులు అనుమతించడంతో ఎంపిక నిష్పాక్షికంగా జరగలేదని జిల్లా కలెక్టర్ వేదిక మీద లేకపోవడం, మున్సిపల్ కమీషనర్ ఆధ్వర్యంలో డ్రా జరగడం తో పలు అనుమానాల కు తావిస్తున్నది కౌన్సిలర్ లు ప్రభావితం చేశారని దర్మార్జున్ ఆరోపించారు కలెక్టర్ ఆధ్వర్యంలో తిరిగి డ్రా నిర్వహించాలని ధర్మార్జున్ కోరారు.ఈ కార్యక్రమంలో జనసమితి రాష్ట్ర కమిటి సభ్యులు గట్ల రమా శంకర్, పట్టణ పార్టీ అధ్యక్షులు బంధన్ నాయక్ ఎస్సి సెల్ జిల్లా కన్వీనర్ బచ్చలకూరి గోపి , మైనార్టీ సెల్ జిల్లా కన్వీనర్ రఫీ విద్యార్థి జన సమితి జిల్లా అధ్యక్షులు బొమ్మ గాని వినయ్ గౌడ్ ఉపాధ్యక్షులు ఈశ్వర్ సింగ్ ఆత్మకూర్ మండల పార్టీ అధ్యక్షులు కొల్లు కృష్ణా రెడ్డి, చివ్వెంల మండల పార్టీ అధ్యక్షుడు సుమన్ నాయక్, సూర్యాపేట మండల పార్టీ కోఆర్డినేటర్ వల్కి రాజు, ఎస్టీ సెల్ జిల్లా కార్యదర్శి జాతోతు శ్రీను, పట్టణ నాయకులుదొన్వాన్ కృష్ణ, ఫరేద్ ,గండమల్ల మహేష్,లక్ష్మి పార్వతమ్మ, లలిత తదితరుల పాల్గొన్నారు.

# క్రీడాకారులకు స్పోర్ట్స్ కిట్స్ పంపిణి.

**సూర్యాపేట అక్టోబర్ 04 ప్రభాతవార్త:**



తెలంగాణ ప్రభుత్వము క్రీడా కారులలో నైపుణ్యము పెంపొందించుటకు గాను క్రీడా ప్రాగణంలు కట్టించి స్పోర్ట్స్ కిట్స్ పంపిణి చేయుట జరుగుతుంది అని జిల్లా అదనపు కలెక్టర్ ( లోకల్ బాడీస్) చౌక్కా ప్రియాంక ,మున్సిపల్ ఛైర్పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ అన్నారు.బుధ వారం రోజున పట్టణంలోని వార్డు నెంబర్ 9,12,29 ల నందు క్రీడాకారులకు కిట్స్ పంపిణి చేశారు.ఇట్టి కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ పి.రావ జాను జుల రెడ్డి,కౌన్సిలర్ లు బచ్చల కూరి శ్రీనివాస్,అనంతుల యాదగిరి,చింతల పాటి భరత్ మహాజన్,క్రీడాకారులు పాల్గొన్నారు.

## యాద్రాద్రి భువనగిరి

## వార్త

# పోలింగ్ కేంద్రాలు పరిశీలన

**ఆత్మకూరు(ఎం) ప్రభాతవార్త:**



బుధవారం పోలింగ్ కేంద్రాలు మొరిపిరాల, కాల్వపల్లి, మోదుగుంట, సింగారం, కొరటికల్, పోతిరెడ్డిపల్లి, ఉప్పలపహాడ్, మోదుబావిగూడెం, పరిశీలన చేయడం జరిగింది. పోలింగ్ కేంద్రాలలో కరెంట్, ఫర్నిచర్, వాటర్, ర్యాంపు, టాయిలెట్స్, సదుపాయాలు పరిశీలన చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఈ పీఆర్ సునీత, ఆర్ఐ సీహెచ్.యాదగిరి, సర్పంచులు గణగాని మాధవి, మల్లేశం గౌడ్, మోహన్‌రెడ్డి, బీఎల్ఓ, మౌనిక, ప్రమీల, వరమ్మ, జ్ఞానేశ్వర్, ఆయా స్కూల్‌ల హెడ్మాస్టర్లు, టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

# జనాభా దామాషా ప్రకారం చట్టసభల్లో ముదిరాజులకు సీట్లు కేటాయించాలి

**భువనగిరి ప్రభాతవార్త:**



రాష్ట్రంలో అన్ని రాజకీయ పార్టీలు ముదిరాజు జనాభా దామాషా ప్రకారం చట్ట సభలలో పార్టీ పదవులలో సీట్లు కేటాయించాలని తెలంగాణ ముదిరాజ్ మహాసభ యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. బుధవారం భువనగిరిలో తెలంగాణ ముదిరాజ్ మహాసభ జిల్లా స్థాయి సమావేశం జిల్లా అధ్యక్షులు కొలుపుల హరినాథ్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ.. రాజకీయ, ఆర్థిక, ఉద్యోగ, ఉపాధి రంగాలలో తమ హక్కుల కోసం జిల్లా స్థాయిలో ముదిరాజులతో సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ముందుగ బైక్ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆ ర్యాలీని విజయవంతం చేయాలని కోరారు. ముదిరాజులకు సముచిత స్థానం కల్పించకపోతే రానున్న ఎన్నికలలో తగిన బుద్ధి చెప్తామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ పెంట నరసింహా, జిల్లా మత్స్య పారిశ్రామిక సంఘం చైర్మన్ పాశం సంజయ్ బాబు, జిల్లా రైతు సమన్వయ సమితి అధ్యక్షులు కొలుపుల అమరేందర్, మున్సిపల్ చైర్మన్ ఎనబోయిన ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# రౌడీ షీటర్లను బైండ్ ఓవర్ చేసిన పోలీసులు

**తుర్కపల్లి ప్రభాతవార్త:**



రానున్న అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని తుర్కపల్లి మండలంలో గల రౌడీషీటర్‌లను, అలవాటు పడిన నేరస్తులను, అను మాని తులను, భూమి అక్రమ ఆక్రమి తులను, గ్రామం లో తగాదాలను సృష్టించే వారిని, ప్రజాశాంతికి భంగం కలిగించే వారిని బుధవారం పోలీసులు తహసిల్దార్ వద్ద బైండోవర్ చేసినట్లు ఎస్సై రాఘవేందర్ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజాశాంతికి భంగం కలిగిస్తారని, అన్న అనుమానం ఉన్న వారిని కూడా బైండోవర్ చేసినట్టు తెలిపారు.

# మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పర్కించాలి

**మేళ్ళచెరువు అక్టోబర్ 4 (ప్రభాతవార్త**

మండలకేంద్రమైన మేళ్ళచెరువులో బుధవారం మధ్యాహ్న భోజన కార్మికుల 7వ రోజు సమ్మె, వివిధ రకాల నిరసనల కార్య క్రమాలు నెలకు రూ.18 వేలు వేతనం ఇవ్వాలని, ఇఎస్ఐ, బోనస్, ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని, ప్రభుత్వ గుర్తింపు కార్డులు ఇవ్వాలని కోరుతూ తహసిల్దార్ జ్యోతికు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమాలలో సిఐటియు జిల్లా ప్రతినిధి, సిపిఎం మండల కార్యదర్శి వట్టెపు సైదులు, లక్ష్మమ్మ, అమ్ములు, సైదమ్మ, నబీ, దానయ్య, సునీత, రామయ్య, సీత, బుజ్జి, వీరమ్మ, వెంకమ్మ తోపాటు అన్ని గ్రామాల మధ్యాహ్న భోజన కార్మికులు పాల్గొన్నారు.






## హుజూర్‌నగర్‌లో జనసేన పార్టీ పోటీ

**నేరేడుచర్లటౌన్ అక్టోబర్ 4 (ప్రభాతవార్త**

రానున్న అసెంబ్లీ ఎన్నికలలో హుజూర్‌నగర్ నియోజకవర్గంలో జనసేన పార్టీ పోటీ చేస్తుందని ఆ పార్టీ ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షుడు, హుజూర్‌నగర్ నియోజకవర్గ ఇంచార్జ్ సరికొప్పుల నాగేశ్వరరావు అన్నారు. ఆయన బుధవారం నేరేడుచర్లలో జనసేన పార్టీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించిన అనంతరం నేరేడుచర్ల, పాలకీడు, గరిడేపల్లి మండలాల పార్టీ సభ్యులకు జనసేన పార్టీ సభ్యత్వ కిట్లు పంపిణీ చేసిన సందర్భంగా మాట్లాడుతూ జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ తెలంగాణలో 32 నియోజకవర్గాలలో పోటీ చేయనున్నట్లు, అందులో హుజూర్‌నగర్ నియోజకవర్గంలో కూడా పోటీ చేయ నున్నట్లు ప్రకటించారని తెలిపారు. హుజూర్‌నగర్ నియోజకవర్గం నుండి తాను పోటీ చేయడానికి పవన్ కళ్యాణ్ అవకాశమిచ్చినట్లు ఆయన పేర్కొన్నారు. హుజూర్‌నగర్ నుండి పోటీ చేయడానికి అవకాశం ఇచ్చిన పవన్ కళ్యాణ్‌కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఇప్పటి వరకు తెలంగాణలో ఏ పార్టీ తో పొత్తు లేదని వెల్లడించారు. జనసేన పార్టీ సభ్యులకు ఏ పార్టీకి లేని విధంగా రూ.5లక్షల బీమా సౌకర్యం, ప్రమాదం సంభవిస్తే రూ.50వేల వరకు చికిత్స పొందడానికి బీమా సౌకర్యం ఉంటుందన్నారు. హుజూర్‌నగర్ నియోజకవర్గంలో 1500 క్రియాశీలక సభ్యత్వాలు నమోదు చేసినట్లు వెల్లడించారు. నేడు సుమారు 450 మంది పార్టీ సభ్యులకు కిట్లను పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో జనసేన పార్టీ నాయకులు కాంపల్లి వెంకట్, చెరుకుపల్లి రామలింగం, తోటపల్ల పూర్ణచందర్‌రావు, కొమర్రాజు శ్రీను తదితరులు పాల్గొన్నారు.



## లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో నోటు పుస్తకాలు పంపిణీ

**నేరేడుచర్లటౌన్ అక్టోబర్ 4 (ప్రభాతవార్త**

నేరేడుచర్ల లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం మున్సిపాలిటీపరిధిలోని చింతబండ ప్రాథమిక పాఠశాల విద్యార్ధిని విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు చల్లా ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ లయన్స్‌క్లబ్ ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లోని పేద విద్యార్ధులకు నోటు పుస్తకాలను మా సేవా కార్యక్రమంలో భాగంగా ఆర్థికంగా లేని విద్యార్ధులకు సేవలను అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.జ్యోతి, కార్యదర్శి జి.రామస్వామి, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, జోన్ చైర్మన్ బట్టు మధు, ఛార్టర్‌ప్రెసిడెంట్ కొణతం సీతారాంరెడ్డి, లయన్స్ క్లబ్ సభ్యులు లక్ష్మారెడ్డి, విశ్వనాథ్, ఉపాధ్యాయులు కె.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# కెసిఆర్ పాలనలో రాష్ట్రంలో ప్రతి కుటుంబానికి మేలు

**మేళ్ళచెరువు అక్టోబర్ 4 (ప్రభాతవార్త**

స్థానిక గ్రామ పంచాయితీ కార్యాలయ ఆవరణలో బుధవారం బతుకమ్మ చీరెల పంపిణీ, క్రీడా సామాగ్రి పంపిణీ కార్య క్రమంలో హుజూర్‌నగర్ నియోజకవర్గ శాసనసభ్యులు శానంపూడి సైదిరెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ పాలనలో రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకాల ద్వారా మేలు జరిగిందని అన్నారు. ప్రతి మహిళకు నాణ్యమైన బతుకమ్మ చీరెలు అందిస్తున్నామని, ప్రతి గ్రామ పంచాయితీకి క్రీడ పరికరాల సెట్లు అందజేస్తున్నామని, ప్రతి గ్రామంలో పల్లె ప్రకృతివనం, వైకుంఠదామం, సెగ్రిగేషన్ షెడ్లు ఏర్పాటు చేశామని, ప్రతి గ్రామ పంచాయితీకి కార్యాలయ భవనాలు నిర్మించామని, ప్రతి గ్రామ పంచాయితీకి ట్రాక్టర్ ట్రాలీ ఏర్పాటు చేశామన్నారు. వృద్ధాప్య, వితంతు, వికలాంగుల, ఒంటరి మహిళల, బోదకాలు, కిడ్నీ వ్యాధిగ్రస్తులకు అందజేస్తున్న నెలవారీ పెన్షన్ల గురించి వివరించారు. కళ్యాణ లక్ష్మి, రైతుబంధు, రైతు బీమా, గొర్రెల పంపిణీ, దళితబంధు, అనారోగ్య సమస్యలకు సిఎం ఫండ్ చెక్కుల పంపిణీల గురించి, వివిధ కార్పోరేషన్ల ద్వారా కుల వృత్తి పరికరాల పంపిణీ గురించి వివరించారు. అన్ని శాఖల ఉద్యోగులకు, వేతనాలపెంపు, ఆర్టీసి ఉద్యోగులందరినీ ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించడం గురించి, అన్ని కులాల వారికి, అన్ని వృత్తుల వారికి వివిద పథకాల ద్వారా జరిగిన మేలు గురించి, గ్రామాలు, పట్టణాలలో రహదారుల అభివృద్ధి గురించి, చెరువు, చెరువు కట్టల అభివృద్ధి గురించి, వివిధ లిఫ్ట్‌ల గురించిఇంకా అనేక ప్రభుత్వ ప్రజా సంక్షేమ పథకాల గురించి సుదీర్ఘంగా వివరించారు. ఈ కార్యక్రమాలలో ఎంపిపి కొట్టె పద్మసైదేశ్వరరావు, జడ్‌పిటిసి శాగంరెడ్డి గోవిందరెడ్డి, సర్పంచ్ పందిర్లపల్లి శంకరరెడ్డి, షేక్ ఇమ్రాన్, బుస్సా లక్ష్మి శ్రీనివాసరావు, ఎంపిడివో మహ్మద్ ఇసాక్ హుస్సేన్, తహసిల్దార్ జ్యోతి,ఇర్ల నారాయణరెడ్డి, ముడెం రామలింగారెడ్డి, వర్రా వెంకటరెడ్డితోపాటు సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, అన్ని శాఖల అధికారులు, మహిళా సంఘాలు, అధికసంఖ్యలో స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



## అన్ని వర్గాల అభ్యున్నతే బిఆర్ఎస్ ధ్యేయం

**హుజూర్‌నగర్‌టౌన్ అక్టోబర్ 4 (ప్రభాతవార్త**

అన్ని వర్గాల అభ్యున్నతే బిఆర్ఎస్ ధ్యేయమని, ఏ రాష్ట్రంలో లేని విధంగా అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి వాటిని అమలు చేస్తున్న ఘనత ముఖ్యమంత్రి కెసిఆర్‌కే దక్కిందని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని మున్సిపాలిటీ ఆవరణలో రాష్ట్ర ప్రభుత్వం దసరా కానుకగా మహిళలకు అందించే బతుకమ్మ చీరెలను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సైదిరెడ్డి మాట్లాడుతూ తెలంగాణలో బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాతనే గ్రామాలు అభివృద్ధి చెందాయన్నారు. దేశంలో ఎక్కడ లేనివిధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 18 సంవత్సరాలు నిండి ప్రతి మహిళకు కుల, మత బేధాలు లేకుండా బతుకమ్మ చీరెల పంపిణీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన ఘనత సిఎం కెసిఆర్‌కే దక్కుతుందన్నారు. బతుకమ్మ, దసరా పండుగలను ప్రజలందరు సంతోషంగా జరుపుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గెల్లి అర్చన రవి, కౌన్సిలర్లు ఒరుగంటి నాగేశ్వరరావు, ములకలపల్లి రాంగోపి, ఫణికుమారి, అట్లూరి మంజుల, మున్సిపల్ కమీషనర్ వెంకటేశ్వర్లు, స్థానిక ప్రజా ప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## రేషన్ డీలర్లకు అండగా ప్రభుత్వం

**హుజూర్‌నగర్‌టౌన్ అక్టోబర్ 4 (ప్రభాతవార్త**

రేషన్ డీలర్లకు అండగా బిఆర్ఎస్ ప్రభుత్వం ఉంటుందని ఎమ్మెల్యే సైదిరెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల రేషన్ డీలర్లకు సంబంధించిన కమీషన్‌పెంచటం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ అందుకు కృషి చేసిన హుజూర్‌నగర్ శాసనసభ్యులు శానంపూడి సైదిరెడ్డిని బుధవారం హుజూర్‌నగర్ రేషన్ డీలర్లమండల అధ్యక్షుడు ఇట్టిమళ్ల సువార్త మధు అధ్యక్షతన మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో రేషన్ డీలర్లకు క్వింటాకు రూ.70లు ఉండగా, రాష్ట్ర ప్రభుత్వం రేషన్ డీలర్ల సంక్షేమం కోసం డీలర్‌ను దృష్టిలో ఉంచుకొని క్వింటాకు రు.140లు కమీషన్ చేసి జివో ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్య క్రమంలో మండల రేషన్ డీలర్ల కార్యదర్శి రాగం లింగయ్య, నాగేంద్రబాబు, ధనమూర్తి,పాషా, నాగేశ్వరరావు, శ్రీను, రమేష్, సతీష్‌కుమార్, సాయినాథ్, అచ్చిరెడ్డి, లింగారెడ్డి, వెంకటేశ్వర్లు, సావిత్రి, సత్యవతి, సరస్వతి, సంధ్య, స్వప్న



## బిఆర్ఎస్ హయాంలోనే అభివృద్ధి

**శాలిగౌరారం 04 (ప్రభాతవార్త**

బిఆర్ఎస్ హయాంలోనే మారుమూల గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయని తుంగతుర్తి ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిషోర్‌కుమార్ పేర్కొన్నారు. మండలంలోని మాదారం కలాన్-ఇటుకలపహాడ్ వరకు రూ.3 కోట్ల 50 లక్షలతో చేపడుతున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులను బుధవారం ఆయన ప్రజాప్రతినిధులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం కెసిఆర్ నాయకత్వంలోనే గ్రామాలను మౌలిక వసతులు కల్పించడానికి మొదటి ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆయిల్ ఫెడ్ చైర్మెన్ కంచర్ల రామకృష్ణారెడ్డి, ఎంపిపి గంట లక్ష్మమ్మ రాములు, మార్కెట్ చైర్మెన్ మామిడి తేజస్విని, పిఏసిఎస్ చైర్మెన్ తాళ్లూరి మురళి, జడ్పిటిసి ఎర్ర రణీలా యాదగిరి, వైస్ ఎంపిపి కందుల అనిత, సర్పంచ్ మంజుల చంద్రమౌళి, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు అయితగోని వెంకన్నగౌడ్, గుజ్జ యుగంధర్‌రావు, మామిడి సర్వయ్య, వెంకట్‌రెడ్డి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

**శాలిగౌరారం 04 (ప్రభాతవార్త**

కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అన్నెబోయిన సుధాకర్ అన్నారు. బుధవారం మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా ఎన్నికైన పాకాల సతీష్‌ను సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. పలువురు మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి అధికారంలోకి తీసుకరావడానికి యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు సైనికుల్లాగా పని చేయాలని సూచించారు. టిపిసిసి నాయకులు వర్రెపాటి యుగేందర్, సీనియర్ నాయకులు తీర్పారి మల్లయ్య, ఎంపిటిసి శంకరమ్మ మల్లేష్, మాజీ వైస్ ఎంపిపి భూపతి అంజయ్య, బిసి సెల్ జిల్లా కార్యదర్శి కృష్ణమూర్తి, ఎస్సీ సెల్ అధ్యక్షులు నరేష్, అంజయ్య, దానయ్య, శంకర్, వెంకన్న, యాదగిరి, భాస్కర్, సత్తయ్య, అనిల్, ఎన్ఎస్‌యుఐ మండల ఉపాధ్యక్షులు రమేష్, బీరప్ప, మారయ్య, సాయి, దామోదర్, అంజి, సాయిగణేష్ పాల్గొన్నారు.



# అభివృద్ధి సంక్షేమంలో దేశంలోనే తెలంగాణ రాష్ట్రం నెంబర్ వన్

*తుంగతుర్తి 04 ప్రభాతవార్త*

రాష్ట్ర ప్రజలకు అభివృద్ధితో పాటు సంక్షేమ పథకాలు అమలులో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే మొదటి స్థానంలో ఉందని ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిషోర్‌కుమార్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని ప్రారంభించి మాట్లాడారు. ఈ మేరకు తన సతీమణి కమల కిషోర్‌కుమార్ ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గంలో ఇప్పటికే అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలు చేశామని ప్రజలకు అందుబాటులో ఉండడానికి కోటి రూపాయలతో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని నిర్మించామని తెలిపారు. నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధిపరుస్తూ వచ్చామని, అను నిత్యం తాను ప్రజల మధ్య ఉంటూ ప్రజా సంక్షేమానికి పాటు పడుతూ మరోవక్క ప్రభుత్వం నుండి సంక్షేమ పథకాలు ప్రజలకు అందిస్తూ వస్తున్నానని తెలిపారు. దేశంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు దేశానికి దిక్సూచిలా మారాయని అన్నారు. కాళేశ్వరం జలాలతో ఈ ప్రాంత రైతాంగానికి రెండు పంటల నీళ్లు ఇచ్చామని వేసవిలో సైతం చెరువులు కాళేశ్వరం జలాలతో నిండుకుండలా ఉన్నాయని ఇవన్నీ కెసిఆర్ చేసిన అభివృద్ధికి నిదర్శనమని అన్నారు. నియోజకవర్గంలో మరోమారు గులాబీ జెండా ఎగరడం ఖాయమని, నియోజకవర్గంలో తాను ఎమ్మెల్యేగా మూడోసారి గెలవడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. రానున్న బతుకమ్మ



పండుగ సందర్భంగా తెలంగాణ ఆడపడుచులకు బతుకమ్మ చీరలు పంపిణీ కార్యక్రమం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆయిల్‌ఫెడ్ చైర్మెన్ కంచర్ల రామకృష్ణారెడ్డి, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ గుజ్జ దీపిక యుగంధర్‌రావు, జిల్లా రైతు సమన్వయ కమిటీ కో ఆర్డినేటర్ రజాక్, ఎంపిపి గుండగాని కవిత రాములుగౌడ్, ఉమ్మడి జిల్లా డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తాటికొండ సీతయ్య, పులుసు యాదగిరి గౌడ్, నియోజకవర్గంలోని వివిధ మండలాల ఎంపిపిలు, జడ్పిటిసిలు, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

# రాంబాబు నాయక్‌కు శుభాకాంక్షలు తెలిపిన బిఆర్ఎస్ నాయకులు

*దేవరకొండ (రూరల్) 04 ప్రభాతవార్త*

దేవరకొండ ప్రాంతానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు నేనా వద్ద రాంబాబు నాయక్ బుధవారం తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యులుగా ప్రమాణస్వీకారం చేసిన సందర్భంగా ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన దేవరకొండ బిఆర్ఎస్ పార్టీ నాయకులు, దేవరకొండ ఎంపిపి జానీ యాదవ్, దేవేందర్ నాయక్, ఆలంపల్లి నర్సింలు, సిరందాస్ కృష్ణయ్య, భిక్షు నాయక్. అనంతరం వారు విలేకర్లతో మాట్లాడుతూ మారుమూల గిరిజన తండాకు చెందిన రాంబాబు నాయక్ తన జీవితాన్ని పణంగా పెట్టి ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో అలుపెరగని పోరాటం చేశారని గుర్తు చేశారు. అనేక అవమానాలు ఆర్థిక ఇబ్బందులు ఎన్ని ఎదురైన మొక్కవోని దీక్షతో రాంబాబు నాయక్ సాధించిన ఉద్యమ శైలి నేటి యువతకు స్ఫూర్తిదాయకంగా ఉంటుందని వారు అన్నారు. సిఎం తీసుకున్న ఈ నిర్ణయాన్ని సమాజంలోని వివిధ వర్గాల నాయకులు కార్యకర్తలు అందరు ప్రశంసిస్తున్నారని అన్నారు. కొత్తగా నియమితులైన



సభ్యులు సిఎం కల్పించిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఎస్సీ ఎస్టీలకు న్యాయం సమానత్వం కల్పించేందుకు శ్రద్ధగా పనిచేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో యువజన నాయకులు రమేష్, రాకేష్, ఎర్ర రాకేష్, ఆవుల రమేష్ తదితరులు ఉన్నారు.

# ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం కోసం జరిగిన ఉద్యమంలో పెట్టిన కేసులు ఎత్తివేయాలి

*తుంగతుర్తి 04 ప్రభాతవార్త*

నియోజకవర్గ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ఏర్పాటు చేయాలని జరిగిన ఉద్యమంలో అఖిలపక్ష నాయకులపై పెట్టిన కేసులను ఎత్తి వేయాలని తుంగతుర్తి అఖిలపక్ష నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు వారు బుధవారం విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ నియోజకవర్గ కేంద్రంలో నిర్మించాల్సిన ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని మంత్రి జగదీశ్వర్‌రెడ్డి, ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ తన ఇష్టానుసారంగా వేరే చోట నిర్మించాలనే ఆలోచనతో ముందుకెళ్లారని అన్నారు. ఆ సమయంలో నియోజకవర్గ కేంద్రంలో ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్‌ను ఏర్పాటు చేయాలని పోరాటం చేస్తున్న అఖిలపక్ష నాయకులు రోడ్డపైకి వచ్చి ఉద్యమం చేశామని అన్నారు. ఈ క్రమంలో తమపై కేసులు పెట్టారని అన్నారు. అఖిలపక్ష నాయకులు మల్లెపాక సాయిబాబా, పెద్దబోయిన అజయ్, గాజుల మహేందర్, పులిపంపుల సైదులు తదితర నాయకులను అర్ధరాత్రి దౌర్జన్యంగా అరెస్టు చేసి వివిధ పోలీస్ స్టేషన్లకు తిప్పుతుంటే తుంగతుర్తి ప్రజలు మా నాయకులను మాకు చూపించాలని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని తుంగతుర్తిలోనే నిరి ్మంచాలని పెద్ద ఎత్తున ధర్నా చేశారు. అప్పటి ధ ర్నా లో వృద్ధులు, మ హి ళలు, దూర ప్రా ంతా లలో నివసించే వారు ఉన్నారనివారు ఐ దున్నర సం వ త్స రాలుగా కోర్టు చుట్టూ తిరుగుతూ తిప్పలు పడుతున్నారని అ న్నారు. తుంగతుర్తి అభివృద్ధి కోసం జరిగిన పో రాటం కాబట్టి ఎ మ్మెల్యే క్యాంపు కా ర్యాలయం కోసం జరిగిన పోరాటంలో పెట్టిన కేసులను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెపాక సాయిబాబా, బిజెపి మండల అధ్యక్షులు మహేందర్, కాంగ్రెస్ నాయకులు అజయ్, ఎన్ఎస్‌యుఐ రాజు, గంగరాజు, సోమన్న, మధు, రవి, నవీన్



# గృహలక్ష్మి లబ్దిదారులకు పట్టాల పంపిణీ

*తిరుమలగిరి 04 ప్రభాతవార్త*

తిరుమలగిరి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 172 మంది, మున్సిపాల్టీలోని 128 మంది గృహలక్ష్మి లబ్దిదారులకు తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ బుధవారం పట్టాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ అన్ని వర్గాల ప్రజలకు లబ్ది చేకూరే విధంగా కృషి చేస్తున్నారని అన్నారు. దళితుల అభ్యున్నతికి దళిత బంధు, బిసిలు, మైనార్టీలు ఆర్థికంగా ఎదగడానికి బిసి బంధు, ఇల్లు లేని పేదవారికి ఇల్లు నిర్మించుకోవడానికి 3 లక్షల రూపాయలు ప్రభుత్వం అందించడానికి పట్టాలు ఇస్తున్నామని చెప్పారు. రైతులకు 24 గంటల విద్యుత్, రైతు పంట పెట్టుబడికి సంవత్సరానికి ఎకరాకు రూ.10 వేలు, రైతు భీమా తుంగతుర్తి నియోజకవర్గంలో చివరి పంట వరకు నీరందించిన ఘనత ముఖ్యమంత్రి కెసిఆర్‌దేనని అన్నారు. అంతేకాకుండా కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్, కెసిఆర్ కిట్ గొప్ప ఆలోచనతో అమలు చేసిన ముఖ్యమంత్రి కెసిఆర్ అన్నారు. అన్ని వర్గాల ప్రజలకు అండగా ఉంటున్న కెసిఆర్‌కు ప్రజలు అండగా ఉండాలని కోరారు. ఈకార్య క్రమ ంలో నల్గొండ ఎ మ్మెల్యే భూపాల్‌రెడ్డి, జి ల్లా పరిషత్ చైర్‌పర్సన్ గుజ్జ దీపిక యుగంధర్‌రావు, మున్సిపల్ చైర్మెన్ పోతరాజు రజిని రాజశేఖర్, ఎంపిపి నెమురుగొమ్ముల స్నేహలత, మార్కెట్ చైర్మెన్ కొమ్మినేని స్రవంతి సతీష్‌కుమార్, పిఏసిఎస్ చైర్మెన్ పాలెపు చంద్రశేఖర్, తహసీల్దార్ రమణరెడ్డి, మున్సిపల్ కమిషనర్ దండు శ్రీను, ఎంపిడిఒ ఉమేష్‌చారి, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు సంకేపల్లి రఘునందన్‌రెడ్డి, మున్సిపాల్టీ అధ్యక్షుడు తిరుమని యాదగిరి, కందుకూరి లక్ష్మయ్య, తెడ్డు భాస్కర్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, గృహలక్ష్మి లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.






# పిడమర్తి రవికే కాంగ్రెస్ టికెట్ కేటాయించాలి

*తుంగతుర్తి 04 ప్రభాతవార్త*



ఎమ్మెల్యే టికెట్ తెలంగాణ ఉద్యమకారుడైన పిడమర్తి రవికి కాంగ్రెస్ టికెట్ ఇవ్వాలని మాదిగ జేఏసీ మండల ఇన్‌చార్జి ఇమ్మడి సుధాకర్ అన్నారు. బుధవారం విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ తుంగతుర్తి నియోజకవర్గంలో మాదిగ కులానికి 50 వేలకు పైగా ఓట్లు ఉన్నాయి కానీ అధికారం మాత్రం పదివేలకు పైగా ఓట్లు లేని మాల సామాజిక వర్గం అనుభవిస్తుందని అన్నారు. ఇది సామాజిక వివక్ష కావున తెలంగాణ విద్యార్థి ఉద్యమానికి ఉస్మానియా యూనివర్సిటీ కేంద్రంగా విద్యార్థి లోకానికి నాయకత్వం వహించి తెలంగాణ సాధనలో కీలక భూమిక పోషించిన ఉద్యమ నాయకుడు పిడమర్తి రవికి కాంగ్రెస్ పార్టీ టికెట్ కేటాయించినట్లయితే నియోజకవర్గంలో ఉన్న మాదిగలు ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ వర్గాలు అక్కున చేర్చుకొని అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవడానికి సిద్ధంగా ఉన్నామని అన్నారు. నియోజకవర్గంలో ఏర్పడి 15 సంవత్సరాలు దాటిన మాదిగలు అధికారానికి దూరమై ఉన్నారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జానారెడ్డి, దామోదర్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, రేవంత్‌రెడ్డి పార్టీ కార్యకర్తల మనోభావాలను విలువ ఇచ్చి పిడమర్తి రవికి టికెట్ ఇవ్వాలని కోరారు.

# అంగనివాడీ ఉద్యోగుల అరెస్టు దారుణం

*అడ్డగూడూరు 04 ప్రభాతవార్త*



తమ సమస్యల పరిష్కారం కోరుతూ బుధవారం తలపెట్టిన ఛలో అసెంబ్లీ ముట్టడిలో పాల్గొనేందుకు హైదరాబాద్ వెళ్లకుండా అంగనివాడీ టీచర్లను, ఆయాలను అడ్డుకోవడం దారుణమని సిపిఎం మండల కార్యదర్శి బుర్రు అనిల్‌కుమార్ పేర్కొన్నారు. అంగనివాడీ టీచర్లు, ఆయాల అక్రమ అరెస్టులను ఖండించారు. ఈ మేరకు ఆయన పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి వారికి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా అనిల్ మాట్లాడుతూ అంగనివాడీ ఉద్యోగులకు కనీస వేతనం, రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించి ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగనివాడీ మండల అధ్యక్షురాలు నాగేశ్వరి, నిరీక్షణ, శిరిష, మల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

# మర్యాదపూర్వకంగా పిడమర్తి రవిని కలిసిన పేరాల ప్రవీణ్

*నాగారం 04 ప్రభాతవార్త*



నాగారం మండల పరిధిలోని మామిడిపల్లి గ్రామానికి చెందిన మాదిగ జేఏసీ తుంగతుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జి పేరాల ప్రవీణ్ జన్మదినం సందర్భంగా మాదిగ జేఏసి రాష్ట్ర అధ్యక్షులు పిడమర్తి రవిని మర్యాద పూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తుంగతుర్తి నియోజకవర్గంలో బిఆర్ఎస్ ఆగడాలకు అడ్డుకట్ట వేయాలంటే రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాల్వాయి శ్రీనివాస్, కాసర్ల సైదులు, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# ఖుదబక్షిపల్లి గ్రామంలో డ్రైనేజి పనులు ప్రారంభించిన జెడ్పీటిసి సురేందర్‌రెడ్డి

మర్రిగూడ,4అక్టోబర్,ప్రభాతవార్త:

మండలంలోని ఖుదాబక్షిపల్లి గ్రామంలో 4లక్షల నిధులతో మంజూరు అయిన దాదాపు 120 మీటర్ల పొడవు అండర్ డ్రైనేజి పనులు ప్రారంభం అయ్యాయి.బుధవారం మర్రిగూడ మండల జెడ్పీటిసి పాశం సురేందర్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ రాష్ట్రంలో, ఎక్కడాలేని విదంగా అభివృద్ధి సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత బిఆర్‌ఎస్ ప్రభుత్వానికే దక్కిందని అన్నారు.మూడవసారి కూడా రాబోయేది బిఆర్‌ఎస్ ప్రభుత్వమే అన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ అంబోతు సుదాకర్ నాయక్, ఉప సర్పంచ్ మైలారపు పార్వతమ్మ, గిరీష్,మండల ఉపాధ్యక్షులు పందులపాండుగౌడ్, గ్రామశాఖ అధ్యక్షులు మాదగోని శేఖరయ్య, వార్డు మెంబర్లు పల్లె మహేందర్, అంబోతు లక్ష్మణ్, జాటోతు



పూలమ్మ, హనుమంతు, పిఎస్సార్ యువసేన,తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి కృషి చేయాలి

## కుంభం నర్సింహారెడ్డి

మర్రిగూడ,4అక్టోబర్,ప్రభాతవార్త:

పాఠశాల విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి ప్రతీఒక్కరూ కృషి చేయాలని రిటైర్ట్ అగ్రికల్చర్ ఆఫీసర్ కుంభం నర్సింహారెడ్డి అన్నారు. మర్రిగూడ మండలం మేటిచందాపురం పాఠశాలలో ఉపాధ్యాయుల కొరతను అధిగమించేందుకు తన స్వంత డబ్బులతో బుధవారం ఇద్దరు విద్యావాలంటీర్లను కుంభం నర్సింహారెడ్డి నియమించారు.వారికి నెలసరి వేతనాలఖర్చు తాను అందజేస్తానని ఆయన తెలిపారు.సహృదయంతో విద్యార్థుల అభ్యున్నతికి , పాఠశాల ప్రగతికి తోడ్పాటు అందింస్తున్న ఆయన నిస్వార్థసేవ తత్వాన్ని



పలువురు కొనియాడారు.ఈ సందర్భంగా నర్సింహారెడ్డిని విద్యార్థులు సన్మానించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రవి లక్ష్మిప్రసన్న, పాఠశాల ప్రధానో పాధ్యాయురాలు స్వప్న, విద్యాకమిటి చైర్మన్ వెంకటయ్య, విద్యా వాలంటీర్లు శిరీష, రాధిక, తదితరులు పాల్గొన్నారు.

# నమ్ముకున్న కార్యకర్తలు అధైర్యపడవద్దు : దైద రవీందర్

నకిరేకల్, అక్టోబర్ 4 ప్రభాతవార్త

కాంగ్రెస్ పార్టీని నమ్ముకున్న రామన్నపేట, చిట్యాల, నార్కెట్‌పల్లి, కట్టంగూరు, నకిరేకల్, కేతేపల్లి మండలాలకార్యకర్తలు,నాయకులు ఆందోళన చెందవద్దని టిపిసిసి కార్యనిర్వాహక మాజీ కార్యదర్శి, నకిరేకల్ నియోజకవర్గ కాంగ్రెస్‌పార్టీ ఇన్‌చార్జి దైద రవీందర్ పేర్కొన్నారు. ఈమేరకు నకిరేకల్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పాత టిఆర్‌ఎస్ నుండి కొత్తగా పార్టీలో చేరిన వారు మాతో కలిసి పనిచేయండి అప్పుడే మీ భవిష్యత్తుకు భరోసా అని అప్పుడే హుకుం జారీ చేస్తున్నారని కాంగ్రెస్ కార్యకర్తలు ఆవేదన చెందుతున్నారు. నకిరేకల్ నియోజకవర్గంలో జరిగిన రాజకీయ పరిణామాలపై మొదటి నుండి పార్టీ అధికారంలో లేకపోయినా కాంగ్రెస్ జెండా మోసిన కార్యకర్తలు , నాయకులు తీవ్ర ఆవేదన చెందుతున్నారన్నారు. మనమంతా కాంగ్రెస్ పార్టీ కోసం అహర్నిశలు పనిచేసి పార్టీని బలోపేతం చేసామన్నారు. మొదట్నుంచీ కాంగ్రెస్ పార్టీకోసం పనిచేసిన వారికి టౌన్ కమిటీల్లో , గ్రామ కమిటీల్లో , స్థానిక సంస్థల ఎన్నికల్లో సముచిత స్థానం కల్పించాలని గౌరవ పార్లమెంట్ సభ్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిను కోరుతున్నామన్నారు. నేను ఈ నాలుగున్నర సంవత్సరాల నుండి 6 వేలకు పైగా పార్టీ కార్యక్రమాలు కావచ్చు ప్రభుత్వ



వ్యతిరేక విధానాలపై పోరాటాలు కావచ్చు ఒక దళిత బిడ్డనై కూడా ఖర్చుకు వెనకాడకుండా కార్యక్రమాలు చేపట్టానన్నారు. యం.డి యూసుఫ్, రియాజ్‌ఖాన్, చెనగోని రాజశేఖర్‌గౌడ్, అబ్దుల్ మజీద్, వంటెపాక ప్రసాద్, వంటెపాక సతీష్ , వంటెపాక నక్షత్,నర్సింగ్ మహేష్‌గౌడ్, చెనగోని నాగరాజు గౌడ్, సాయి, నల్గొండ మహేష్ , పందిరి సతీష్ , సాయి తదితరులు పాల్గొన్నారు

# సిద్ధార్థ డిగ్రీ అండ్ పీజీ కాలేజీ నల్గొండ ఆధ్వర్యంలో వాక్ ఇన్ ఇంటర్వ్యూ

నకిరేకల్, అక్టోబర్ 4 ప్రభాతవార్త



ది టైమ్స్‌ప్రో వారి సహకారతో శాశ్వత ప్రాతిపాదికన బ్యాంకులలో నెలకు 20,000 పైన జీతభత్యాలు అందుకొనే సువర్ణ అవకాశం. నల్లగొండ పటణంలో.స్థానిక సిద్ధార్థ డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో వాక్- ఇన్ - ఇంటర్వ్యూ ఈనెల 6వ తేదీ శుక్రవారం రోజు ఉదయం 10:30 నిమిషాల నుండి కళాశాల ప్రాంగణంలో నిర్వహించబడునని, ఏదైనా డిగ్రీ/ బిటెక్ లో 50% మార్కులు కలిగివుండి 1996-2003 మధ్య జన్మించి 27 సంవత్సరాలు లోపు వయసు ఉన్నవారు అర్హులని నిర్వాహకులు తెలిపారు. పూర్తి వివరాలకు 8106764653, 9989140721 లను సంప్రదించండి. నిరుద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ సువర్ణ అవకాశంను సద్వినియోగం చేసుకోవాలని కళాశాలచైర్మన్ గుండెబోయిన లింగయ్యయాదవ్, కళాశాల ప్రిన్సిపాల్ సనుగుల శ్రీనివాస్, అకాడమిక్ డైరెక్టర్ గుండెబోయిన జానయ్యయాదవ్ కోరారు.

# ముత్తారంలో మహిళలకు దసరా చీరల పంపిణీ

ముత్తారం, ప్రభాతవార్త.



దసరా పండుగ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ద్వారా వచ్చిన దసరా చీరలను ముత్తారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపిపి జక్కుల ముత్తయ్య పటేల్ చేతుల మీదుగా బుధవారం మహిళలకు అందజేశారు. ప్రతి సంవత్సరం దసరా పండుగ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం మహిళందరికీ చీరలను అందజేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో బిఆర్‌ఎస్ ముత్తారం మండల అధ్యక్షుడు పోతిపెద్ది కిషన్ రెడ్డి, ఎంపిడిఓ కలికోట శ్రీనివాస్, నాయబ్ తహశీల్దార్ ఉదయ్ కుమార్, ఎంపీవో బైరి వేణు మాదవ్, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు నూనె కుమార్, సర్పంచ్ మేడగోని సతీష్ గౌడ్ తదితరులున్నారు.




# గ్రామీణ తపాల ఉద్యోగుల ఒక్కరోజు ధర్నా

మర్రిగూడ,4అక్టోబర్,ప్రభాతవార్త:



గ్రామీణ తపాలా ఉద్యోగస్తులు మండల కేంద్రంలోని తపా కార్యాలయం ఎదుట బుధవారం ధర్నా నిర్వహించారు.తమ డిమాండ్‌లు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరుతూ బుధవారం రోజు ఉదయం నుండి సాయంత్రం వరకు నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 8గంటలు పని, పెన్షన్,అదనపు ఇంక్రిమెంట్లు, గ్రూప్ ఇన్సూరెన్స్ పెంచాలని,,కుటుంబ సభ్యులకు వైద్య సౌకర్యం తదితర సౌకర్యాలు కల్పించాలని కోరారు.టార్గెట్ పేరుతో వేధింపులు ఆపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు నర్సింహాచారి ,మర్రిగూడ మండల సెక్రటరీ రఫీక్‌పాషా, పొనుగోటి హర్షవర్ధన్,ఆరిఫ్ ,రామిరెడ్డి,శేఖర్, తిరుమలయ్య, యాదగిరిరెడ్డి, నస్రీన్‌బేగం, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# విపక్షపార్టీల నాయకుల ముందస్తు అరెస్ట్

మర్రిగూడ,4అక్టోబర్,ప్రభాతవార్త:



నాంపల్లి, చండూరు మండలాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాలకు రాష్ట్ర మంత్రి గుంటకండ్ల జగదీశ్వర్‌రెడ్డి విచ్చేస్తున్న సందర్భంలో విపక్షపార్టీల నాయకులను, కార్యకర్తలను నాంపల్లి పోలీసులు బుధవారం ముందస్తుగా అరెస్టు చేసి మర్రిగూడ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అరెస్టు అయినవారిలో సిపిఎం మండల కార్యదర్శి నాంపల్లి చంద్రమౌళి, బిజెపి మండల అధ్యక్షుడు పూల వెంకటయ్య, తెలంగాణ అమరవీరుల ఆశయాల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు కోరె సాయిరాం, బిజెవైఎం జల్లా కోశాధికారి పానుగంటి మహేష్,డిఎస్పీ మండల అధ్యక్షుడు ఇరిగి సుదాకర్, డిఎస్పీ మండల నాయకులు ఎదుళ్ల పృధ్వి,జిల్లా ఉపాధ్యక్షులు గిరిమహారాజ్,మండల అధ్యక్షుడు ఇరిగి చిరంజీవి, కాంగ్రెస్ మండల నాయకుడు పెరుమాళ్ల రాంబాబు తదితరులు ఉన్నారు.

# నోములలో అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే చిరుమర్తి శంకుస్థాపన

నకిరేకల్, అక్టోబర్ 4 ప్రభాతవార్త

మండలంలోని నోములలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య శంకుస్థాపన చేశారు. తొలుత రూ.20 లక్షలతో నిర్మించనున్న హెల్త్ సబ్ సెంటర్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం బతుకమ్మ పండుగ సందర్భంగా ఆడపడుచులకు బతుకమ్మ చీరలను పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటిసి మాద ధనలక్ష్మి నగేష్‌గౌడ్, మండలపార్టీ అధ్యక్షులు ప్రగడపు నవీన్‌రావు, వైస్ ఎంపీపీ గొర్ల సరిత వీరయ్య, గ్రామా శాఖ అధ్యక్షుడు కొప్పు సోమయ్య,ఎంపిడిఓ, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# అభివృద్ధి చూసి ఓటు వేయండి

**గుడిపల్లి మండల అభివృద్ధి కోరకు అన్నివిధాలుగా సహకరిస్తా**
**1.56 కోట్లతో ప్రాథమిక ఆరోగ్యకేంద్రం,**
**తహశీల్దార్ కార్యలయం ప్రారంభం**
**విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్వర్‌రెడ్డి**



**పెద్దఅడిశర్లపల్లి, అక్టోబర్04, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రంలోను, నియోజకవర్గాలలో బిఆర్ఎస్ ప్రభుత్వం సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమా పథకాలు ద్వారా జరిగిన అభివృద్ధి చూసి ప్రజలు ఓటేయాలని విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్వర్‌రెడ్డి అన్నారు,బుధవారం నాడు నూతనంగా ఏర్పడిన గుడిపల్లి మండల తహశీల్దార్ కార్యాలయం,1కోటి 56 లక్షలతో నిర్మించిన ప్రాథమిక ఆరోగ్యకేంద్రంను ఆయన చేతుల మీదగా ప్రారంభించారు.ఈ సందర్భంగా జడ్పీఉన్నత పాఠశాల ఆవరణంలో మండల సాధన సమితి అధ్వర్యంలో ఏర్పాటు చేసిన కృతజ్ఞత సభలో మంత్రి జగదీశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు చేరువలోకి పరిపాలన తీసుక వచ్చేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సరికొత్త సంస్కరణలు చేపట్టిందని అందులో భాగంగా నూతన జిల్లాలు,మండలాలను ఏర్పాటు చేసిందని అన్నారు, నూతనంగా ఏర్పడిన గుడిపల్లి మండలన్నికి మరిన్ని నిధులు కేటాయించి అన్నిరకాల పరిపాలన విభాగాలను ఏర్పాటు చేస్తామని తెలిపారు.యుద్ధం చేసే వారికి కత్తి ఇచ్చినట్లు పరిపాలన దక్షత ఉన్న ఎమ్మెల్యేకు ఓటు వేయాలని అన్నారు.అనంతరం దేవరకొండ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ గుడిపల్లిపై తమకు ప్రత్యేకమైన అభిమానం ఉందని అన్నారు.ఇప్పటికే మండలాన్ని 5కోట్లకుపైగా అభివృద్ధి పనులు సాగుతండగా మరికొన్ని నిధులు కేటాయించనున్నట్లు తెలిపారు. మండలంలోని బిజెపి,కాంగ్రెస్ పార్టీల నాయకులు మంత్రి జగదీశ్వర్‌రెడ్డి, ఎమ్మెల్యే రవిందర్‌కుమార్‌ను సన్మానించారు,సమావేశానికి హాజరైన 2వేల మందికి బీఆర్ఎస్ జిల్లా నాయకులు ముచ్చర్ల శ్రీకాంత్ భోజనాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్యయాదవ్,జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులు,ఆర్డీవో శ్రీరాములు, ఎంపీపీ వంగాల ప్రతాప్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్,బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు వెల్గూరి వల్లపురెడ్డి, వైస్ ఎంపీపీ అర్వపల్లి నరితనర్సింహ్మా, సర్పంచుల ఫోరం అధ్యక్షులు మునగాల అంజిరెడ్డి,స్థానిక సర్పంచ్ శీలం శేఖర్‌రెడ్డి, తహశీల్దార్ శ్రీనివాసులు, కోదండపుర ం ఆలయ కమిటి చైర్మన్ ముచ్చర్ల ఏడుకొండల్‌యాదవ్, బీఆర్ఎస్ జిల్లా నాయకులు ముచ్చర్ల శ్రీకాంత్ మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# పనిచేసేవారికే పట్టం కట్టండి

**మునుగోడు ఉప ఎన్నికల హామీలు అమలు చేసిన సిఎం కెసిఆర్**
**రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి జగదీశ్వర్‌రెడ్డి**
**చండూరులో నూతన ఆర్డీవో కార్యాలయాన్ని ప్రారంభించిన మంత్రి**



**చండూరు,4అక్టోబర్,ప్రభాతవార్త:** మునుగోడు ఉప ఎన్నికలలో సిఎం కెసిఆర్ ఇచ్చిన హామీలను అమలు చేశారని,ఆఘనత సిఎం కెసిఆర్‌కే దక్కిందని .రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి జగదీశ్వర్‌రెడ్డి అన్నారు. చండూరులో బుధవారం నూతన ఆర్డీవో కార్యాలయాన్ని మంత్రి ప్రారంభించారు.మేళతాళాలు, నృత్యాలు,వేదపండితు మంత్రోచ్ఛరణలమధ్య ఆర్డీవో కార్యాయలయం అట్టహాసంగా ప్రారంభం అయ్యింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గెలిచిన 10నెలల కాలంలోనే మునుగోడు నియోజకవర్గం అభివృద్ధిలో పరుగులు పెట్టిందన్నారు.ఇచ్చిన హామీలలో భాగంగానే చండూరులో రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అనతి కాలంలోనే ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి 550కోట్ల రూపాయలతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టానని అన్నారు. పనిచేసేవారికే పట్టంకట్టాలని అన్నారు. గత ఎమ్మెల్యే కనీసం కళ్యాణ లక్ష్మి చెక్కులను కూడా పంపిణి చేయలేదని అన్నారు.మునుగోడు నియోజకవర్గ బాధలు తెలిసిన సిఎం సాగుతాగునీటికి అధికప్రాధాన్యత ఇచ్చి ఫ్లోరైడ్ భూతాన్ని తరిమి కొట్టారని అన్నారు.అభివృద్ధిని చేసేవారిని గెలిపించాలన్నారు. రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఆసరా పెన్షన్లు గృహలక్ష్మి, షాదిముబారక్,కళ్యాణలక్ష్మీ తదితర పథకాలు అందిస్తూ అన్నివర్గాల ప్రజలను ఆదుకుంటున్నారని, ఇలాంటి పథకాలు ఏ రాష్ట్రంలో లేవని అన్నారు.ఈ కార్యక్రమంలో కల్లుగీత కార్మిక సంఘం చైర్మన్ పల్లె రవికుమార్,అదనపు కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ , రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీనివాస్,చండూరు నూతన ఆర్డీవో దామోదర్‌రావు మున్సిపల్ చైర్మన్ తోకల చంద్రకళవెంకన్న, కౌన్సిలర్ కోడి వెంకన్న, మున్సిపల్ వైస్ చైర్మన్ దోటి సుజాత వెంకన్న యాదవ్, కౌన్సిలర్ అన్నెపర్తి శేఖర్, కొండ్రెడ్డి యాదయ్య, చిలుకూరి రాధిక శ్రీనివాస్,, తహసీల్దార్ రవీందర్‌రెడ్డి, ఎంపిడివో యాకూబ్ నాయక్,దీపక్ ,సీనియర్ అసిస్టెంట్ సైదులు, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పాటల వెంకన్న, పట్టణ అధ్యక్షులు భూతరాజు దశరథ, నాయకులు బొమ్మరబోయిన వెంకన్న,వివిద మండలాల ప్రజా ప్రతినిధులు,బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు,అధికారులు ,తదితరులు పాల్గొన్నారు.



# నేరేడుచర్ల మున్సిపల్ వైస్ చైర్మన్ చల్లా శ్రీలతారెడ్డి రాజీనామా

**బిఆర్ఎస్ పార్టీకి షాక్**

**నేరేడుచర్లటౌన్ అక్టోబర్ 4 ప్రభాతవార్త :** నేరేడుచర్ల మున్సిపల్ వైస్ చైర్మన్ పట్టణ బిఆర్ఎస్ పార్టీ అధ్ యక్షురాలు చల్లా శ్రీలతారెడ్డి వైస్ చైర్మన్, కౌన్సిలర్, పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి, పట్టణ అధ్యక్షురాలు పదవులకు బుధవారం రాజీనామా చేశారు. మున్సిపల్ వైస్ చైర్మన్, కౌన్సిలర్ పదవులకు రాజీనామా చేస్తూ రాజీనామా పత్రాన్ని ముని సిపాలీ కార్యాలయం లో కమిషనర్ శ్రీనివాసరెడ్డికి అందజేశారు. పట్టణ పార్టీ అధ్యక్ష పదవికి, ప్రాథమిక సభ్యత్వా నికి రాజీనామా చేస్తూ జిల్లా పార్టీ అధ్యక్షులకు రాజీనామా పత్రాన్ని పంపించారు. త్వరలో బిజెపి పార్టీలో చేరబోతున్నం దున బిఆర్ఎస్ పార్టీ నుండి పొందిన పదవులకు రాజీనామా చేస్తున్నట్లు త్వరలో తన రాజీనామాకు గల కారణాలు వెల్లడిస్తానని ఆమె ప్రకటించారు. ముని సిపాలిటీపరిధిలోని కమలనగర్‌కు చెందిన శ్రీలతారెడ్డి సుమారు 4 సంవత్సరాల క్రితం రాజకీయ రంగప్రవేశం చేసి బిఆర్ఎస్ పార్టీలో చేరి అనతికాలంలోనే గుర్తింపు పొందారు. నూతనంగా ఏర్పడిన నేరేడుచర్ల మున్సిపాలిటీలో 13వ వార్డు కౌన్సిలర్‌గా గెలుపొంది వైస్ చైర్మన్‌గా ఎన్నిక య్యారు. అంతేగాకుండా బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షురాలిగా పని చేస్తున్నారు. బిఆర్ఎస్ పార్టీలో కీలక పదవులు ఆశించగా అవి రాకపోవడం తో గత కొంతకాలంగా పార్టీ కార్యకలాపాలలో పాల్గొనడంలేదు. హుజూర్‌నగర్ శాసనసభ్యులు శానంపూడి సైది రెడ్డికి ముఖ్య సలహాదారుగా ఉంటూ స్థానిక



రాజకీయాలలో క్రియాశీలకంగా వ్యవహరిస్తూ ఆమె రాజీనామా చేయడం చర్చనీయాంశమైంది. బిఆర్ఎస్ పార్టీలో మహిళలకు సముచిత స్థానం లేదని, రాష్ట్రంలో 100కు పైగా కార్పోరేషన్లు ఉన్నాయని వాటిని ప్రభుత్వం భర్తీ చేయకపోవడం, పార్టీలో తనకు తగిన గుర్తింపు లేదని, బిఆర్ఎస్ పార్టీలో రాజకీయ భవిష్యత్ ఉండకపోవచ్చుననే ఉద్దేశ్యంతో పార్టీ మారుతు న్నట్లు ఆమె అనుచరులు వెల్లడించారు.ఆమె రాజీనామాతో రానున్న అసెంబ్లీ ఎన్నికలలో ఏ పార్టీపై ప్రభావం చూపుతుందని ఆసక్తిగా చర్చిస్తున్నారు.

# జిల్లాలో 9,63,777 మంది ఓటర్లు

మొదటి పేజీ తరువాయి

హుజూర్‌నగర్ నియోజకవర్గంలో 2,42,711 మంది ఓటర్లు నమోదు కాగా, పురుషులు 1,18,664 మంది, మహిళలు 1,24,030 మంది, ట్రాన్స్ జెండర్లు 17 మంది ఓటర్లుగా నమోదయ్యారు. కోదాడ నియోజకవర్గంలో 2,37,289 మంది ఓటర్లు నమోదు కాగా పురుషులు 1,16,257, మహిళలు 1,21,017 మంది,థర్డ్‌జెండర్ 15 మంది ఓటర్లుగా నమోదయ్యారు. సూర్యాపేట నియోజకవర్గంలో 2,35,221 మంది ఓటర్లలో పురుషులు 1,15,628, మహిళలు1,19,576, థర్డ్‌జెండర్స్ 17 మంది ఓటర్లుగా నమోదయ్యారు. తుంగతుర్తి నియోజకవర్గంలో 2,48,556 మంది ఓటర్లలో పురుషులు 1,24,826 మంది, మహిళలు 1,23,722 మంది, థర్డ్‌జెండర్లు 8 మంది ఓటర్లుగా నమోదయ్యారు. జిల్లా వ్యాప్తంగా 9,63,777 మంది ఓటర్లు నమోదు కాగా పురుషులు 4,75,375, మహిళలు 4,88,345 థర్డ్‌జెండర్లు 57 మంది ఓటర్లుగా నమోదయ్యారు. ఎన్నికల సమీపిస్తున్న నేపథ్యంలో తుది ఓటర్ల జాబితాను ప్రకటించారు. గత ఆగస్టు మాసంలో ఓటర్ల జాబితాను ప్రకటించగా తిరిగి 18 సంవత్సరాలునిండిన వారు దరఖాస్తులు చేసుకోవడంతో జిల్లాలో ఓటర్ల సంఖ్య పెరిగింది.

# మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే



**తుర్కపల్లి ప్రభాతవార్త :** తుర్కపల్లి మండల కేంద్రంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా తుర్కపల్లి మండలం వెంకటాపూర్ గ్రామంలో రూ.9లక్షలతో బీసీ కమ్యూనిటీ హాల్ భవనానికి, బిలియా నాయక్ తండ గ్రామంలో రూ.20లక్షలతో, గ్రామపంచాయతీ భవనానికి రూ.3లక్షలతో కల్వర్టుకు, బద్దూ తండా గ్రామంలో రూ.5లక్షలతో కలవాటు నిర్మాణం, రూ.20 లక్షలతో గ్రామపంచాయతీ భవనం, మాదాపూర్ గ్రామంలో రూ.20లక్షలతో సీసీ రోడ్డుకు, తుర్కపల్లిలో రూ.9లక్షలతో బీసీ కమ్యూనిటీ హాల్, రూ.4లక్షలతో ఎస్సీ కమ్యూనిటీ హాల్, రూ.5లక్షలతో సీసీ రోడ్డులకు, రాంపూర్ తండాలో రూ.20లక్షలతో గ్రామపంచాయతీ భవనానికి, గంధమల గ్రామంలో రూ.5లక్షలతో బీసీ కమ్యూనిటీ హాల్ భవనానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వం అన్ని రంగాల్లో అభివృద్ధి సాగిస్తుందని అన్నారు. రాబోయే కాలంలో రాష్ట్రంలో బంగారు తెలంగాణ సాధించడం కేసీఆర్ ముఖ్య ఉద్దేశం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ భూక్యా సుశీల రవీందర్ నాయక్, జడ్పీవైస్ చైర్మన్ ధనావత్ బిక్కు నాయక్, ఎంపీటీసీలు గిద్దె కరుణాకర్, పలుకుల నవీన్ కుమార్, సర్పంచులు పోగుల ఆంజనేయులు, నాంసాని సత్యనారాయణ, ఇమ్మడి మల్లప్ప, కల్లూరి ప్రభాకర్‌రెడ్డి, వెన్నకుచి రామ్మోహన్ శర్మ తదితరులు పాల్గొన్నారు.